ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలురాయి..
ఇక నుండి..
డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద
రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం
...ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..
కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



వైద్య రంగంలో
కేవలం సంస్కరణలపై
ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం
చేసిన, చేస్తున్న మొత్తం వ్యయం
దాదాపు
రూ. 32,279 కోట్లు

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 318, పేజీలు : 10+4 వెల : 6.50

పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో మరిన్ని మెరుగులు దిద్దుతూ .. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి మరింత జీవం పోస్తూ..

## ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలురాయి..

# ఇక నుండి.. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద

# రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం

...ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్యశ్రీ పై మరింత అవగాహన కల్పిస్తూ..

# కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

"డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" క్రింద చికిత్సల వ్యయ పరిమితి రూ. 25 లక్షలకు పెంపు, మరింత మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్ధిదారులకు దిక్సూచిలా పనిచేసే ఆరోగ్య శ్రీ యాప్ ను ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లో డౌన్ లోడ్ చేయించే కార్యక్రమం, ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడకు వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే ఇలాంటి సందేహాలన్నింటిని వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమానికి నాంది పలుకుతూ.. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుండి నేడు లాంఛనంగా ప్రారంభించనున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నేటి నుండి కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికీ పంపిణీతోపాటు ప్రతి ఇంటిలో కనీసం ఒక్కరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ అయ్యేలా చూడనున్న ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, మహిళా పోలీసులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు.. తద్వారా 1.48 కోట్ల కుటుంబాలకు మరియు 4.25 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృతంగా పూర్తి అవగాహన..!

## కొత్త ఫీచర్లతో మెరుగైన ఆరోగ్యశ్రీ కార్డులు

- ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్, లబ్ధిదారుని ఫొటో, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్ధిదారుని ఆరోగ్య వివరాలతో ABHA ID..
- ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ తో లాగిన్ అవ్వడం ద్వారా రోగి చేయించుకొనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, తీసుకుంటున్న వైద్యం, చికిత్సలు, డాక్టరు సిఫార్సులు, సమీపంలోని ఆసుపత్రులు, ఆ ఆసుపత్రులకు చేరేందుకు గూగుల్ మాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు, ఆరోగ్య మిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు.. తద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లకు, సిబ్బందికి పూర్తి అవగాహన.. మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు మార్గం సులభతరం..




## వైఎస్సార్ ఆరోగ్య ఆసరా

దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకొని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు వారి జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ. 225ల చొప్పున నెలకు రూ. 5,000, రెండు నెలలైతే రూ.10,000లు అలా ఎన్నిరోజులైనా డాక్టర్ల సూచన మేరకు

# ఆరోగ్య ఆసరా

అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిన జగనన్న ప్రభుత్వం.. ఇప్పటి వరకు 25,27,870 మందికి అందించిన లబ్ధి రూ.1,310 కోట్లు..

గత ప్రభుత్వంలో ఏటా సగటున కేవలం రూ.1,034 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన దుస్థితి నుంచి ..

"డా౹౹ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ", "వైఎస్సార్ ఆరోగ్య ఆసరా" మీద ఏడాదికి రూ.4,100 కోట్లకు పైగా ఖర్చు చేసిన మన జగనన్న ప్రభుత్వం..

క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండా నాలుగున్నర సంవత్సరాల కాలంలో వీటి మీద రూ.1,897 కోట్లు వ్యయం చేసిన జగనన్న ప్రభుత్వం..

వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న మొత్తం వ్యయం దాదాపు రూ. 32,279 కోట్లు ..

"డా౹౹ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" కి సంబంధించి ఏ రకమైన ఇబ్బందులున్నా
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్ లేదా
104/14400


జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్


వైద్య సేవలు అందుకుంటున్న మహిళ


ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్


ఆరోగ్యశ్రీ క్రింద నెట్ వర్క్ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యం

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి..

ఇది ప్రాణం విలువ తెలిసిన జగనన్న ప్రభుత్వం..

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్స వ్యయ పరిమితి రూ.25 లక్షల వరకు పెంపు, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్ లోడ్ కార్యక్రమాన్ని 18 డిసెంబర్, 2023న మధ్యాహ్నం 11 గం.లకు సీఎం క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలురాయి..

# ఇక నుండి.. డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం

...ఇప్పటికే క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్యశ్రీ పై మరింత అవగాహన కల్పిస్తూ..

## కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

## ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్..

.. వ్యాధి నివారణ సేవల్లో (ప్రివెంటివ్ హెల్త్ కేర్) దేశానికే రోల్ మోడల్‌గా..
గత ప్రభుత్వంలోలా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఊరిలోనే మీ వద్దనే ఉచిత వైద్యం అందించేలా, దేశంలో ఎక్కడా లేని విధంగా..
ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్, ప్రతి మండలానికి కనీసం రెండు పి.హెచ్.సి.లు, ప్రతి పి.హెచ్.సి లో ఇద్దరు డాక్టర్లు, ఒక 104 వాహనంతో అనుసంధానం.. ఒక డాక్టర్ పి.హెచ్.సి లో ఉంటే మరొక డాక్టర్ ప్రతిరోజు తనకు కేటాయించిన గ్రామాలలోని డా. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యసేవలు అందిస్తున్నారు..

## జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2

- ఫేజ్ -2లో భాగంగా 1 జనవరి, 2024 నుండి ప్రతి వారం గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక గ్రామ సచివాలయంలో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వారం ఒక వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు..
- ఫ్యామిలీ డాక్టర్ సూచన మేరకు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు మందులు చేరవేసి అక్కడి నుండి ఏఎన్ఎంల ద్వారా సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు నేరుగా ఇంటి వద్దనే WHO/GMP ప్రమాణాలు గల మందులు ఉచితంగా అందించే ఏర్పాటుకు శ్రీకారం..
- మందులు అయిపోయిన తర్వాత వాటి కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా విలేజ్ హెల్త్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్‌తో అనుసంధానం చేసి నేరుగా డోర్ డెలివరీ చేసే సదుపాయం..

## కొత్తగా 53,126 వైద్య సిబ్బంది నియామకం.. నిరంతరాయంగా ఖాళీల భర్తీ..



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశ్యంతో కొత్తగా 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించిన జగనన్న ప్రభుత్వం.. సగటున దేశంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్టు వైద్యుల కొరత 61 శాతంగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 4 శాతం మాత్రమే కావడం మనందరికీ గర్వకారణం..

| గత ప్రభుత్వం.. | మన ప్రభుత్వం.. |
|---|---|
| అరకొరగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు.. ప్రాణాలు నిలుపుకోవడానికి ప్రజలు అప్పులు చేయాల్సిన దుస్థితి.. క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రత్యేకంగా ఏవిధమైన వెసులుబాటు లేదు.. ఆరోగ్యశ్రీ కోసం ఏటా చేసిన వ్యయం కేవలం రూ. **1,034** కోట్లు.. | మన ప్రభుత్వంలో వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన చికిత్సలకు ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే తాపత్రయంతో.. చికిత్స వ్యయ పరిమితి రూ. 25 లక్షల వరకు పెంపు.. క్యాన్సర్ వ్యాధికి ఎలాంటి పరిమితి లేకుండా ఉచిత చికిత్స.. డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పై మన ప్రభుత్వం ఏడాదికి చేసిన వ్యయం రూ.4,100 కోట్లు .. |
| 1,059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పరిమితం.. మానవతా దృక్పథం మాటే లేదు.. | వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన వైద్య ప్రక్రియలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేరుస్తూ చికిత్సల సంఖ్య 3,257 కి పెంపు.. రాష్ట్ర పరిధిలో రోడ్డు ప్రమాదాలకు గురైన ఇతర రాష్ట్రాలకు చెందిన బాధితులకు డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు లేనప్పటికీ నెట్ వర్క్ ఆస్పత్రుల్లో ఉచితంగా నగదు రహిత చికిత్స.. |
| ఆరోగ్యశ్రీ కింద నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్య 748 మాత్రమే.. ఇక బిల్లుల మాట దేవుడికెరుక.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై మెట్రో నగరాల్లో క్యాన్సర్, గుండె జబ్బులు, చిన్న పిల్లల జబ్బులు వంటి 3 స్పెషాల్టీస్‌లో మాత్రమే 72 ఆస్పత్రులలో అందుబాటు.. | నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్య 2,309 కి పెంపు.. ఆరోగ్యశ్రీ సేవలు పొందిన వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న తర్వాత ఆసుపత్రులకు క్రమం తప్పకుండా బిల్లుల చెల్లింపు.. గత ప్రభుత్వ బకాయిలు రూ. 680 కోట్లు కూడా మన ప్రభుత్వమే చెల్లించింది.. హైదరాబాద్ లో 85, బెంగళూరులో 35, చెన్నై లో 16 ఆసుపత్రులలో 716 ప్రొసీజర్లలో మెరుగైన చికిత్సలు.. రాష్ట్రం వెలుపల మొత్తంగా 204 ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు. |
| ఆరోగ్య ఆసరా లాంటి పథకం లేనేలేదు.. | వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా రోజుకు రూ. 225 చొప్పున నెలకు రూ. 5,000 లు.. అలా ఎన్నిరోజులైనా డాక్టర్ల సూచన మేరకు "ఆరోగ్య ఆసరా" అందిస్తూ ఇప్పటివరకు 25,27,870 మందికి రూ.1,310 కోట్ల లబ్ధి.. |
| అతి స్వల్పంగా అంబులెన్స్ సేవలు.. ప్రాణాపాయ స్థితిలో ఉన్నా గంటల తరబడి అంబులెన్స్ కోసం వేచి ఉండాల్సిన దుస్థితి.. | ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104,108 సేవల కోసం కొనుగోలు.. 500 తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలతో కలిపి 2,204 వైద్య వాహనాలు అందుబాటులో.. |
| మందులు కూడా అరకొరగానే ఆస్పత్రుల్లో అందుబాటు.. అవీ నాణ్యత లేనివి.. | WHO/GMP ప్రమాణాలు కలిగి అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి.. |
| గతంలో పేదవారు ఆసుపత్రులకు వెళ్లడానికి రవాణా ఛార్జీలు ఇవ్వాలన్న ఆలోచనే లేదు.. | జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల నుంచి ఆసుపత్రులకు రిఫర్ చేసిన వారికి ఆరోగ్యశ్రీ క్రింద ఉచితంగా వైద్యం.. ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న అనంతరం వారు తిరిగి ఫాలో అప్ చెకప్ కోసం డాక్టర్ వద్దకు వెళ్లేందుకు రవాణా చార్జీల క్రింద రూ. 300 చెల్లింపు.. |
| మెడికల్ కాలేజీల సంఖ్య అంతంత మాత్రమే.. | అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలోనే ప్రభుత్వ రంగంలో 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం.. ఇప్పటికే 5 కాలేజీలు ప్రారంభం.. |
| విలేజ్, అర్బన్ హెల్త్ క్లినిక్ లు అరకొర.. | రాష్ట్రవ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్ లు.. పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్‌లు.. |
| ఉద్దానం కిడ్నీ బాధితులను పట్టించుకున్న పాపాన పోలేదు.. | రూ. 785 కోట్లతో ఉద్దానం ప్రాంతంలో డా. వైఎస్సార్ సుజలధార సురక్షిత మంచి నీటి ప్రాజెక్ట్, పలాసలో కిడ్నీ రీసెర్చ్ & సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు.. |
| ఏ చిన్న జబ్బు వచ్చినా వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులు సైతం మండల కేంద్రంలోని పి.హెచ్.సి కి వెళ్లాల్సిన దుస్థితి.. తీరా అక్కడికి వెళితే డాక్టర్లు అందుబాటులో ఉంటారో లేదో తెలియని దిక్కుమాలిన స్థితి.. | మన ప్రభుత్వంలో మన గ్రామంలోనే మన గడప వద్దనే వైద్యం అందేలా విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్.. మన సచివాలయ పరిధిలోనే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లు.. గర్భిణీ స్త్రీలకు మేలు చేస్తూ ఆరోగ్యశ్రీ ఓపీ ప్రొసీజర్లలో TIFFA స్కాన్ మరియు USG స్కాన్ లను సైతం చేర్చిన జగనన్న ప్రభుత్వం.. |
| గిరిజన ప్రాంతాల్లో వైద్యం గాలికొదిలేసిన పరిస్థితి.. హృద్రోగ బాధితులను పట్టించుకున్న దాఖలాలు శూన్యం.. | గిరిజన ప్రాంతాలైన సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం.. పాడేరు, పార్వతీపురం, నర్సీపట్నం గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు.. తిరుపతి (పిల్లల హార్ట్ సెంటర్), కడప (మానసిక ఆరోగ్య కేంద్రం), పలాస (కిడ్నీ సెంటర్) లలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు.. హృద్రోగ బాధితుల కోసం విశాఖపట్నం, గుంటూరు, కర్నూలులో 3 వైద్య హబ్ లు.. గుంటూరు, కర్నూలు, విశాఖపట్నం, కడప, కాకినాడ, అనంతపురంలో 6 క్యాన్సర్ కేర్ సెంటర్ల ఏర్పాటు దిశగా అడుగులు.. |

## వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 53,02,816 | 11,860 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 25,27,870 | 1,310 |
| 104 సర్వీసులు | 2,84,81,484 | 619 |
| 108 సర్వీసులు | 35,50,644 | 589 |
| తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ | 3,27,289 | 71 |
| డా. వైఎస్సార్ కంటి వెలుగు | 1,13,35,651 | 127 |
| "నాడు-నేడు" లో భాగంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం | | 8,480 |
| ఇప్పటికే ఉన్న 11 మెడికల్ కళాశాలల ఆధునికీకరణ | | 3,820 |
| మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం (సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయగూడెం, దోర్నాల, కడప) | | 518 |
| డా. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్ (భవన నిర్మాణం, మరమ్మతులకు) | | 1,692 |
| సి.హెచ్.సీలు, ఏరియా ఆసుపత్రుల నిర్మాణం, అభివృద్ధి పనులు | | 1,223 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక (దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు) | 52,426 | 1,415 |
| పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ | | 85 |
| కరోనా సమయంలో ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సౌకర్యాలు | | 426 |
| అంగన్‌వాడీలలో గ్రోత్ మోనిటరింగ్ పరికరాలు | | 44 |
| మొత్తం వ్యయం దాదాపు రూ. 32,279 కోట్లు | | |

ఇది ప్రాణం విలువ తెలిసిన జగనన్న ప్రభుత్వం..

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్స వ్యయ పరిమితి రూ.25 లక్షల వరకు పెంపు, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్ లోడ్ కార్యక్రమాన్ని 18 డిసెంబర్, 2023న మధ్యాహ్నం 11 గం.లకు సీఎం క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

18-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 318, పేజీలు : 10+4 వెల : 6.50


ప్రపంచంలోనే అతిపెద్ద డైమండ్ ట్రేడ్ ఎక్స్ఛేంజి ప్రారంభం 5లో

నేడు తిరుమలకు రాష్ట్ర గవర్నర్ నజీర్ 6లో



ఆదివారం హైదరాబాద్‌లో పవన్‌కల్యాణ్‌తో భేటీ అయిన చంద్రబాబు నాయుడు

## చంద్రబాబు, పవన్ భేటీ

### సీట్ల సర్దుబాటు, ఉమ్మడి మేనిఫెస్టోపై చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 17:** తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివారం రాత్రి మాదాపూర్‌లోని జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాసానకి వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, మేనిఫెస్టో రూపకల్పన తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించిన్నట్లు సమాచారం. తాజా రాజకీయ పరిస్థితులు,వైఎస్సార్సీ విముక్త ఆంధ్రప్రదేశ్ దిశగా చర్చలు జరిగిందని జనసేన పార్టీ ట్విట్టర్(ఎక్స్)లో తెలిపింది. ≫7

## స్వయం ఉపాధిలో యువతకు చేయూత

### ● నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కార్యాచరణ ● చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ● ఈ పరిశ్రమల ఉత్పత్తులకు ప్రభుత్వ భరోసా: సిఎం జగన్



**విజయవాడ, డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధిరంగంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలను చేపట్టినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కార్యాచరణ జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాల పట్ల యువతకు మంచి అవగాహన కల్పించడమే కాకుండా, వారు అన్ని విధాలుగా స్థిరపడేందుకు చర్యలుండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకుని రావడానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యవస్థను ప్రోత్సహించాలన్నారు. ఉపాధి ప్రాధాన్యతతో కూడిన విద్యను అందిస్తున్న క్రమంలో ఆయా నిపుణతా రంగాలకు చెందిన యువతీ,యువకులకు అండగా నిలవాలని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా పలు విప్లవాత్మకచర్యలు,సంస్కరణలను చేపడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వం స్థూల, చిన్న,.మధ్య తరహా పారిశ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. యువతలో వృత్తి నైపుణ్యం పెంచడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలన్నారుపరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలన్నారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం, వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలుఅంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా చేర్చారు. పాలసీని కచ్చితంగా అమలు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా అభివృద్ధికి పూర్తిగా ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులకు సిఎం జగన్ సూచించారు. అంతేకాకుండా ఈ పరిశ్రమల ఉత్పత్తికి ప్రభుత్వ పరమైన భరోసా కల్పించాలన్నారు. ఉత్పత్తుల మార్కెటింగ్‌లోను ప్రభుత్వ సహకారం ఉండాలన్నారు. ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు. అందులోను నాలుగు శాతం ఎస్సీ, ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు. ఎంఎస్ఎంఈలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు ≫7

## కాపులకు అండగా ఉంటాం

### పేదలకు కూడు, గూడు కోసమే టిడిపిని స్థాపించిన ఎన్టీఆర్

### పంచగ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం: లోకేష్

### పెందుర్తి, గాజువాకలో 'యువగళం'



ఆదివారం పెందుర్తి నియోజకవర్గం పరవాడలో జరిగిన యువగళం పాదయాత్రలో డ్వాక్రా మహిళలు లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**విశాఖపట్నం,డిసెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆదివారం పెందుర్తి, గాజువాక నియోజకవర్గాల్లో లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగింది. పెందుర్తి నియోజకవర్గం పరవాడ మార్కెట్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ పాదాల చెంత తెలుగువారి ఆత్మగౌరవం బందీగా మారిన సమయంలో ప్రపంచానికి తెలుగువారమని కాలర్ ఎగురేసుకొని తిరిగేలా చేసిన మహానీయుడు స్వర్గీయ ఎన్టీఆర్‌ని కొనియాడారు.

పేదవాడికి కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ కల్పించాలన్న లక్ష్యంతో రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, పక్కాగృహాల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రారంభించి, విజయవంతంగా అమలు చేశారన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమాన్లు పాల్గొన్నారు. అనంతరం పెందుర్తి నియోజకవర్గం పరవాడలో జరిగిన యువగళం పాదయాత్ర సందర్భంగా డ్వాక్రా మహిళలు లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మా గ్రామంలో డ్వాక్రా మహిళలకు ఆసరా డబ్బులు గ్రూపులకు జమకాలేదని, ఈ ప్రభుత్వంలో మహిళలకు చేసిందేమీ లేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. ≫7

## జనసేన పార్టీ కాదు.. అదో టెంట్ హౌస్

### మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ, డిసెంబరు17, ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ కల్యాణ్ జనసేన రాజకీయ పార్టీ కాదని, అదో టెంట్ హౌస్ మచిలీపట్టణం ఎంఎల్ఏ,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) పునరుద్ఘాటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేనను పవన్ కల్యాణ్ తెలుగుదేశం పార్టీకి అద్దెకు ఇచ్చారని ఆరోపించారు. మన ఇళ్లల్లో పండుగలు, పబ్బాలు,వేడుకలు చేసుకునేందుకు షామియానాలు, కుర్చీలు అద్దెకు తెచ్చుకుంటామన్నారు. పవన్ కల్యాణ్ తన పార్టీని లీజుకు ఇస్తుంటాడన్నారు. పవన్ కల్యాణ్‌కు రాష్ట్ర ప్రజలపై ప్రేమలేదన్నారు. వారి సంక్షేమంపై ఆలోచనే లేదన్నారు. పవన్ కల్యాణ్ చంద్రబాబు మనుగడ కోసమే పనిచేస్తున్నాడన్నారు. అందుకే తన పార్టీని దీర్ఘకాలం పాటు చంద్రబాబుకు అద్దెకు ఇచ్చాడన్నారు. పవన్ కల్యాణ్, ఆయన కుటుంబ సభ్యులు తెలంగాణ లోనే ఓటేస్తారన్నారు. రాజకీయాలు మాత్రం ఏపీలో చేస్తుంటారన్నారు. తాను మాత్రం చనిపోయినా ఎపిలోనేనన్నారు. తమ శవాలను పూడ్చినా ఎపిలోనే అని నాని వ్యాఖ్యానించారు. సిఎం జగన్ పార్టీలో అన్ని విధాలుగా ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. తనకు కీలకమైన మంత్రి పదవిని ఇచ్చారన్నారు. తాను మంత్రిని ≫7

## సిపిఎం రూటు ఎటు?

### ఒంటరి పోరా? ఇతర పార్టీలతో పొత్తులా?

### 16 అసెంబ్లీ, మూడు లోక్ సభ స్థానాలపై సిపిఎం దృష్టి

### టిడిపి అధినేత చంద్రబాబు స్నేహం ఎవరితో..?

**అనంతపురం, డిసెంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ వ్యూహం ఏమిటీ..? రాష్ట్రంలో ఒంటరి పోరునా..? ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకొని సిపిఎం ఎన్నికల బరిలో దిగుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో ఇప్పుడే చెప్పలేమంటున్నారు. సిపిఎం నేతలు, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పాటు పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలో దిగాలని సిపిఎం కూడా యోచించింది. అయితే సిపిఎం వారు కోరిన కొన్ని సీట్లు కూడా ఇచ్చేందుకు కూడా కాంగ్రెస్ నేతలు మొండికేశారు. దీంతో ఒక సీట్ ఇచ్చినాక ఆంగ్రెస్ పొత్తుపెట్టుకుని తెలంగాణలో సిపిఐ బరిలో దిగింది. అయతే సిపిఎం మాత్రం తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ ఎన్నికల్లో సిపిఐ స్థానాన్ని గెలుచుకోగా సిపిఎం ఒంటరి పోరు ఓట్లు బాగా సాధించింది. కానీ ఒక స్థానంలో కూడా గెలవలేదు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎన్నికల్లో సిపిఐ, సిపిఎంలు టిడిపితో పొత్తు పెట్టుకుంటాయా లేదా అన్నది ప్రధానంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో జనసేనతో పొత్తుంది. ఇదే సమయంలో జనసేన ఏపిలో తెలుగుదేశంతో పొత్తుపెట్టుకుంది. జనసేన-టిడిపి కూటమి కలిసి ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ కూటమిలో బిజెపి చేరుతుందా లేదా..? అన్నది సస్పెన్స్‌గా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో టిడిపి, జనసేనతో కలిసి సిపిఐ పని చేసేందుకు, పొత్తు పెట్టుకునేందుకు ఆసక్తి చూపుతోంది. తమకు ఫలానాకావాలని సిపిఐ అడిగినా పొత్తులో భాగంగా రెండు మూడు స్తానాలు ఇచ్చినా సర్దుకుపోయే అవకాశం ఉంది. ఒంటరిగా పోటీ చేయాలంటే రాష్ట్రంలో దాదాపు 25పైగా అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల బరిలో దిగేందుకు సిద్దం కావాలని గత అక్టోబర్, నవంబర్ నెలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల్లో సిపిఐ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిలో వేచి చూసి దూరంలో బిజెపి అధిష్టానం వ్యవహరిస్తున్న టిడిపి కూటమితో పొత్తు ఉంటుందా ఉండదా అన్నది చెప్పలేని పరిస్థితి క్రామేడ్‌లో ఉంది.

**16 శాసనసభ స్థానాలపై సిపిఎం కన్ను :** ఇతర పార్టీలతో పొత్తు లేకుండా రాబోయే ఎన్నికల బరిలో దిగితే 16 శాసనసభ స్థానాలు, మూడు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని సిపిఎం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నెల్లూరు, కర్నూలు, అరకు పార్లమెంట్ స్థానాలతో ≫7

## ప్రభుత్వ ఆధ్వర్యంలో 20న సెమీక్రిస్మస్ వేడుకలు

### హాజరుకానున్న సిఎం జగన్

**విజయవాడ డిసెంబరు 17 ప్రభాత వార్త ప్రతినిధి:** ఈ నెల 20న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న సెమి క్రిస్మస్ వేడుకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరు కానున్నాదృష్ట్యా కార్యక్రమం విజయవంతం చేసేలా త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న సెమిక్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 20వ తేదీన సెమిక్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరుకానున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, వివిధ చర్చిలకు చెందిన ఫాదర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు వేడుకలలో భాగస్వాములు కానున్నారన్నారు. వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసే సుమారు 2,500 మందిచర్చి ఫాదర్లతో పాటు 5 వేల మందికి పైగా క్రైస్తవ సోదర, సోదరీమణులు హాజరు కానున్న దృష్ట్యా తగిన సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వేడుకల ప్రాంగణంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కార్పోరేషన్ అధికారులను సూచించారు. ప్రధాన వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు క్రైస్తవ సోదర



సోదరీమణులు క్యాండిల్ లైట్ ను నిర్వహించనున్నారని ఇందుకు తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు అగ్ని మాపక పరికరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు వేదిక పై ఆశీనులయ్యే రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ ఛైర్మన్లకు తగిన విధంగా సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు అందజేయనున్నా దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ ఈధికారులను ఆదేశించారు. మైనార్టీస్ కమీషన్, ఏపి క్రిస్టమన్ (మైనార్టీస్) ఫైనాన్స్ కార్పోరేషన్, ఆర్సియం, సిఎస్ఐ, బాప్టిస్ట్, బిషప్ లూథరన్, సాల్వేషన్ ఆర్మీ, ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ తదితర సంస్థల మత పెద్దలు, చర్చ్ ఫీదర్ల సమన్వయంతో క్రిస్మస్ వేడుకలు విజయంతం చేసేందుకు స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



ఆదివారం నందిగామ సామాజిక సాధికార బస్సుయాత్రలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మంత్రిమేరుగ తదితరులు

## అన్ని సీట్లలో వైఎస్సార్సీ గెలుపు

### మళ్లీ జగన్ సర్కార్ ఖాయం: మంత్రి మేరుగ నాగార్జున

### ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు పాలనలో 70 శాతానికి పైగా అవకాశం

### నందిగామ సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రులు

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చేఎన్నికల్లో వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజామద్దతుతో మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,మంత్రులు మెరుగు నాగార్జున,జోగి రమేష్‌లు స్పష్టం చేసారు.రాష్ట్రంలోని మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాల్లోను వైఎస్సార్సీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,అగ్రవర్ణపేదల ఇక్కట్లును గమనించి సంక్షేమపథకాల ద్వారా అండగా నిలిచిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం సామాజిక సాధికార యాత్ర జరిగింది.అనువ్యాంగా భారీగా నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి జనం తరలి వచ్చారు.వీరిలో అధికశాతం బిపి వర్గాలవారు,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,అగ్రవర్ణ పేదలకు సంబంధించిన వారున్నారు.సాధికార యాత్రకు స్దానిక ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సి డాక్టర్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై వైఎస్సార్సీ కార్యకర్తలు సామాజిక యాత్రకు వచ్చిన మంత్రులు,శాసనసభ్యులు ఘనస్వాగతం పలికారు. డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లలో సిఎం జగన్ అందించిన సహకారంతో రాజకీయంగా అత్యంత చైతన్యవంతమైన నందిగామ నియోజకవర్గంలో అనువ్యామైన అభివృద్ధిని సాధించామన్నారు.దాదాపు 30ఏళ్లగా టిడిపి ప్రాతినిధ్యంలో జరుగని అభివృద్ధి ఇక్కడ జరిగిందన్నారు.

100పడకల ఆస్పత్రి,ఆర్డీవో కార్యాలయం,గ్రామీణ ప్రాంతాల్లో అనేక సదుపాయాలు అందుబాటులో వచ్చాయనా న్నరు.రాజకీయంగా తప్ప గత ప్రజాప్రతినిధుల దుశ్యర్యలకు సీఎం జగన్ పాలనలో అడ్డకట్టపడిందన్నారు. సీఎం జగన్ సహకారంతో నందిగామ పట్టణాన్ని నవనందిగామగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఎన్టీఆర్(సీఎం)'రోడ్డును విజయవాడ బిసెంట్‌రోడ్డుకు దీటుగా తీర్చిదిద్దామన్నారు.గాంధీసెంటర్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిదా ్దమన్నారు, అభివృద్ధికి నోచని పట్టణాన్ని అత్యంత ప్రణాళికయుతంగా తీర్చిదిద్దామన్నారు. ప్రజా సహకారంతో తాము చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డకట్టవేయాలని టిడిపి నాయకులు పలు కుట్రలు చేసారన్నారు.సీఎం జగన్ స్ఫూర్తితో ప్రజలు ఇచ్చిన ఆత్మస్థయిర్యంతో అభివృద్ధి కార్యక్రమాల్లో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.సభలో కీలక ప్రసంగం చేసిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ దేశంలోనే ముస్లింలకు రిజర్వేషన్ తొలిసారి కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అన్నారు. తన తండ్రి ముస్లిముల సంక్షేమానికి తాను ప్రాధాన్యతను ఇచ్చామ న్నారు. గత ప్రభుత్వంలో ముస్లింలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ అయిన తనను ఉపముఖ్యమంత్రిగా చేసారన్నారు. తమ పార్టీద్వారా నలుగురు ముస్లిం ఎంఎల్‌ఏలను,ఎంఎల్‌సీలను గెలిపించు కున్నా మన్నారు.ముస్లిం మహిళా ఎంఎల్‌సీని శాసనమండలి ఉప చైర్మన్ చేసారు.రాష్ట్రంలో నామినేటేడ్ పదవుల్లో 55శాతం దాకా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,మహిళలకు అవకాశం కల్పించామన్నారు. అన్ని రంగాల్లో సాధికారితను కార్యచర ≫7



సామాజిక సాధికార బస్సుయాత్ర సభకు హాజరైన అసంఖ్యా జనసందోహం

## రసాయన ఫ్యాక్టరీలో భారీ పేలుడు

### 9 మంది మృతి



**ముంబయి, డిసెంబరు 17:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఆదివారం తెల్లవారుఝామున ఘోర ప్రమాదం సంభవించింది. సోలార్ కంపెనీ భారీ పేలుడు సంభవించి 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో మరో ముగ్గురు గాయపడ్డారు. బజార్‌గావ్ గ్రామంలో సోలార్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో ఉదయం షిఫ్టు కోసం 12 మంది మంది కార్మికులు విధులకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లోప్యాకింగ్ చేస్తుండగా రసాయన ద్రావణంలో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా పేలుడు సంభవించి చుట్టుపక్కల ఉన్న కార్మికులు చెల్లాచెదురయ్యారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందు కున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నాగ్‌పూర్ ఎస్పీ హర్ష్ పోడార్మా మాట్లాడుతూ ప్రమాదసమయానికి అక్కడ 12 మంది కార్మికులు ఉన్నారని చెప్పారు. కాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లో ప్యాకింగ్ చేస్తున్న సమయంలో ఘటన జరిగిందన్నారు. ఈ ఘటనకు సంబం ధించి దర్యాప్తు జరుగుతోందని అన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని పేర్కొన్నారు.

వార్త

మనుషుల్ని యధాతథంగా అంగీకరించాలి. పలానా రకంగా ఉంటేనే అంగీకరిద్దాం అనికాదు. -డెని

-ఫ్రాంజ్ స్క్యూబర్ట్

# సంకీర్ణ కూటమికి ఎన్నికల పరీక్ష!

ఆర్థిక సంక్షోభంతో అంతర్జాతీయ సంస్థల ఆర్థిక తోడ్పాటు కోసం నిన్నమొన్నటి వరకూ దేశ విదేశాలు తిరిగిన దాయాది దేశం ఇప్పుడు ఎన్నికల సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ దేశంలో ఎన్నికలు సకాలంలో నిర్వహించేటట్లు చూడాలని దాఖలుచేసిన పిటిషన్‌పై లాహోర్ హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఎన్నికలు నిర్వహించాలని ఇచ్చిన తీర్పుపై కోర్టుధిక్కార పిటిషన్‌ను పిటిఐ నేతలు దాఖలు చేయడంతో ఇతర ప్రత్యేక అధికారులను ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణాధికారులుగా నియమించాలంటూ జారీచేసిన ఉత్తర్వులను సుప్రీం కొట్టివేసింది. తాము ఏ సమయంలో అయినా సరే ఎన్నికల నిర్వహణకు సిద్ధమేనని పాకిస్తాన్ ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ లాహోర్ హైకోర్టు ఉత్తర్వులను రద్దుచేయాలని ప్రత్యేక పిటిషన్ దాఖలు చేయడంతో పాక్ సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేసి ఎన్నికలకు సిద్ధం చేయాలని ఎన్నికల సంఘానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పదవీచ్యుతి ద్వారా గద్దెదిగిన ఇమ్రాన్ తనను గద్దెదించడంలో అమెరికా కీలకపాత్ర పోషించిందని, విదేశీ శక్తులు పనిచేసాయని కూడా అప్పట్లో ఆరోపించారు. అంతేకాకుండా ఇమ్రాన్ అరెస్టు తర్వాత పిటిఐ కార్యకర్తలు ఉద్రేకంతో మిలిటరీ స్థావరాలు కేంద్రకార్యాలయాలపైనా దాడులకు తెగబడ్డారు. ఈ ఘటనలు పక్కన పెడితే ప్రస్తుతం పాకిస్థాన్‌లో 13 రాజకీయ పార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వం నడుస్తోంది వీటిలోప్రధానంగా పాక్ మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ ఆధ్వర్యంలోని ముస్లిం లీగ్ నవాజ్ ఒక పార్టీ అయితే బేనజీర్ భుట్టో స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ మరోటి. ఈరెండు పార్టీలతోనే ప్రధానంగా ఇమ్రాన్ స్థాపించిన పిటిఐ గట్టిపోటీ ఎదుర్కొంటున్నది. ఇమ్రాన్ హయాంలో చెలరేగిన ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం, నగదు కొరత వంటి వాటిని విస్తృత ప్రచారం చేయడం, తోషాఖానా ఇతర అవినీతి కేసులను ప్రజల్లో విరివిగా ప్రచారం చేయడం ద్వారా పిటిఐ పార్టీని ప్రజల్లో చులకన చేయాలని ఇప్పుడున్న సంకీర్ణ కూటమి చూస్తోంది. అంతేకాకుండా గడచిన ఆరేళ్లలో పాక్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషించిందన్న అభియోగాలు కూడా పెరిగాయి. వీటన్నింటినీ తమకు అనువుగా మలుచుకోవడం ద్వారా తిరిగి ఎన్నికల్లో పోటీచేసి గెలిచేందుకు ప్రస్తుత సంకీర్ణ కూటమి గట్టిపట్టుదలతో ఉంది. అందుకు తగినట్లుగానే ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని, ఈనెల 20వ తేదీ నుంచే నామినేషన్లు స్వీకరిస్తారని 30వ తేదీవరకూ పరిశీలన జరిపి తర్వాత అనుమతించడం జరుగుతుందని పాక్ ఎన్నికల కమిషన్ ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 13నుంచి బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలోకి వెళతారు. ఫిబ్రవరి 8వ తేదీ ఎన్నికలు జరుగుతాయి.


భారత్ తరహాలోనే నియోజకవర్గాల పునర్విభజన జరిగి ప్రస్తుతం ఉన్న 342 స్థానాలనుంచి ఆరు సీట్లుతగ్గి336 స్థానాలకు ఖరారయ్యాయి. 266 సాధారణ స్థానాలు, 60 స్థానాలు మహిళలు, పది సీట్లు ముస్లిమే తరులకు కేటాయించారు. అంతేకాకుండా సంకీర్ణ కూటమిలోని ప్రధానపార్టీ పిఎంఎల్ నవాజ్‌పార్టీ తన అభ్యర్థిగా నవాజ్ షరీఫ్‌ను ప్రకటిస్తే సంకీర్ణ ఒప్పందం ప్రకారం అధ్యక్ష పదవికి స్వర్గీయ ప్రధాని బేనజీర్ భుట్టో భర్త ఆసిఫ్ ఆలిజర్దారీని నిలిపేందుకు ఒప్పందాలుకూడా చకచకా జరిగిపోయాయి. పాక్‌లో ఇమ్రాన్‌కు ఎదురుగాలి ప్రారంభం అయినప్పటినుంచి సంకీర్ణకూటమి దూకుడుతో ఉంది. మొత్తం 172కేసుల వరకూ ఇమ్రాన్‌ఖాన్‌పై నమోదయ్యాయి. కొన్నిసార్లు అరెస్టు వారంట్లుకూడా జారీ అయ్యాయి. వీటన్నింటినీ న్యాయస్థానాల్లో ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌కు పార్టీపరంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ నేత తప్పనిసరి అని చెప్పాలి. ఎన్నికల కమిషన్ ప్రకటనతో దేశంలోని పార్టీల్లో రాజకీయాలు జోరందుకున్నాయి. ఓ వైపు ఉగ్రవాదం ప్రోత్సహిస్తోందంటూ విదేశీ అగ్రరాజ్యాల నుంచి ఎదురవుతున్న ఒత్తిళ్లకు తోడు దేశంలో కూడా ఉగ్రస్థావరాలు లెక్కకుమించి కొనసాగుతుండటం,ఫ్రాన్స్ కేంద్రంగా పనిచేసే ఆర్థిక ఆంక్షల టాస్క్‌ఫోర్స్‌గ్రే జాబితాలో పాకిస్థాన్‌ను ప్రకటించడం వంటిచర్యలతో దాయాదికి ఆర్థిక సంక్షోభం పెరిగింది. అంతర్జాతీయ సంస్థల నుంచి నిధుల సౌల భ్యం మందగించింది. తరచూ ఇతోధికంగా సాయంచేసే సౌదీ అరేబియా,చైనా వంటి దేశాలు ముక్కుపిండి వసూలుచేసే దశకు రావడంతో పాక్‌కుఆర్థిక సంక్షోభం పెరిగింది. అందువల్లనే ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వంటిసంస్థల ఉదారసాయంపైఎక్కువ ఆశలు పెట్టుకుని కొంతవరకూ సాధించుకోగలిగింది. అయినా కూడా పెట్రోలు డీజిల్, గ్యాస్ వంటి నిత్యావసరాలు పాక్‌లో చుక్కలనంటాయి. ప్రజల మన్ననలు పొందాలంటే ఇపుడు దాయాది పాలకులకు ద్రవ్యోల్బణం కట్టడిచేయడం, ధరలను అదుపుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ప్రధాన లక్ష్యాలు. దేశంలో ప్రజల నుంచి ఎక్కువగా నిరసన వ్యక్తం అవుతున్నది కూడా వీటిపైనే. వీటిని ఎంత సాధ్యమైనంతగా కట్టడిచేసి ధరలను అదుపులోకి తీసుకురాగలిగితే ఆ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కడతారు. అలాగే పాకిస్థాన్ ప్రభుత్వ ఏర్పాటులో సైనిక ప్రమేయం కూడా ఎక్కువగానే ఉంటుంది. గతంలో జరిగిన పరిణామాలే ఇందుకు ఉదాహరణ.తిరుగుబాటులతో సైనిక ప్రభుత్వాలు నడిపిన రోజులను ఆ దేశ ప్రజలుఇప్పటికీ మరిచిపోరు. ప్రజాస్వామ్యయుతంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగి ప్రజలకు మేలుచేసే ప్రజోపయోగ పథకాలు అమలుచేస్తేనే పాక్‌లో ఎన్నికైన ప్రభుత్వాలు మనగలుగుతాయి. ఆదిశగా పాలకులు ప్రతిపక్షాలు ఆలోచిస్తేనే దేశంలో బతికి బట్టకడతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

రాజనీతిజ్ఞుడు అవకాశాన్ని సృష్టిస్తే, ఆ అవకాశం రాజకీయ నాయకులను తయారు చేస్తుంది.




జి.ఎస్.హిల్లర్డ్

ఇద్దరితోగాని, ముగ్గురితోకాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

# ప్రజావాక్కు



## చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్** సహా పలునగరాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడే మద్యం దుకాణాలు ఉండడం వల్ల ప్రజలందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎక్సైజ్‌శాఖ నిబంధనల ప్రకారం జనావాసాలు, పాఠశాలలు, కళాశాలలు ఉన్న చోట వైన్స్ షాపులు, బెల్ట్‌షాపులు ఉండకూడదు. కానీ ఈ నిబంధనలను కొంత మంది వ్యాపారులు పట్టించుకోకుండా వారి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో మద్యం దుకాణాలు ఉండడం వల్ల అక్కడ గొడవలు,రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి అధికశాతం రాబడి, మద్యం ద్వారానే కొన్నివేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. ముఖ్యంగా పండుగ సమయాల్లో వీటినుంచి వచ్చేఆదాయం మరింత పెరుగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు జనావాసాలు ఉన్న చోట మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావునా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలి. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు ఎక్కువగా ఉంటున్నాయి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## నకిలీ వైద్యుల ఆటకట్టించాలి

**వైద్యులు** అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్య కమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారి పేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదు తేదీ, వైద్య విద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈ వెబ్‌సైట్‌ని ప్రతీ ఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్రప్రభుత్వం కొత్తనిబంధనలు జారీచేయడం హర్షణీయం. ఇది దేశప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీవైద్యులను, ఆస్పత్రులను గుర్తించడం సులభమవుతుంది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు లభ్యమవుతాయి.

-జి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

## సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

**రాష్ట్రంలో** పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ,అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు,లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలోఉన్నాయి.

-జి.రాములు, కృష్ణాజిల్లా

## సమన్వయ లోపం

గత దశాబ్దకాలంగా దేశంలో సాగిన బిజెపి పాలనకు ప్రత్యామ్నాయ ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎదగకపోగా అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లోకూడా అధికారం కోల్పోతుంది. దానికి సరైన పోల్‌మేనేజ్మెంట్ లేకపోవడంతోపాటుఅంతర్గత కుమ్ములాటలతోపాటు సమన్వయం లోపం కూడా ఉన్నది. ముఖ్యమైన ఇంకో కారణం కొత్తతరం నాయకులను ప్రోత్సహించకపోవడం కూడా ఒక కారణంగా ఉన్నది. దానికి ఉదాహరణగా రాజస్థాన్ ఉదంతాన్ని పేర్కొనవచ్చు. సచిన్ పైలెట్, జ్యోతిరాధిత్యసింధియా లాంటి యువ నాయకులకు బదులు కమల్‌నాథ్ లాంటి వృద్ధ నేతలను ముందుకు తేవడం కూడా ఒక బలమైన కారణంగా ఉంది. అంతేకాదు సెంట్రలిస్టిక్ పాలిటిక్స్ కూడా బలమైన కారణం. మరోవైపు నిక్కచ్చిగా ముఖ్యమంత్రి అభ్యర్థులను మారుస్తూ స్పీడ్‌గా నిర్ణయాలు తీసుకుంటూ గెలిచిన అభ్యర్థి భజన్ లాల్ లాంటి మొదటిసారి శాసనసభ్యునిగా చేసి దూకుడు ప్రదర్శిస్తుంది అదే బిజెపి, కాంగ్రెస్ మధ్య ప్రధాన తేడా.

-భారత అవినాష్, జనగామ

## నిబంధనలు వర్తింపచేయాలి

**అధికారంలోకి** వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది.ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవుతుంది. పూర్వపరాలు అన్ని పరిశీలించి అర్హులకు మాత్రమే పథకం అందించేలా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

## ప్రజా సమస్యలపై స్పందించాలి

**ఒకనాటి** ఒక పాతిక సంవత్సరాల క్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్ని రంగాలతోపాటు సోషల్ మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది.ఏదిఏమైనా గ్రామాల్లోను, చిన్నపట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు,రైతులు,మహిళలు, విద్యార్థులు,పిల్లలు, ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని, సామాన్య ప్రజానీకం క్షేత్రస్థాయిలో పడుతున్న అనేక ఇబ్బందులను పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతుబంధులో ఆశిస్తున్న మార్పు ఏమిటి?

*రైతుల నెలసరి ఆదాయం తెలంగాణ రాష్ట్రంలో 9403 రూపాయలు మాత్రమే అని కేంద్రప్రభుత్వం తన నివేది కలో వెల్లడి చేసింది.కాబట్టి రైతులను మరింత ఆదుకోవాల్సినటు వంటి బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.కొత్త ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని 15 వేలకు పెంచాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామమే. అలాగే పంటబీమా పథకాల పునరుద్ధరణ, వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా రైతులను మరింతగా ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. కాబట్టి ప్రభుత్వాలు రైతును రాజుని చేసే రోజులు రావాలని ఆశిద్దాం.*



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రెండవ, మూడవ శాసన సభ ఎన్నికలు రైతు బంధు పథకం చుట్టూ తిరిగాయనే చెప్పాలి. రైతుబంధు ఎన్నికల ప్రధాన అస్త్రంగా మారింది కాబట్టే కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీలు రైతుబంధు పథకం ద్వారా రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని పోటీపడి పెంచేశాయి. రైతులకు పెట్టుబడి సహాయం అందించడానికి ఈ రైతుబంధు పథకాన్ని అప్పటి తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు 2018లో ప్రారంభించారు.ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకి పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 69 లక్షల మంది రైతులు ప్రతిసంవత్సరం రెండు విడతలుగా పెట్టుబడి సహాయాన్ని పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు లాంటి పథకాన్ని ప్రవేశపెట్టి తరువాత కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుభరోసాలాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులకి ప్రతి సంవత్సరం పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నాయి. రైతుబంధు పథకానికి ప్రారంభంలో దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. అయితే రైతుబంధు పథకం ఎందుకు వివాదస్పదమైంది? ఈ పథకంలో మార్పులు చేయాలనే డిమాండ్స్ వస్తున్నాయి. రైతుబంధు పథకం ఎందుకు విడతలుగా సంవత్సరానికి పదివేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది. ఈపథకం అములులో ఒక ఎకరం ఉన్న రైతుకంటే 10 లేదా అంతకంటే ఎక్కువ ఎకరాల భూమి ఉన్న రైతులకే పెద్దమొత్తంలో పెట్టుబడి సహాయం అందుతుందని ఆరోపణలు వస్తున్నాయి. కానీ వాస్తవంగా సన్నా చిన్నకారు రైతులకే పెట్టుబడి సహాయం ఎక్కువ మొత్తంలో అందాలి కానీ ఈ పథకం ద్వారా ఎక్కువ పెట్టుబడి సహాయం కావలసిన చిన్న రైతులకు తక్కువ సహాయం అందుతుంది. 2021-22లో వ్యవసాయశాఖ విడుదల చేసిన లెక్కల ప్రకారంగా 59.48 లక్షలమంది రైతులు తెలంగాణలో వ్యవసాయం చేస్తున్నారు. వీరిలో ఎకరం నుండి 5 ఎకరాల వరకు భూమి ఉన్నవారు 52.49 లక్షల మందిఅంటే 88.25 శాతం వీరికే రైతుబంధు పరిమితం చేయాలని అనేకమంది నిపుణులు సూచిస్తున్నారు కానీ ప్రభుత్వం ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి కలిగిన 6.99 లక్షల మంది రైతులకు కూడా రైతుబంధు వర్తింప చేయడం ఎందుకు అనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుబంధు ఇవ్వకుండా ఆరు లక్షలకు పైగా కౌలు రైతులకు రైతుబంధు వర్తింప చేస్తే బాగుంటుందనే సలహాలను కూడా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. రైతుబంధు పథకాన్ని పెద్ద రైతులకు భూస్వాములకి, అనుపస్థిత భూస్వాములకి పంటలు పండని వెంచర్స్‌కి, గుట్టలు కొండలు,




బీడు భూములకు, సాగుచేయని భూములకు కూడా పెట్టుబడి సాయం ఇవ్వటం వివాదస్పదమవుతుంది. రైతుబంధులో ఎలాంటి నిబంధనలు లేకపోవడం వలన అనర్హులు పెద్ద మొత్తంలో లబ్ది పొందుతున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. వందల ఎకరాల భూమి ఉన్న ఎమ్మెల్యేలు ఎంపిలు మంత్రులు, కారు రైతులకి కౌలుదారులకు రైతుబంధు పథకం ద్వారా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి.రైతుబంధు పథకం ప్రారంభమైన తర్వాత 11 పర్యాయాలు దరిదాపు 70 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసింది. ఈ పథకం ద్వారా పెట్టుబడి సహాయం పొందే రైతులు ఎవరైన ఉండాలి అనేది ప్రధానమైన అంశం.వ్యవసాయ సాగు వ్యయం పెరుగుతున్న ఈ సమయంలో పెద్ద రైతులు భూస్వాములను ఇలాంటి పథకంలో లబ్ధిదారులుగా మినహాయించి 5ఎకరాల వరకు భూమి ఉన్న రైతులను ఈ పథకం కింద లబ్ధిదారులుగా చేర్చివారికి ప్రస్తుతం ఇచ్చే పెట్టుబడి సహాయం పెంచడం వలన సన్న చిన్నకారు రైతులను మరింత బలోపేతం చేయవచ్చనే అభిప్రాయాలను నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యక్షంగా సేద్యం చేస్తున్న రైతులకు సంస్థాగత రుణాలతో పాటు ప్రభుత్వాలు రైతుబంధు లాంటి ప్రత్యేక పథకాల ద్వారా పెట్టుబడి సహాయం అందించడం అనర్హులను తొలగించి రైతుబంధులాంటి పథకాన్ని సన్నాచిన్నకారు రైతులకే పరిమితం చేయాలనే వాదన బలంగా వినపడుతుంది. రైతుబంధు ద్వారా భూస్వాములకు వ్యవసాయం చేయని భూయజమానులు కూడా పెట్టుబడి సహాయం అందిస్తున్న ప్రభుత్వం వాస్తవంగా సేద్యం చేస్తున్న రైతులను ఎందుకు విస్మరిస్తుందనే విమర్శలు వచ్చినా కౌలు రైతులను రైతుబంధు పరిధిలోకి తీసుకురావాలనే సూచనలు వచ్చినా గతప్రభుత్వం పట్టించుకోలేదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో దరిదాపుల 6 నుండి 8 లక్షల మంది కౌలు రైతులను కూడా ఈ పథకం పరిధిలోకి తీసుకొస్తామనే హామీని కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీ ఇచ్చినది. కాబట్టి రైతుబంధు పథకంలోకి కౌలు రైతులను కూడా తీసుకురావాలనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పినా తెలంగాణ రాష్ట్రం రైతుఆత్మహత్యలలో దేశంలో నాలుగోస్థానంలో (మహారాష్ట్ర, కర్ణాటక,ఆంధ్రప్రదేశ్) నిలబడిందంటే రైతులకోసం ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు లక్ష్యమార్గంలో లేనట్లుగానే భావించాలి.గత ప్రభుత్వం చర్యల వలన తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగిన మాట వాస్తవం. కానీ పంట కొనుగోలులో జాప్యం, పంటకు గిట్టుబాటు ధరలు లభ్యం కాకపోవటం, వ్యవసాయ ఉత్పాదకాల ధరలు పెరగటంవలన వ్యవసాయం లాభసాటిగా మారలేదు. రైతుల నెలసరి ఆదాయం తెలంగాణ రాష్ట్రంలో 9403 రూపాయలు మాత్రమే అని కేంద్రప్రభుత్వం తన నివేదికలో వెల్లడి చేసింది.కాబట్టి రైతులను మరింత ఆదుకోవాల్సినటు వంటి బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.కొత్త ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని 15 వేలకు పెంచాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామమే. అలాగే పంటబీమా పథకాల పునరుద్ధరణ, వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా రైతులను మరింతగా ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. కాబట్టి ప్రభుత్వాలు రైతును రాజుని చేసే రోజులు రావాలని ఆశిద్దాం. ●

# పర్యావరణ పరిరక్షణ ప్రకటనలకే పరిమితమా?

రుద్రరాజు

పర్యావరణ పరిరక్షణే మా ధ్యేయం, మన సుఖమయ జీవితానికి అన్ని సమకూర్చిన పర్యావరణాన్ని కాపాడుకుందాం. సుస్థిర అభివృద్ధి సాధిద్దాం. భూతాపం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం. కర్బన తటస్థీకరణ సాధిద్దాం అంటూ ప్రతీ పర్యావరణ సదస్సులోను గొప్పగొప్ప శపదాలు చేస్తూ ప్రపంచదేశాలు సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయి.సదస్సు పూర్తికాగానే ఆ సంగతి పక్కన పెట్టేస్తున్నాయి. ఇలా ఒకటి కాదు రెండు కాదు. గత అయిదు దశాబ్దాలుగా గ్రీన్‌హౌస్ వాయువుల కట్టడికి ప్రపంచదేశాలు సమావేశం కావడం తీర్మానాలు,ప్రతిజ్ఞలు చేయడం పరిపాటిగా మారింది. అయితే వాస్తవంలో లక్ష్యాలు మాత్రం అలాగే నిలచి ఉంటున్నాయి. ఈ సందర్భంలో కాప్ 28వ సదస్సుకు దుబాయ్ వేదిక కావడంతో పారిస్ సదస్సు లక్ష్యాల సాధన ఈ వేదికపై సాధ్యంకాదనే నిట్టూర్పు అన్ని దేశాల్లో ఏర్పడింది. ఎందుకంటే ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి చేయగల దేశంలో ఈ కాప్ సదస్సు ఏర్పాటు చేయడం అందునా ప్రపంచంలోనే అతిపెద్దచమురు కంపెనీ సీఈవో అధ్యక్షతన ఈ సదస్సు నిర్వహించడంపై ఎవ్వరికీ శిలాజ ఇంధనాల కట్టడిపై స్పష్టత వస్తుందని నమ్మకం ఏర్పడలేదు. ఇటువంటి సమయంలో 200 దేశాలకు పైబడి పాల్గొన్న ఈ 28వ కాప్ సదస్సులో శిలాజ ఇంధనాలకు స్వస్తి పలుకుదాం అనే సంయుక్త ప్రకటన చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. 2050 నాటికి దశలవారీగా శిలాజ ఇంధనాల వినియోగం పూర్తిగా వదలుకుని నెట్ జీరో స్థితికి చేరుకోవాలని ఈప్రకటన లక్ష్యం.అయితే శిలాజ ఇంధనాలు అనే వాటిలో బొగ్గుతోపాటు చమురు సహజ వాయువులు ఉన్నప్పటికీ ఈ సదస్సులో చేసిన ప్రకటనలో బొగ్గును మాత్రమే బూచిగా చూపించే ప్రయత్నం చేయడం పట్ల భారత్, చైనా వంటి దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.ఎందుకంటే 60 శాతం పైబడిన కర్బన ఉద్గారాలను విడుదలకు కారణమైన చమురు సహజ వాయువులను నామమాత్రంగా చూపిస్తూ 40 శాతం కారణమైన బొగ్గును ప్రధానంగా చూపడం అనేది కేవలం ధనిక దేశాల కుట్ర ఫలితమే అనే విమర్శ అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి రావడం జరిగింది.పైగా ఈలక్ష్యం నెరవేరాలి అంటే బొగ్గు విషయాన్ని వేగంగా నియంత్రించాలి అని సంయుక్త ప్రకటనలో నొక్కి చెప్పడమే కాదు.నూతనంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల నిర్మాణం మీదప్రత్యేక ఆంక్షలు కూడా కొనసాగించాలని ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొనాలని ప్రయత్నించినా చివరకు అభివృద్ధి చెందిన దేశాల నుండి వచ్చిన తీవ్ర అభ్యంతరాలు కారణంగా ఆ ప్రతిపాదనను పక్కనపెట్టారు. వేగంగా శిలాజ ఇంధనాల కట్టడి ప్రకటన చేసి చేతులుదులుపుకుంటే సరిపోదు. అంతే వేగంగా పునరుత్పాదక వనరులు వైపు అడుగులు వేయాలి. దీని కోసం పునరుత్పాదక ఇంధనవనరుల సామర్థ్యాన్ని 2030 నాటికి మూడురెట్లు పెంచాల్సిన అవసరాన్ని కూడా సదస్సులో నొక్కి చెప్పినప్పుడు ఆచరణలో దానికి అనుగుణంగా సాయం చేయవలసిన బాధ్యత మాదేఅనే విషయాన్ని మాత్రం ధనిక దేశాలు చెప్పలేదు. ధనిక దేశాల చర్యలు కారణంగా పేద దేశాలు నష్టపోతున్నాయి. ఈ నష్టాలను పూడ్చడానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు విషయంలో గతంలోనే వచ్చిన ప్రతిపాదన మాత్రం ఈ సదస్సులో మొదటి రోజే చర్చకు రావడం కొంతలో కొంత సంతోషించదగ్గ విషయం. అయితే ఈ నిధికి ఇప్పటివరకూ ధనిక దేశాలు హామీ పడిన మొత్తం కేవలం 700మిలియన్ డాలర్లు. నష్టాన్ని భర్తీ చేసేందుకు యేటా 100 బిలియన్ డాలర్లు అవసరపడుతున్న స్థితిలో,అందులో 0.2 శాతం మాత్రమే. సమకూరిన నిధినే అద్భుతంగా చూపడం వలన ఎటువంటి ప్రయోజనం దక్కదు. అరకొర సహాయాన్ని అందించడం వలన నిధులు వృధా అవుతాయి తప్ప ఆశయం ఎప్పటికీ నెరవేరదు. 2030కల్లా యేటా వంద బిలియన్ డాలర్లు సమకూర్చాలన్న కొత్త లక్ష్యం నెరవేరితేనే పేద దేశాలకు ఈనిధి ఎంతోకొంత మేలుచేస్తుంది. మానవమను గడను ప్రమాదంలో పడవేస్తున్న వాతావరణ మార్పు, వివిధ రంగాలపై అది చూపుతున్న దుష్ప్రభావాన్ని లోతుగా చర్చించి, ఈ సదస్సు తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణలో చూసినప్పుడే నిర్దేశిత కాలంలో కర్బనతటస్థత సాధ్యంఅవుతుంది.ఈ సందర్భంలో ఆర్థికసాయం కోసం ధనికదేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం కాకుండా స్పష్టమైన విధానాన్ని రూపొందించాలన్న ఆఫ్రికన్‌దేశాల విజ్ఞప్తినీ ఈ సదస్సులో పరిగణనలోకి తీసుకోలేదు.ఎన్ని ఉపద్రవాలు సంభవించినా తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప వాతావరణ సమతూక స్థితిని కాపాడేందుకు సంపన్న దేశాలు ముందుకు రావడంలో నేటికీ సందేహిస్తూనే ఉన్నాయి.పెద్దదేశాల పరిస్థితే ఇలా ఉంటే చిన్న, సామాన్య దేశాలు ఉద్గారాల తగ్గింపుకోసం కోట్లాది డాలర్లను ఎలా కేటాయించ గలవు? సమావేశాల ముగింపు కార్యక్రమంలో విడుదల చేసిన ప్రపంచ లక్ష్యాలపై సంపన్న దేశాల పట్టే కనిపించింది. కొన్ని దశాబ్దాలుగా చర్చనీయాంశంగా ఉన్న సాధారణం కానీ విభిన్న బాధ్యతలు సంబంధితసామర్థ్యాల సూత్రం ఈసారి కూడా జిజిఎ లో చోటుచేసుకోలేదు.వాతావరణ ప్రమాద అంచ నాలు రూపొందించడం,నివారణకు ప్రణాళికలు తయారు చేయ డం, అమలు చేయడం వంటి అంశాలు ఇప్పటికీ అస్పష్టంగానే ఉన్నాయి. నెట్ జీరో లక్ష్యసాధనకు అభివృద్ధి చెందిన దేశాలు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించిన 100 బిలియన్ డాలర్ల నిధిని ప్రకటనలతో సరి పెట్టకుండా ఆచరణలో చూపాలి. వాతావరణ మార్పులపై గత 27 సదస్సుల్లో కేవలం చర్చలు, తీర్మానాలు చేస్తూ కార్యాచరణలో మాత్రం పూర్తిగా వెనుకబడి ఉన్నాం. ఈ విషయంలో సంపన్న దేశాలే ప్రధానపాత్ర వహించాలి. అమలులో చిత్తశుద్ధి చూపించాలి. ●

# కొత్త పాలనలో విద్యారంగం మెరుగుపడేనా?

అశోక్ ధనావత్

తెలంగాణ స్వరాష్ట్రం అనేక ప్రజా ఉద్యమాల తర్వాత ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. అయితే సుమారు పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర మూడో అసెంబ్లీ ఎన్నికలలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన కనీస ఎమ్మెల్యేల సంఖ్యను 64 సీట్లతో అత్యధికంగా సీట్లు సాధించిన ఒకే ఒక పార్టీగా కాంగ్రెస్ ఆవిర్భవించింది. అయితే అందరికీ కాకపోయినా రాష్ట్రంలో ఉన్న కొంతమందికి ఉన్న సందేహం ఏమిటంటే గత యేడాది బై ఎలక్షన్లలో కనీసం డిపాజిట్ దక్కని పార్టీ, క్షేత్రస్థాయిలో చెప్పుకోదగ్గ కేడర్ కూడా లేని కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలలో ఏవిధంగా ఒకే ఒకపార్టీ అత్యధిక మెజార్టీ ఎమ్మెల్యే సీట్లను గెలుచుకున్నదనేది.అయితే ఈవిజయానికి కారణం కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకత్వమేకాదు, తెలంగాణ విద్యార్థి సంఘాలు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్నవారు, పౌర హక్కుల నాయకులు, సంఘాలు,ఇంకా అనేక మంది మేధావులు. అయితే ఎన్నికలలో విజయానికి కారణం ఏమైనప్పటికీ ఎన్నికల హామీల లేక మేనిఫెస్టోలో ఇచ్చిన అనేక హామీలలో ఒకప్రధాన హామీ తెలంగాణలోని మండల పరిధిలో ప్రతి మండలానికి తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పిన హామీ. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం తెలంగాణలోని అన్ని మండలాల్లో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ అనేపేరుతో అత్యంత ఆధునిక ప్రమాణాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాయి ప్రమాణాలతో,విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యారంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణ రాష్ట్రానికి విద్యారంగంలో కేవలం ఈ తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ మాత్రమేకాకుండా వాళ్లహామీ ప్రకారం చెప్పిన మూతపడ్డ ఆరువేల స్కూళ్లు, రాష్ట్రంలో ఎక్కడైతే ప్రైమరీ పాఠశాలలు లేవో ఆ గ్రామాలలో కనీస ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఇలా చెప్పుకుంటూపోతే వాళ్లు మేనిఫెస్టోలో చెప్పిన హామీలతోపాటు విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొనిరావాలి. కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ఇప్పుడే చెప్పడం కష్టం కానీ, వారి ఎన్నికల మేనిఫెస్టోని చదివితే పూర్తిగా కాకున్నా చెప్పుకోదగ్గ అవగాహన, ఆలోచన ఉంది అని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి కనీస సంక్షేమ దృష్టి ఉందని కూడా గ్రహించవచ్చు. అయితే మిగతా విషయాల మాట తర్వాత గాని ముందుగా చర్చించిన తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ గురించి ఇప్పుడే ఎందుకు మాట్లాడాలంటే కాంగ్రెస్‌పార్టీ దీన్ని ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాన అంశంగా అనేక చర్చల్లో వాళ్ల తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ప్రెసిడెంట్, రాష్ట్ర ప్రధాన నాయకులు అంతేకాకుండా వారి అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ కూడా తెలంగాణలో ప్రచారంలో పాల్గొంటున్నప్పుడు పలుమార్లు ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీన్నిబట్టి కాంగ్రెస్ నాయకత్వం ప్రధానంగా చెప్పిన ఆరు గ్యారంటీలతోపాటు మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ కట్ట



డం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయాన్ని గ్రహించవచ్చు. తెలంగాణ రాష్ట్ర సమితి 2014 ఎన్నికల హామీలలో భాగంగా కేజీ టు పిజి ఉచిత విద్య, ప్రతిమండల పరిధిలో అందిస్తామని చెప్పారు. అయితే ఆ మాదిరిగానే ఈ మండలస్థాయిలో ఇంటర్నేషనల్ స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం అందులో భాగంగానే కనిపిస్తుంది. ఏదిఏమైనా ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలనుకునే ఆలోచన మంచిది. అయితే దానిని ఆచరణలో సాధ్యం చేయడానికి ఎటువంటి మార్గదర్శకాలు ఇప్పటికైతే అందుబాటులో లేవు. అయితే నిజంగా ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ఈ పనిని చేయాలనుకుంటే దీని గురించి ఇప్పటి నుంచే పైలెట్ ప్రాజెక్టు కనీసం మొదలుపెట్టాలి.అంటే మొదటిగా ప్రతిజిల్లాలో ఎక్కడెక్కడ ఈ స్కూల్స్‌ని ప్రయోగాత్మకంగా తీసుకొని రావాలనుకుంటున్నారో ఆ మండలాలను యుద్ధప్రాతిపదికన మొదలు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే నిజానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ హామీని అమలు చేయాలంటే వచ్చే విద్యాసంవత్సరం నుంచి మొదలు పెట్టాల్సివస్తుంది. అనగా జూన్ లేదా జులై నెలలో విద్యాసంవత్సరం మొదలవుతుంది. అందుకుగాను కనీసం ఇప్పటినుంచిమొదలు పెడితే యేయే ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా ఈ పాఠశాలలను మొదలు పెట్టవచ్చు అనేది ప్రభుత్వం వద్ద ఓ ప్రణాళికఉంటుంది. వచ్చే 2024-25 విద్యాసంవత్సరం అంటే జూన్ లేదా జులై అనుకున్న ప్రభుత్వానికి కనీసం ఆరు నెలలు మాత్రమే సమయం ఉంది. ఈసమయంలో ఏయే మండలాలలో ఈ పాఠశాలలను మొదటి విడతగా నిర్మించాలోఅనేది గుర్తించాలి. అంతేకాకుండా పాఠశాల కట్టడానికి ప్రదేశాన్నికూడా నిర్ణయించాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ పాఠశాలను నిర్మిస్తామంటున్నారు. కాబట్టి ఎటువంటి సౌకర్యాలుంటాయి అనేవి ఈ ప్రభుత్వ మార్గదర్శకాలలో విద్యాశాఖ పూర్తిగా పొందుపరచాలి. ఇంకా మండల పరిధిలో కేవలం ఒకటే పాఠశాల కాబట్టి ఈపాఠశాలలో ప్రవేశం పొందాలంటే ఎటువంటి అర్హతలు ఉండాలనేది విద్యార్థి,వారి తల్లిదండ్రులకు తెలియచేయాలి. ప్రధానోపాధ్యాయులను, టీచర్స్ ఇంకా ఇతర సిబ్బందిని కూడా భర్తీ చేయవలసి ఉంటుంది. దీనితోపాటు అనేక పాలనాపరమైన సమస్యలను కూడా అధిగమించాల్సి ఉంటుంది.ఇది ఇప్పటి నుంచి మొదలుపెట్టకపోతే సమస్య ఎక్కడ వస్తుందంటే 2024-25 విద్యాసంవత్సరానికి ఈ పాఠశాలను అందుబాటులోకి తీసుకొనిరాలేరు. దానిని మరింత నిర్లక్ష్యం చేయడం. ఈ ప్రతిష్టాత్మకమైన కాంగ్రెస్‌పార్టీ హామీ కేవలం 2024-25లో ప్రాథమిక పాలనాపరమైన పనులు మొదలు పెడితే అది 2025-26 విద్యాసంవత్సరానికి అక్కడక్కడైనా కొన్ని మండలాలలో విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్‌పార్టీకి ఈ సమస్య పెద్దగా అనిపించకపోవచ్చు. కానీ ప్రస్తుతానికి తెలంగాణలోఉన్న నిరుద్యోగ సమస్య ప్రత్యేకంగా డిఎస్సీ ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలతోపాటు, కొత్తగా ఈ పాఠశాలల్లో కూడా కొంతమేరకు ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించవచ్చు. అంతేకాకుండా కేజి టు పిజి విద్య అని చెప్పి అమలు చేయలేక పోయినా టిఆర్ఎస్‌పార్టీ, ఇప్పుడే అదే మాదిరిగా తీసుకువచ్చిన మండలానికి ఒక తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ అని ప్రకటించిన కాంగ్రెస్ ఈప్రాజెక్టును వెంటనే మొదలు పెడితే కాస్తో కూస్తో కొంత మెరకైనా విద్యారంగం బాగుపడుతుంది. ●

# ప్రపంచంలోనే అతిపెద్ద డైమండ్ ట్రేడ్ ఎక్ఛేంజి ప్రారంభం




## సూరత్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ

**సూరత్, డిసెంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రాల వ్యాపార కాంప్లెక్స్‌ను ప్రధాని నరేంద్రమోడీ ఆదివారంప్రారంభించారు. సూరత్ డైమండ్ ఎక్ఛేంజిగా పేరున్న ఈ కాంప్లెక్స్ ప్రపంచంలోనే అతిపెద్దదయిన అత్యాధునికఅంతర్జాతీయ వజ్రాలు, ఆభరణాల వ్యాపార కేంద్రంగా నిలుస్తోంది. 67 లక్షల చదరపు మీటర్ల వైశాల్యంలో ఈభవనాన్ని నిర్మించారు. సూరత్ నగరానికి సమీపంలోనే ఉన్న ఖాజోడ్‌గ్రామంలో ఈ కాంప్లెక్స్‌ను 35 ఎకరాల విస్తీర్ణంలో 15 అంతస్తుల్లో నిర్మించిన ఈభవనం అమెరికా రక్షణరంగ కేంద్రం పెంటగాన్‌కంటే పెద్దది అని అంచనా. డైమండ్ రీసెర్చ్ అండ్ మర్కంటైల్ నగరంలో ఈభవనం ఉంది. ఈ ప్రాంతం అతిపెద్ద వ్యాపార జిల్లాగా కూడా మారుతోంది. ఎందుకంటే ఇక్కడే గుజరాత్ ఇంటర్నేషనల్‌ఫైనాన్స్ టెక్‌సిటీ లేదా గిఫ్ట్‌సిటీని నిర్మించారు. ప్రధానిమోడీకి అత్యంతప్రతిష్టాత్మకంగా మారిన ఈ కేంద్రం నిర్మాణానికి ప్రధాని ఎంతో చొరవచూపించారు. అంతర్జాతీయ డిజైన్ పోటీల్లో మోర్ఫోజెనిసిస్ సంస్థ ఈ డిజైన్‌ను దక్కించుకుంది. పంచతత్వ ఆలోచనల ఆధారంగా ఐదు మూలాలను ఎంపికచేసుకుని ఈ కేంద్రం నిర్మాణంచేసారు. జాతీయ అంతర్జాతీయ వ్యాపారులకోసం సూరత్ డైమండ్ ఎక్ఛేంజిలో 4500 వరకూ కార్యాలయాలు ఉంటాయి. ప్రాజెక్టు సిఇఒ మహేష్ గధావి మాట్లాడుతూ కొత్త భవన కాంప్లెక్స్ వేలాది మందికి ఆశ్రయం కల్పిస్తుందని, ప్రయాణాలుచేసేవారికి, కొన్నిసార్లు రోజువారి ముంబయికి వెళ్లివచ్చేవారికి కూడా అనువుగా ఉంటుందని చెప్పారు. రిక్రియేషనల్ జోన్; 20 లక్షలచదరపు అడుగుల పార్కింగ్‌ప్రాంతంతో ఉంది. సూరత్ వజ్రాల వ్యాపారం భారత్; బ్రిటన్, నెదర్లాండ్స్, పోర్చుగల్ దేశాలతో వాణిజ్యసంబంధాలను కొనసాగిస్తోంది. అరేబియా కోస్తాతీరంలో అతిముఖ్యకేంద్రంగా విరాజిల్లుతోందని మహేష్ చెప్పారు. కంపెనీలచట్టం సెక్షన్ 8 ప్రకారం రిజిష్టరుచేసారు. డైమండ్ ఎక్ఛేంజిని మరింతగా ప్రోత్సహించేందుకు వీలుగా ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది.



# యుద్ధంతోనే బందీల విడుదల సాధ్యం: నెతన్యాహు

**జెరూసలెం, డిసెంబర్ 17:** హమాస్‌తో యుద్ధ విరమణ గురించి ఇజ్రాయెల్ ఏ మాత్రం ఆలోచించడం లేదు. సంపూర్ణ విజయం సాధించే వరకు యుద్ధాన్ని కొనసాగిస్తామని ఆ దేశ ప్రధాని నెతన్యాహు తెగేసి చెప్పారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బందీలను సురక్షితంగా ఇళ్లకు చేర్చేందుకు తీసుకొంటున్న దౌత్య సైనిక చర్యల తీవ్రతను ఇజ్రాయెల్ ఏ మాత్రం తగ్గించబోదన్నారు. విజయం సాధించడానికి సైనిక పరమైన ఒత్తిడి చాలా కీలకమని వ్యాఖ్యానించారు. తమ వ్యూహంతో 100 మంది బందీలను సురక్షితంగా వారి వారి నివాసాలకు చేరుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటికే బందీల విడుదలపై చర్చలకు పిలుపులు వచ్చాయని నెతన్యాహు తెలిపారు. ఈ చర్చల్లో సైనిక చర్య ఒత్తిడే కీలక పాత్ర పోషిస్తుంది. అదే లేకపోతే చర్చలపై మా పట్టు ఉండదు అని పేర్కొన్నారు. గాజాలో హమాస్‌కు చెందిన 200 స్థావరాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ ప్రకటించింది. ఈ క్రమంలో తమ పారాట్రూప్ దళాలు గాజాలోని షిజైయ పట్టణంలో హమాస్ వినియోగిస్తున్న పలు అపార్ట్‌మెంట్లపై దాడులు నిర్వహించినట్లు వెల్లడించింది.

ఈ సందర్భంగా పలు ఆయుధాలు, సైనిక పరికరాలను స్వాధీనం చేసుకొన్నారు. దక్షిణ గాజాలో హమాస్ కీలకమైన ఆయుధ డంప్‌గా వాడుతున్న ఇంటిపై ఇజ్రాయెల్ వైమానిక దాడి నిర్వహించింది. ఇజ్రాయెల్‌కు చెందిన 646 బ్రిగేడ్ యూఎన్‌రా సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలలో ఓ ఆయుధ తయారీ పరికరాలను గుర్తించింది. వీటిని రాకెట్ల తయారీకి వాడుతున్నట్లు గుర్తించారు. ఇదే పాఠశాలలో ఓసొరంగ ద్వారంకూడా ఉండటం గమనార్హం.

# లిబియాలో పడవ మునిగి 60 మందికి పైగా మృతి!



**ట్రిపోలి, డిసెంబర్ 17:** డజన్ల కొద్దీ వలసదారులతో ఐరోపాకు బయలుదేరిన ఓ పడవ లిబియా తీరం వద్ద సముద్రంలో బోల్తా పడింది. ఈ ఘటనలో దాదాపు 60 మందికిపైగా మరణించినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ వెల్లడించింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. లిబియా పశ్చిమ తీరంలోని జవారా పట్నం తీరంలో వచ్చిన బలమైన అలల తాకిడికి పడవ కొట్టుకుపోయినట్లు ఈ ప్రమాదం నుంచి బయటపడిన వారు తెలిపారు. తాజా ఘటన జరిగిన మధ్యధరా సముద్రంలోని ఈ మార్గంలో గతంలో కూడా పలు ప్రమాదాలు సంభవించాయి. మెరుగైన జీవితాన్ని ఆశిస్తూ చాలా మంది ఆఫ్రికా దేశాల నుంచి ఐరోపా దేశాలకు వలస వెళుతుంటారు. అలాంటి వారంతా ఈ మార్గాన్నే ఆశ్రయిస్తున్నారు. యుద్ధాలు, పేదరికం నేపథ్యంలో పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాల నుంచి యేటా వేలాది మంది ఐరోపాకు వలసపోతున్నారు. వారికి లిబియా ప్రధాన రవాణా కేంద్రంగా మారింది. దశాబ్దాల పాటు పాలించిన నియంత గడాఫీ మరణం తర్వాత ఈ దేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇక్కడి భూభాగంపై ఎవరికీ సరైన నియంత్రణ లేకపోవటంతో ఐరోపాకు చేరుకోవాలనుకుంటున్న వారంతా ఈ దేశ తీరం నుంచే బయల్దేరుతున్నారు. ఐఒఎం అధికార ప్రతినిధి చెప్పిన వివరాల ప్రకారం ఈ యేడాదిలోనే ఇప్పటి వరకు దాదాపు 2,250 మంది మరణించినట్లు తెలుస్తోంది.

మరోవైపు మానవ అక్రమ రవాణాదారులకు లిబియాలోని కల్లోల పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఆరు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న లిబియాలోకి ఆఫ్రియా దేశాల నుంచి వలసదారులు పోటెత్తుతున్నారు. వీరందరినీ ప్రమాదకరమైన పడవల్లో కుక్కి తీరం దాటిస్తుంటారు. ఎవరైనా పట్టుబడి తిరిగి లిబియాకు వస్తే వారిని ప్రభుత్వ నిరాశ్రయ కేంద్రాల్లో ఉంచుతున్నారు. వీరిని నిర్బంధ శ్రామికులుగా మారుస్తున్నారు. అలాగే వీరిపై అత్యాచారం వంటి ఘోరాలు జరుగుతున్నాయి. పైగా దేశాన్ని విడిచి వెళ్లేటప్పుడు వారి వద్ద ఉన్న డబ్బు లాక్కుంటున్నట్లు ఐక్యరాజ్యసమితి నియమించిన అధికారుల బృందం గుర్తించింది.



# అయోధ్యలో ప్రతిష్ట వేళ రద్దీ నివారణపై ట్రస్టు ఫోకస్!

**లక్నో, డిసెంబర్ 17:** రామమందిర ప్రతిష్ట నేపథ్యంలో అయోధ్యలో ఏర్పాట్లు శరవేగంగా జరుగు తున్నాయి. 2024 జనవరి 22న జరగనున్న ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యికి పైగా రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు రైల్వేశాఖ వర్గాలు ప్రకటించాయి. మరోవైపు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలిరావద్దని రామ మందిర ట్రస్ట్ కార్యదర్శి చంపత్‌రాయ్ విజ్ఞప్తి చేశారు. జనవరి 22న అయోధ్యకు వచ్చే బదులు భక్తులు తమ సమీపంలోని మందిరాల్లోనే ప్రత్యేక పూజలు చేయాలని రాయ్ సూచించారు. నగరంలో రద్దీని నివారంచడం కోసమే తాము ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. మరోవైపు వచ్చే భక్తుల కోసం సాధారణ భోజనం, నిద్రించడానికి స్థలం, విడిది కేంద్రాల వంటి కనీస వసతులను అందుబాటులో ఉంచేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మందిర నిర్మాణం పూర్తికావడానికి మరో రెండేళ్లు పట్టవచ్చని వివరించారు. పవిత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అయోధ్య ప్రధాన పర్యాటక కేంద్రంగా మారుతోంది.

# పార్టీ ఓటమిని ఊహించలేదు

## కాంగ్రెస్ నేత చిదంబరం



**కోల్‌కతా, డిసెంబర్ 17:** చత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని ఊహించలేదని ఆ పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది పార్టీకి ఆందోళనకర అంశమన్నారు. ప్రతి ఎన్నికకు తుది సమరంవలె భావిస్తూ బిజెపి పోరాడుతోందని, ఈ విషయాన్ని విపక్షాలు గ్రహించాలని సూచించారు. ఒక ఇంటర్వ్యూలో చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విజయం సాధించడంబిజెపిలో ఉత్సాహం నింపింది. చత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పరాజయం మాత్రం ఊహించలేదు. ఇది పార్టీకి ఆందోళన కలిగించే అంశం. ఈ బలహీనతను అగ్రనాయకత్వం పరిష్క రిస్తుందని విశ్వసిస్తున్నాను అని చిదంబరం పేర్కొ న్నారు. ఈ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ లోనూ పార్టీ ఓటు బ్యాంకు మాత్రం చెక్కుచెదరలేద న్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఇది 45 శాతానికి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఎదు ర్కొనే వ్యూహ రచనకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా డిసెంబర్ 21న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానున్నట్లు ఆపార్టీ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరగనుంది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ప్రతికూల ఫలితాలతో పాటు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు సీట్ల పంపకమే ప్రధాన అజెండాగా విపక్షాల కూటమి ఇండియా నాలుగోసారి సమావేశం కానుంది. డిసెంబర్ 19వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది.

# లోక్‌సభ సంఘటన మూలాలను రాబట్టాల్సిందే



## భద్రతా వైఫల్యం సంఘటనపై స్పందించిన ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై ప్రధానిమోడీ స్పందించారు. ఈ సంఘటన అత్యంత తీవ్రమైనదని, లోతుల్లోకి వెళ్లి విచారణ చేయాల్సిన అవసరం ఉందని, ఎవరి ప్రమేయం ఉందన్నది బయటికి రావాలని ఈ సంఘటనపై చర్చఅనవసరమని పేర్కొన్నారు. భద్రతా వైఫల్యం సంఘటనలో పోలీసులు ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు విచారణచేస్తున్నాయని, లోక్‌సభ స్పీకర్ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని, తెరవెనుక ఏ శక్తులు ఉన్నాయన్నది బయటికి రావాలని, వారి లక్ష్యాలు ఏమిటన్నది కూడా తెలియాలని మోడీ పేర్కొన్నారు. ఈ సంఘటనపై చర్చలు కొనసాగించడం అనవసరమని సమగ్ర విచారణ అవసరమని అన్నారు. బుధవారం లోక్‌సభ సందర్శకుల గ్యాలరీనుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూసుకురావడం వెనువెంటనే గ్యాస్ గొట్టాలను విడుదలచేసి పసుపురంగు గ్యాస్‌ను విడుదలచేసిన సంఘటన తీవ్ర భయభ్రాంతులకు గురిచేసింది. వెనువెంటనే ఎంపిలు ఆగంతకుడిని పట్టుకుని భద్రతా సిబ్బందికిఅప్పగించారు. అలాగే పార్లమెంటు బయట మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు గురుగ్రామ్‌లో ఒకరిని, హర్యానాలో ఒకరిని అరెస్టులుచేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై విపక్షాలు పట్టుబట్టాయి. అయితే పట్టుబడిన ఆగంతకులు మాత్రంమణిపూర్‌లో హింస,నిరుద్యోగం, రైతుల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవాలన్న లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారని దర్యాప్తు అధికారులు చెపుతున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలనిరోధక చట్టం, ఉగ్రవాద వ్యతిరేక చట్టం, ఐపిసిలోని వివిధ సెక్షన్లకింద వారిపై కేసులు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ప్రధానమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు ఈ సంఘటనపై నోరువిప్పాలని పట్టుబట్టిన విపక్షాలకు ప్రధానిమోడీ సుదీర్ఘ వివరణ ఇచ్చారు. చర్చ అనవసరమని, సంఘటనకు తెరవెనుక మూలాలు రాబట్టాలని అందరూ సహకరించాలనికోరారు.

# వచ్చే మేనెల నుంచే అయోధ్యలో కొత్త మసీదు నిర్మాణం

**లక్నో, డిసెంబరు 17:** అయోధ్యలో నిర్మించ తలపెట్టిన కొత్త మసీదు వచ్చే ఏడాది మేనెల నుంచి నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభిస్తుందని తెలుస్తోంది. అయోధ్యలోని రామమందిర ట్రస్టు మసీదు స్థానంలో కొత్త మందిరం నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇండో ఇస్లామిక్ కల్చురల్ ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో కొతనత మసీదును అయోధ్యలోని ధన్నిపూర్‌లో నిర్మించనున్నారు. అంతేకాకుండా విభిన్న రాష్ట్రాలు, దేశాల్లో ఇన్‌ఛార్జిలను నియమించి ఫిబ్రవరినుంచి నిధుల సమీకరణకు ఉపక్రమించనున్నారు. శతాబ్దకాలం క్రితంనాటి మసీదు స్థానంలోనే సుప్రీంకోర్టు తీర్పుతో అక్కడ రామమందిరం నిర్మాణం జరుగుతోంది. అంతేకాకుండా అయోధ్యలోనే మరొక ప్రాంతంలో ప్రత్యామ్నా యంగా మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించా లని కూడా ఆదేశించింది. ఇండో ఇస్లామిక్ ఫౌండేషన్ చీఫ్‌ట్రస్టీ జుఫార్ ఫరూఖీ మాట్లాడుతూ మసీదు తుదివిడత డిజైన్ ఫిబ్రవరి మధ్యస్తం నాటికిసిద్ధం అవుతుందని, పాలనాపరమైన ఆమో దానికి పంపిస్తామని, ఫిబ్రవరిలోనే సైట్ ఆఫీసును కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేస్తామని చెప్పారు.అన్నీ పూర్తిచేసి వచ్చే మేనెలనుంచి మసీదునిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహ్మద్ బిన్ అబ్దుల్లా అయోధ్య మసీదు నిర్మాణంలో జాప్యానికి కారణం డిజైన్‌లో పలు మార్పులు సవరణలు తీసుకురావడమేనని చెప్పారు. ముందుగా అనుకున్నట్లు 15 వేల చదరపు అడుగులు కాకుండా 40 వేల చదరపు అడుగుల్లో ఈ మసీదును నిర్మించాలని నిర్ణయించామన్నారు.

ఐఐసిఎఫ్ అంతకుముందు డిజైన్‌కాకుండా మరింత గొప్ప డిజైన్‌ను ప్రతిపాదించిందని చెప్పారు. అవసరమైతే క్రౌడ్ ఫండింగ్‌కు కూడా వెళవచ్చని ఫరూఖీ చెప్పారు. ఇప్పటికే మసీదుకు సంబంధించిన మాప్ మొత్తం భవనాలు, మసీదుతో కూడిన మ్యాప్‌లను అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీకి 2021లోనే పంపించామని, ఈ ఏడాది మార్చిలో ఆమోదం తెలిపిందన్నారు.

## పార్లమెంట్‌లో చొరబాటు ఘటన..

# కాల్చేసిన ఫోన్లను గుర్తించిన పోలీసులు



**న్యూఢిల్లీ / జైపూర్, డిసెంబరు 17:** పార్లమెంట్‌లో అలజడి సృష్టించిన ఘటనలో ఆరుగురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్న లలిత్‌ఝా, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో ధ్వంసంచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆదివారం ఉదయం కాలిపోయిన ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనానంతరం లలిత్ ఢిల్లీ నుంచి రాజస్థాన్‌కు పారిపోయి ఆ తర్వాత పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం విదితమే.

పార్లమెంట్‌లో అలజడి తర్వాత లలిత్ ఝా రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లా త్రిశాంగ్య అనే గ్రామానికి వెళ్లాడు. అక్కడే ఓ చిన్న హోటల్‌లో బస చేసిన తన స్నేహితుడు మహేశ్ కుమావత్‌ను కలిశాడు. తర్వాత ఇద్దరుకలిసి పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘలనకు పాల్పడిన నలుగురి ఫోన్లతో పాటు మరికొన్ని ఆధారాలను కాల్చేశారు. ఘటనకు ముందు నలుగురినుంచి ఫోన్లు తీసుకున్నట్లు పోలీసుల విచారణలో లలిత్‌తెలిపాడు. మహేశ్ కుమావత్ బస చేసిన హోటల్‌కు దగ్గర్లో కాలిపోయిన ఫోన్లను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

గత బుధవారం మనోరంజన్, సాగర్‌శర్మ అనే ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభ చాంబర్‌లోకి దూకగా.. నీలమ్, అమోల్ షిందే అనే మరో ఇద్దరు పార్లమెంట్ భవనం వెలుపల గందరగోళం సృష్టించారు. ఈ ఘటన మొత్తాన్ని లలిత్ విడియో తీసి సామాజిక మాధ్యమాల్లో వాటిని వైరల్ చేయాలని పశ్చిమబెంగాల్‌కు చెందిన తన మిత్రుడు సౌరవ్ చక్రవర్తికి పాంపాడు. అనంతరం రాజస్థాన్ వెళ్లి ఆధారాలను ధ్వంసం చేసి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

# సార్వత్రిక ఎన్నికల కార్యాచరణకోసం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** సార్వత్రిక ఎన్నికలకు వ్యూహరచన, కార్యాచరణనురూపొందించేందుకు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఈనెల 21వ తేదీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నది. బిజెపిని గద్దెదించేవిధంగా క్షేత్రస్థాయినుంచి ప్రచారానికి కార్యాచరణను రూపొందించేందుకు వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చలు జరపుతారు. ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో జరిగే ఈసమావేశానికిముందు 19వ తేదీ ఇండియా కూటమి పార్టీల సమావేశం కూడా ఢిల్లీలోనే జరుగుతుంది. ఈసమావేశం కేవలం సీట్ల పంపకాలు, ప్రచారంపైనే ఉంటుంది. అలాగే రెండో విడత భారత్‌జోడో యాత్రను 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందే నిర్వహిస్తారని కూడా వినవస్తోంది. నిరుద్యోగం పెరుగుదల, ధరల పెరుగుదలపైనే ఎక్కువగా కాంగ్రెస్ యాత్ర కొనసాగుతుంది. తూర్పునుంచి పశ్చిమ రాష్ట్రాలమీదుగా జరిగే యాత్ర హైబ్రిడ్ మోడ్‌లో ఉంటుంది. యాత్రకు సంబంధించి ఈ సమావేశంలో కూడా తుదినిర్ణయం తీసుకుంటారు. ఈ సమావేశానికిముందుగానే ఇండియా కూటమి పార్టీలు 19వ తేదీ మధ్యాహ్నంమూడు గంటలకు సమావేశం అవుతాయి. కీలక అజెండా ఈ సమావేశంలో కేవలం పార్టీలమధ్య సీట్ల పంపకం మాత్రమేనని తెలుస్తోంది. అంతేకాకుండా పార్టీలన్నీ ఉమ్మడిగానే ప్రచార ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించాయి.

# పూజారిని చంపి కళ్లు పెకలించిన దుండగులు

**గోపాల్‌గంజ్, డిసెంబరు 17:** బీహార్‌లోని గోపాల్ గంజ్ జిల్లాలో ఒక పూజారిని కాల్చి చంపడంతో పాటు ఆతని కళ్లనుసైతం పెకలించిన సంఘటన గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసింది. ముందురోజు రాత్రి సమీపంలోని ముళ్లపొదలనుంచి ఆతని మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆతని ప్రైవేటు భాగాలపైనా తీవ్ర స్థాయి గాయాలయినట్లు తెలిపారు. 32 ఏళ్ల మనోజ్‌కుమార్ పూజారిగా కొనసాగుతున్నాడు. సోమవారం రాత్రినుంచి కనిపించడంలేదని కుటుంబసభ్యులు తెలిపారు. పూజారి శరీరం బయట పడగానే గ్రామంలో ఘర్షణలు లేచాయి. పోలీసులు నిర్లక్ష్యం వల్లనే ఈసంఘటన జరిగిందని స్థానికులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.


# ప్రచారంలో వివేక్ దూకుడు

## ఆరు రోజుల్లో 42 ఈవెంట్లు



**వాషింగ్టన్, డిసెంబర్ 17:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి ప్రచారంలో దూసుకెళుతున్నారు. ఆరు రోజుల్లో ఏకంగా 42 ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు యూఎస్ఎ టుడే సంస్థ వెల్లడించింది. వచ్చే వారం కూడా 38 ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఆయన మిగిలిన వారి కంటే చాలా ముందున్నట్లు పేర్కొంది. ప్రచారంలో అంత ఉత్సాహంగా ఎలా పాల్గొంటున్నారన్న ప్రశ్నకు స్పందించిన వివేక్ తన సభలకు వస్తున్న ప్రజల నుంచే ప్రేరణ పొందుతున్నట్లు తెలిపారు. నా ప్రచార కార్యక్రమాలకు హాజరవుతున్న ప్రజలను చూస్తుంటే ఎంతో శక్తి లభిస్తోంది. దేశం పట్ల వారికున్న శ్రద్ధే నన్ను ప్రోత్సహిస్తోంది. సామాజిక మాధ్యమాలు, టెలివిజన్ ప్రసారాలతో కూడా ఈ స్థాయి ప్రచారం అసాధ్యం. విరాళాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించటం కంటే పిజ్జా అవుట్‌లెట్లలో ప్రజలతో సంభాషించడం మేలని భావిస్తున్నా. మనం ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలతో మమేకం కావడానికి ఇదే సరైన మార్గం. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నా ఎన్నికపై పూర్తి విశ్వాసం ఉంది అని వివేక్ తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అయిదుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వారిలో భారతీయ అమెరికన్లు వివేక్ రామస్వామి, నిక్కీహేలీతోపాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డీశాంటిస్, న్యూజెర్సీ మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీ కూడా పోటీలో ఉన్నారు.

# కేరళలో కొవిడ్ కొత్త వేరియంట్ ఉద్ధృతి



## దక్షిణాది రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆందోళన

**తిరువనంతపురం, డిసెంబరు 17:** కరోనా మహమ్మారి దాదాపుగా అంతరించిపోయిందనుకుంటున్న తరుణంలో ఇపుడిపుడే కొత్తకొత్త వేరియంట్లు పుట్టుకువస్తున్నాయి. దేశంలో మరోసారి కొవిడ్‌కేసుల్లో పెరుగుదల కనిపిస్తోంది. కేరళలో కొత్త వేరియంట్‌కూడా నమోదయింది. కేరళలో వెలుగుచూసిన ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ తొలిసారి అమెరికాలో గుర్తించగాప్రస్తుతం చైనాలో భారీగా కరోనా కేసులు నమోదుకావడానికి కారణం అయింది. అయితే మనదేశంలో మాత్రం తొలిసారి ఈ జెన్‌వన్ వేరియంట్‌ను గుర్తించారు. జెన్‌వన్ సబ్ వేరియంట్‌ను బిఎ2.86 వేరియంట్‌గా కూడా పిలుస్తారు. ఈ జెఎన్‌వన్ సబ్ వేరియంట్ మొదటిసారిగా సెప్టెంబరులో అమెరికాలో గుర్తించారు. ప్రస్తుతం ఈ కొత్త వేరియంట్ కేరళలో వెలుగులోకి రావడంతో దక్షిణాదిరాష్ట్రాల్లో తీవ్ర ఆందోళనగా ఉంది. కొవిడ్‌సబ్ వేరియంట్ జెఎన్‌వన్‌ను ఈనెల 8వ తేదీ కేరళలో గుర్తించారు. 79 ఏళ్ల మహిళలో లక్షణాలు కనిపించడంతో ఆమె శాంపిళ్లుతీసి ల్యాబ్‌కు పంపించి పరీక్షించగా కొత్తవేరియంట్ బయటపడింది. ఈవేరియంట్ వేగంగా వ్యాప్తిచెందడంతో పాటు మనుషుల రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావంచూపిస్తున్నదని వైద్యులు తెలిపారు. గతంలో సింగపూర్‌లో కూడా జెఎన్‌వన్ వేరియంట్ కేసును గుర్తించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లాకు చెందిన ఒక వ్యక్తిలో కూడా ఈవేరియంట్ బయటపడింది. తర్వాత దేశంలో ఎక్కడా వెలుగులోకి రాలేదు. తాజాగా కేరళలో వెలుగుచూడటంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ వెంటనే అప్రమత్తం అయింది. కొవిడ్ వేరియంట్ బిఎ.2.86కు ఉపవేరియంట్‌గా జెఎన్‌వన్‌ను చెపుతున్నారు. ఇప్పటివరకూ ఆసుపత్రిలో చేరడంకానీ, తీవ్రమైన అనారోగ్యానికి గురికావడం కానీ కేసులురాలేదని ఇన్సాకాగ్‌ఛీఫ్ ఎన్‌కె అరోరా తెలిపారు. ఇదిలా ఉంటే ఏడునెలల తర్వాత భారత్‌లో కొవిడ్‌కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు దేశాల్లో ఈ జెఎన్‌వన్ కూడా విస్తృతం అవుతోంది.

# అంగన్‌వాడీ కేంద్రాలను రాజకీయ అడ్డాలుగా మార్చిన ప్రభుత్వం

### సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా భావించి సంక్షేమ పథకాల రద్దు దుర్మార్గం
### అంగన్‌వాడీలపై మంత్రుల వ్యాఖ్యలు సిగ్గుచేటు
### మీడియా సమావేశంలో తెలుగుమహిళ నాయకురాలు పొదిలి లలిత ఆరోపణ




**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలను వైకాపా ప్రభుత్వం రాజకీయ అడ్డాలుగా మార్చివేసిందని తెలుగు మహిళ నాయకురాలు పొదిలి లలిత ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు 18,301 అంగన్‌వాడీ కేంద్రాలను నూతనంగా నిర్మించి 40లక్షల మందికి లబ్ధిచేకూర్చితే జగన్‌రెడ్డి అంగన్‌వాడీలను నయవంచన చేశారని ఆమె దుయ్యబట్టారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో లలిత మీడియాతో మాట్లాడారు. 'నాడు-నేడు' పేరుతో అంగన్‌వాడీలకు రంగులు వేయటం తప్ప జగన్‌రెడ్డి చేసింది ఏమీలేదన్నారు.. జగన్‌రెడ్డి తన విలాసాలకు ఖర్చుచేస్తారుకానీ, అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు తీర్చలేదన్నారు. వైకాపా ప్రభుత్వంలోని మంత్రులకు అంగన్‌వాడీలపై ఎందుకింత కక్ష? అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రం తెలంగాణ కంటే ఎక్కువ న్యాయంచేస్తానని జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో 2018లో రూ.4,500 ఉన్న అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.10,500, సహాయకులకు రూ.2,950 ఉన్న జీతాన్ని రూ.6 వేలకు పెంచారన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో జగన్‌రెడ్డి ఏం చేశారని నిలదీశారు.. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా భావించి సంక్షేమ పథకాలు రద్దుచేస్తారా? అని నిలదీశారు.. జగన్‌రెడ్డి వీరికి పెంచిన రూ.వెయ్యితో రూ.11వేల జీతం అంగన్‌వాడీలకు నెల మొత్తం సరిపోతుందా? అని ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర ధరలతో చాలీచాలని జీతాలతో ఎలా బతకాలని అన్నారు. అంగన్‌వాడీలు ఒళ్లుబలిసి ధర్నాలు, సమ్మెలు చేస్తున్నారని మంత్రులు మాట్లాడటం దుర్మార్గం అని అన్నారు.. సిఎంగా మంత్రులను కట్టడి చేయాల్సిన బాధ్యత జగన్‌రెడ్డిపై లేదా? అని ప్రశ్నించారు. ఇదేనా మహిళలకు జగన్‌రెడ్డి ఇస్తున్న గౌరవం అని అన్నారు. ప్రభుత్వంలోని మహిళామంత్రులు ఎక్కడికి పోయారని, కనీసం స్పందించటం లేదన్నారు.

**నాసిరకం పౌష్టికాహారం:** అంగన్‌వాడీల్లో ఇస్తున్న నాశిరకం పౌష్టికాహారం తిని పలువురు ఆసుపత్రి పాలవుతున్నా జగన్‌రెడ్డికి పట్టటం లేదన్నారు.. ఈ నాశిరకం ఆహారం తింటే, బాలింతలు,పిల్లలు ఏమవుతారో ఒక్కసారైనా సిఎం ఆలోచించాల న్నారు. పసిబిడ్డల ఆరోగ్యాలతో ఆటలాడొద్దని హెచ్చరిస్తున్నామన్నారు. వలంటీర్లతో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టించటం నీచమైన చర్యగా పేర్కొన్నారు. తమ సమస్యలపై నిరసన తెలిపే హక్కుల అంగన్‌వాడీలకు లేదా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీలకు మద్దతు తెలిపేందుకు ప్రజలను కూడ రానీయటం లేదన్నారు. రక్షణే లేనిచోట జగనన్న సురక్ష అంటూ కార్యక్రమాలు చేస్తునానంనరని, జగనన్న సురక్షలో ఆశాలు మృతిచెందితే కూడా ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. సుప్రీంకోర్టు మంజూరుచేసిన గ్రాట్యూటీకి కూడ ఈరాష్ట్రంలో దిక్కులేదన్నారు. యాప్‌లపేరుతో పనిభారం పెంచారని, అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తుందా? నియంత పాలన నడుస్తుందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఒంగోలులో హనుమాయమ్మను వైకాపా నాయకుడు ట్రాక్టర్‌తో తొక్కించి చంపేస్తే, ఆ కుటుంబానికి ఇంతవరకు న్యాయం చేయలేదన్నారు. అంగన్‌వాడీలకు టిడిపి అండగా నిలస్తుందన్నారు.

## రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదు

### జగన్ పాలనకంటే బ్రిటీష్ పాలనే నయమని ప్రజల భావన
### రానున్న 3నెలలైనా ఉద్యోగులకు ఒకటినే జీతాలు వచ్చేనా?
### మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు వ్యాఖ్యలు



**అమరావతి, డిసెంబర్17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోఉద్యోగులు, రైతులు,కార్మికులు ఏ వర్గం సంతోషంగా లేదని జగన్‌రెడ్డి పాలన కంటే బ్రిటీషువారి పాలనే నయమని ప్రజలు భావిస్తున్నారని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో అశోక్‌బాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 13,42,00 మంది ఉద్యోగులున్నారని, ఇందులో 6లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులు అని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగుల పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. మిగిలిన వారి పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. జగన్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఉద్యోగులకు 1వ తారీఖున జీతాలు వచ్చే పరిస్థితి లేదని, పిఆర్సీ ఎరియర్స్‌కు దిక్కులేదన్నారు. సిఎం తన స్వార్థప్రయోజనాల కోసం టీచర్లను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని చూశారని, జగన్‌రెడ్డికి తన ఇంటిలోని తన తల్లి, చెల్లి కూడ ఓటు వేయరని అన్నారు. అంగన్‌వాడీలకు 2016,2018 లో తెలుగుదేశం ప్రభుత్వం రెండు పర్యాయాలు జీతాలు పెంచిందని, జగన్‌రెడ్డి ఎన్నికల మూడు నెలల్లోనైనా ఉద్యోగులకు 1వ తారీఖునే జీతాలు ఇవ్వగలరా? అని అశోక్‌బాబు ప్రశ్నించారు.

## రైతుల త్యాగం వృధా కాదు

### 3నెలల్లో తప్పులన్నీ సరిచేస్తా: చంద్రబాబు ట్వీట్



**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను రాజధానిలేని రాష్ట్రంగా మార్చేందుకు భవిష్యత్ నగరమైన అమరావతిని వదిలిపెట్టి 4సంవత్సరాలు అయ్యిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన ట్వీట్ చేశారు. అసూయతో, నిండిన వ్యక్తి జగన్ తీసుకున్న విధ్వంసకర నిర్ణయాల వల్ల భూములు వదులుకున్న వేలాది మంది రైతులు ఇపుడు రోడ్లమీదకు వస్తున్నారు. 3నెలల్లో తప్పులన్నీ సరిచేస్తామని, రైతుల త్యాగం వృధా కాదని చంద్రబాబు పోస్ట్‌చేశారు. చంద్రబాబు పోస్ట్‌చేసిన ఈ ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

## మత్స్యకారులకు అడుగడుగునా అన్యాయం



### వారికిచ్చే అరకొరసాయానికి సవాలక్ష కొర్రీలు
### అమ్మఒడి తీసుకుంటే మత్స్యకార భృతికి అనర్హత వేటు
### రేపల్లె టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ధ్వజం

**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్యకారులకు జగన్‌రెడ్డి అడుగడుగునా అన్యాయం చేస్తున్నారని, వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 ఫిషింగ్ హార్బర్లు, 4 జెట్టీలు కడతామన్నారని, కానీ ఇప్పటివరకు ఒక్కటి కూడా ఎందుకు నిర్మించలేదని రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నిలదీశారు. వందలబోట్లు, వేలాది మంది మత్స్యకారులు ఉన్న జిల్లాలో మినీ హార్బర్ నిర్మాణం జరపటం లేదని ఆయన విమర్శించారు. కానీ రుషికొండలో రూ.500 కోట్లతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకుంటున్నారని అనగాని దుయ్యబట్టారు.. జగన్‌రెడ్డి తన సలహాదారుల కోసం చేసే ఖర్చులో సగం కూడ మత్స్యకారుల కోసం ఖర్చుచేయటం లేదని అన్నారు.. రాష్ట్రంలోమత్స్యకారులు ఉన్నారని విషయం కూడ జగన్ మర్చిపోయారన్నారు. మత్స్యకార భరోసా (రూ10వేలు) నగదు తీసుకునేవారు వృద్ధాప్యం పింఛన్‌కు అర్హులు కారని చెప్పి వారి పింఛన్‌ను రద్దుచేస్తున్నారని విమర్శించారు. మత్స్యకారులకు ఇచ్చే అరకొర సాయానికి కూడ జగన్‌ప్రభుత్వం సవాలక్ష కొర్రీలు పెడుతోందన్నారు. ఆమ్మఒడి తీసుకుంటే మత్స్యకార భృతి ఇవ్వబోమని, ఇతర పథకాలు పొందితే అర్హులు కారని, చెబుతూ కడలిపుత్రుల కడుపు కొడుతోందన్నారు. ఒక కటుంబంలో నలుగురు చేపల వేటకు వెళితే, వారిలో ఒకరికే మత్స్యకార భృతి ఇవ్వటం అన్యాయమన్నారు. ఇదీకాక, మైదాన ప్రాంత మత్స్యకారుల పొట్టకొడుతున్న జీఓఆర్‌సి నెంబర్ 217ను ప్రభుత్వం తీసుకొచ్చి మత్స్యకారులను వృత్తినుంచి దూరం చేసే కుట్ర చేస్తోందని ఆరోపిం చారు. మినీహార్బర్ నిర్మాణం జగన్ హయాంలో కాగితాలకే పరిమితమైందని, ప్రాణాలకు తెగించి, సముద్రంపై చేపలవేట సాగించేవారికి జెట్టీ చేపల వేట ఆధారంగా జీవిస్తున్న మత్స్యకారులను సముద్రానికి దూరం చేస్తారా? అని అన్నారు. ఉవ్వెత్తున ఎగిసిపడే అలల్ని సునాయాసంగా ఎదుర్కొనే మత్స్యకారులు.. వైకాపా ప్రభుత్వ అకృత్యాలకు బలవుతున్నారని పేర్కొన్నారు. 'ఫిష్ ఆంధ్ర' అవుట్‌లెట్ షాపులు తెచ్చి మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతీశారన్నారు. మత్స్యకారులకు జగన్‌రెడ్డి చేసిన మోసానికి తగిన గుణపాఠం చెప్పేందుకు వారంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అనగాని పేర్కొన్నారు.

## వైఎస్సార్సీ పాలనలో మైనార్టీలపై దాడులు

### నోరుమెదపని మైనార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు
### రాష్ట్ర టిడిపి మైనార్టీసెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ విమర్శ



చికిత్సపొందుతున్న నౌషాద్‌ను పరామర్శించిన మౌలానా ముసాక్ అహ్మద్, మొహమ్మద్ నసీర్ తదితరులు

**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక రీచ్‌ను ఇప్పిస్తాననిచెప్పి బాపట్ల ఎంపి నందిగం సురేష్ అనుచరుడు సన్నీ రూ.25లక్షలు డబ్బు తీసుకుని మోసం చేశారని పేర్కొంటూ ఆత్మహత్యాయత్నంకు పాల్పడి చికిత్స పొందుతున్న నౌషాద్‌ను ఆదివారం టిడిపి నేతలు పరామర్శించారు. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెట్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మౌలానా ముస్తక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. వక్ఫ్ బోర్డు భూములను దోచుకుంటున్నారని ప్రశ్నించే మైనార్టీల గొంతు నొక్కే కార్యక్రమాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్నా వైకాపా మంత్రివర్గంలోని మైనార్టీ మంత్రులుగానీ, ఎమ్మెల్యేలుగానీ మాట్లాడకపోవటం సిగ్గుచేటని పేర్కొన్నారు. నౌషాద్ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, నౌషాద్ ఆత్మహత్యాయత్నంకు పాల్పడి మూడు రోజులు అవుతున్నా ఇప్పటివరకు స్థానిక వైకాపా నాయకులుగానీ, అధికారులు గానీ, పోలీసులుగానీ ఎలాంటి దృష్టి సారించకపోవటం హేయమని అన్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక వైకాపా ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా స్పందించటం లేదని దుయ్యబట్టారు. నౌషాద్ కుటుంబానికి టిడిపి అండగా ఉండి వారికి ఆ డబ్బు తిరిగి వచ్చేదాకా టిడిపి మైనార్టీ సెల్ తరపున పోరాటం చేస్తామని తెలిపారు. పార్టీ నాయకులు అబ్దుల్ గని, లాల్ వజీర్, హాఫీజ్, అబ్దుల్, జమీర్, సలీం, ఫరూక్, ఖాసీంవలి, ఉస్మాన్, ఖలీల్ తదితరులున్నారు.

## కృష్ణాజిల్లా తాళ్ళపాలెం బీచ్‌లో విషాదం: ట్రిబుల్‌ఐటి విద్యార్థి మృతి



తాళ్ళపాలెం బీచ్,ఇన్‌సెట్ మృతుడు అఖిల్

**విజయవాడ,డిసెంబర్17, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా మచిలీపట్టణం శివారు తాళ్ళపాలెం బీచ్లో ఆదివారం విషాద ఛాయలు అలుముకున్నాయి. సముద్రపు అలల్లో కొట్టుకుని పోయి నూజివీడు ట్రిపుల్ ఐటీ చదువుతున్న ఒక విద్యార్థి మృతి చెందాడు. అతనితో పాటు అలల్లో చిక్కుకున్న మరో నలుగురు విద్యార్థులను మెరైన్ పోలీసు సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు తీసుకుని వచ్చారు. శెలవు రోజు కావడంతో నూజివీడు ట్రిపుల్ ఐటీలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఉదయాన్నే సరదాగా మచిలీ పట్టణం వెళ్ళారు. తాళ్ళపాలెం బీచ్ దగ్గర సముద్రంలో స్నానం చెయ్యటానికి వెళ్ళారు. సముద్రంలో నవ్వుతూ దిగిన విద్యార్థులను అలలు పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో వాటిలో చిక్కుకు పోయారు. ఈత కొట్టే అవకాశం లేకుండానే అలల తాకిడికి గురయ్యారు. వారు అలల్లో కొట్టుకుని పోతుండటంతో పోలీసు సిబ్బంది అప్రమత్త మయ్యారు. ఇద్దరు విద్యార్థులను రక్షించారు. మరో ఇద్దరు విద్యార్థులు చాకచక్యంగా బయటపడ్డారు. వారికి మెరన్ పోలీసులు సహకారం అందించారు. అయితే అయిదుగురిలో అఖిల్ అనే విద్యార్థి లోతుకు కొట్టుకుని పోయాడు. అతన్ని రక్షించేందుకు మెరైన్ పోలీసులు విఫలయత్నం చేసారు. తీవ్ర గాలింపు అనంతరం అఖిల్ మృతదేహన్ని వారు గుర్తించి. వెలికి తీసుకుని వచ్చారు. ఈ ఘటన విషయం తెలుసుకుని అక్కడి చేరుకున్న అఖిల్ తల్లి, కుటుంబ సభ్యులు తీవ్రమైన శోకానికి గురయ్యారు.

## 9మంది సామాన్య బిసిలను రాజ్యసభకు పంపిన చరిత్ర టిడిపిది

### సీట్లు అమ్ముకున్న సంస్కృతి వైఎస్సార్సీదే, అబద్ధాలతో ఎంతోకాలం రాజకీయం చేయలేరు
### మంత్రి కారుమూరి విమర్శపై టిడిపి నేత కిమిడి కళావెంకట్రావు ప్రతిస్పందన



**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రచరిత్రలో 9 మంది సామాన్య బీసీలను రాజ్యసభకు పంపిన ఘనత టిడిపికే దక్కిందని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత కిమిడి కళా వెంకట్రావు పేర్కొన్నారు. తాజాగా ఆయన మంత్రి 'కారుమూరి' విమర్శపై స్పందించారు. టిడిపి ఒక్క బిసికి కూడా రాజ్యసభ సీటు ఇవ్వలేదని మంత్రి కారుమూరి మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. ఈమేరకు కళావెంకట్రావు ఆదివారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. టిడిపి హయాంలో రుమాళ్ల రామ చంద్రయ్య, గుండు సుధారాణి, అల్లాడి రాజ్‌కుమార్, దేవేందర్‌గౌడ్, పొ.లక్ష్మన్న, జయప్రద, టి. రామచంద్రయ్య, కెంటూరి రామ్మోహనరావు, కళా వెంకట్రావు, వంటి 9 మంది సామాన్య బిసిలకు రాజ్యసభ సీట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. అబద్ధాలతో ఎంతోకాలం రాజకీయాలు చేయలేరని, టిడిపి సామాన్య బీసీలను రాజ్యసభకు పంపితే, వైకాపా వందల కోట్లు తీసుకుని కార్పొరేట్లకు, పక్కరాష్ట్రాల వారికి అమ్ముకున్నారని ఆరోపించారు. గుజరాత్, ఇతర రాష్ట్రాల వారికి రాజ్యసభ సీట్లు అమ్ముకుంది వైకాపా కాదా? అని ప్రశ్నించారు.. తండ్రిని హత్య చేశారని అప్పట్లో చెప్పి రిలయెన్స్ వారికే రాజ్యసభ సీటు అమ్ముకున్న చరిత్ర వైకాపా అధినేత జగన్‌ది అని అన్నారు.

## రాష్ట్రంలో నేటి నుంచి సింహాద్రి సహా పలు రైళ్ల రద్దు: మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రత పనుల కారణంగా సింహాద్రి ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు మరి కొన్ని రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే మరికొన్ని రైళ్లను దారి మళ్లించినడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం.

**రద్దు చేసిన రైళ్లు:** మచిలీపట్నం నుంచి విశాఖ పట్నం వెళ్లే నెంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18 నుంచి డిసెంబర్ 31 వరకు అలాగే విశాఖ పట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 19 నుంచి జనవరి1 వరకు రద్దుచేశారు. విశాఖపట్నం-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 22702/01 ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులను ఈ నెల 18, 19, 20, 22, 23, 25, 26, 27, 29, 30 తేదీల్లో ఇరువైపులా రద్దు చేశారు. గుంటూరు నుంచి విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18 నుంచి 31 వరకు, విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 19 నుంచి జనవరి 21 వరకు రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు :** ఈ నెల 18, 25 తేదీల్లో ఎర్నాకులం నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 22643 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20, 22, 27,29 తేదీల్లో బెంగుళూరు నుంచి గౌహతికు బయల్దేరే నెంబర్ 12509 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18, 20, 22, 23, 25, 27, 29, 30 తేదీల్లో ముంబై నుంచి భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్ 11019 కొణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా మళ్లించారు. ఈ నెల 18 నుంచి 31 వరకు ధాన్ బాద్ నుంచి అల్లిప్పీకు బయల్దేరే నెంబర్ 13351 బొకారోస్టీల్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 21, 28 తేదీల్లో టాటానగర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 18111 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20, 27 తేదీల్లో జసిధి నుంచి తాంబరంకు బయల్దేరే నెంబర్ 12376 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 25 తేదీల్లో హాతియ నుంచి ఎర్నాకులంకు బయల్దేరే నెంబర్ 22837 ఎసి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 30 తేదీల్లో హాతియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 18637 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 19, 24, 26, 31 తేదీల్లో హాతియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 12835 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22, 29 తేదీల్లో టాటానగర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 12889 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నిడదవోలు, భీమవరం టౌన్,గుడివాడ, విజయవాడలో మీదుగా మళ్లించారు. ఆగ్నేయ రైల్వే, చక్రధర్ పూర్ డివిజన్ పరిధిలోని జరోలీ-జైనగర్‌ల మధ్య పూర్తి అయిన డబ్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే ప్రీ-ఎన్ఐ, నాన్ ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్నందున, ఈ నెల 18, 25 తేదీల్లో టాటా నగర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20815 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24న విశాఖపట్నం నుంచి టాటా నగర్‌కు బయల్దేరే నెంబర్ 20816 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను కటక్, డెన్కనాల్, అంగూల్, సాంభల్ పూర్ సిటీ, జర్సుగూడల మీదుగా మళ్లించామన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ధనుర్మాస సేవలు

### పురవీధుల్లో గౌరమ్మ దర్శనం



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఆదివారం ధనుర్మాసం సందర్భంగా అమ్మవారు గొబ్బెమ్మగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. గొబ్బెమ్మ పట్టణంలో గ్రామోత్సవం రావటంతో ఇంటింటా నాలుగుమాడా వీధుల్లో అమ్మవారికి హారతులందించి మొక్కులు తీర్చుకున్నారు. అలంకార మండపంలో అమ్మవారిని అలంకార గురుకుల్స్ రాజేష్, సూరిలు ముస్తాబు చేయగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ ఇఒ కె.యస్ రామారావులు హారతులిచ్చి ఉత్సవానికి సమాయత్తం చేసారు. ఆలయ ఆవరణలో వారిద్దరు అమ్మవారి అంబారిని మోసారు. ఉత్సవంతోపాటు ఆలయానికి చెందిన ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.

**ముక్కంటీశుని దర్శన వేళలివే :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఒ కె.యస్ రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రథమ కాలభికేం, (సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికేం, (సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం, 10.30గంటలకు ఉచ్చికాల అభికేం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభికేం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30గంటలకు పళ్ళియార, శుక్ర,శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలని వివరించారు.

# తిరుమల సమాచారం



## తిరుప్పావై ప్రవచనంతో గోవిందుని మేల్కొలుపు

### ధనుర్మాసంలో తిరుప్పావై పారాయణం ఆరంభం

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు, ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి తెల్లవారుజామున నిర్వహించే సుప్రభాతసేవ స్థానంలో గోదాదేవి తిరుప్పావై ప్రవచనాలు పారాయణం మొదలైంది. ధనుర్మాసంలో నెలరోజులపాటు తిరుప్పావై పారాయణంతో వెంకన్నను ఆలయ అర్చకులు మేల్కొలుపుతారు. ఆదివారం తెల్లవారుజామున 12.34గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభమయ్యాయి. 12మంది ఆళ్వారులలో ఆండాళ్(గోదాదేవి)రచించిన 30పాశురాలను కలిపి ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావైగా పారాయణం చేస్తారు. రోజుకు ఒకటి లెక్కన అర్చకులు 30రోజులు నివేదిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలోని సన్నిధిలో భోగశ్రీనివాస మూర్తికి బదులు శ్రీకృష్ణస్వామికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

**పెద్దజీయర్‌మఠం,ఆస్థానమండపంలో పారాయణం:** ధనుర్మాసం సందర్భంగా తిరుమలలో ప్రతిరోజూ ఉదయం ఆలయానికి ఎదురుగా ఉన్న పెద్దజీయర్‌మఠంలో, ఆస్థానమండపంలో తిరుప్పావై పారాయణాలు చేస్తారు. ఉదయం 7గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పారాయణం ప్రారంభమైంది. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొని గోదాదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల ఆలయ పరిచారక కెఇ లక్ష్మీనరసింహన్ తిరుప్పావై ప్రవచనం చేశారు. తొలిరోజు రెండు పాశురాలను పారాయణం చేశారు. జనవరి 14వతేదీ వరకు తిరుప్పావై పాశురాలు పారాయణంచేస్తారు. తిరుమల ఆస్థానమండపంలో హైదరాబాద్‌కు చెం దిన వేదాంత విద్వాంసుడు డాక్టర్ గోవర్ధనం స్వామినాధాచార్యులు ఉదయం 8గంటల నుండి 9గంటల వరకు తిరుప్పావై పారాయణం చేశారు.

## నేడు తిరుమలకు రాష్ట్రగవర్నర్ జస్టిస్ నజీర్

### రేపు ఉదయం గోవిందుని దర్శనం



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో జరిగే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తిరుపతికి విచ్చే స్తున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకుని రాత్రికి ఇక్కడే బసచేస్తారు. మంగళవారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకోనున్నారు. అనంతరం తిరుపతికి చేరుకుని రైల్లో విజయవాడకు తిరుగుప్రయాణమవుతారు. రెండురోజుల గవర్నర్ పర్యటన విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుమల ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థులకు భగవద్గీత కంఠస్థం పోటీలు



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గీతా జయంతి పురస్కరించుకుని తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఆదివారం భగవద్గీత కంఠస్థం పోటీలు జరిగాయి. 700శ్లోకాలు కంఠస్థం వచ్చిన తిరుపతి జిల్లాకు చెందినవారిలో 18 సంవత్సరాల పైబడిన కేటగిరిలో 10 మంది, 18 సంవత్సరాల లోపుకేటగిరి లో 10మంది, 6,7తరగతుల విద్యార్థులు 89 మంది, 8,9 చదువుతున్న విద్యార్థులు 47మంది పాల్గొ న్నారు. పోటీల నిర్వహణలో 12మంది న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి సోమయాజులు పర్యవేక్షణలో నిర్వహించగా, విజేతలకు 23వతేదీ గీతాజయంతిన బహుమతి ప్రదానం చేయనున్నారు.

## 23న భగవద్గీత,విష్ణుసహస్రనామ అఖండపారాయణం



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం వైకుంఠ ఏకాదశి పర్వదినం,గీతాజయంతి పురస్కరించుకుని 23వతేదీ శనివారం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై సంపూర్ణ భగవద్గీత అఖండ పారాయణం, విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించనున్నారు. ఆ రోజు మధ్యాహ్నం 12గంటల నుండి భగవద్గీతలోని 18 అధ్యాయాల్లో 700 శ్లోకాలు నిరంతరాయంగా పారాయణం చేస్తారు. సాయంత్రం 6గంటల నుండి విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహిస్తారు. అఖండపారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఉన్నత వేద అధ్యాయన సంస్థ వేదపారాయణదారులు, పండితులు పాల్గొంటారు.

## జీతాల కోసం రగడ!

### అఖిలాండం వద్ద బైఠాయించిన కాంట్రాక్టు కార్మికులు, గుత్తేదారు తీరుపై నిరసన



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలను స్వచ్ఛ-పరిశుభ్ర తిరుమలగా ఉంచడంలో అలుపెరగకుండా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు జీతాల కోసం రగడ చేశారు. ఏకంగా ఆదివారం ఉదయం శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద బైఠాయించి తమ నిరసన తెలిపారు. ఒక్కసారిగా యాభైమందిపైగా కాంట్రాక్టు పారిశుధ్యకార్మికులు ఆందోళన చేయడంతో టిటిడి విజిలెన్స్,ఆరోగ్యవిభాగం అధికారులు పరుగులు తీసి అక్కడకు చేరుకున్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచడంలో కాంట్రాక్టు పారిశుధ్యకార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గతంలో సులభ్ ఏజెన్సీ ద్వారా ఈ కార్మికులు కాంట్రాక్టు విధానంలో పనిచేసేవారు. ఆ సంస్థ కాంట్రాక్టును టిటిడి రద్దుచేయడంతో కాంట్రాక్టును ముగ్గురు గుత్తేదారులకు తిరుమల తిరుపతి దేవస్థానం అప్పగించింది. ఈ ఏజెన్సీల్లో ఒకటైన గురూజీ కాంట్రాక్టు ఏజెన్సీ క్రింద పనిచేస్తున్న కార్మికులు తిరుమలకొండపై అనేక ప్రాంతాల్లో రోడ్లను ఊడ్చడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం,చెత్తను తొలగించడం వంటి పనులు చేస్తున్నారు. ఈ ఏజెన్సీ క్రింద పనిచేస్తున్న వందలాదిమంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు గత నాలుగునెలలుగా వేతనాలు ఇవ్వకుండా సంబంధిత గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో కుటుంబం పోషించుకోలేకుండా అప్పులు చేసి కష్టాలు పడుతున్నామని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు జీతాలు ఇప్పించాలని ఆదివారం ఉదయం రగడ చేశారు. ఈ సంఘటనతో అక్కడే ఉన్న భక్తులు కూడా ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. సమాచారం అందుకున్న టిటిడి ఆరోగ్యవిభాగం అధికారిణి డాక్టర్ శ్రీదేవి, టిటిడి విఎస్ఒ నందకిశోర్, ఏవిఎస్ఒ సాయిగిరిధర్ అక్కడకు చేరుకుని కాంట్రాక్టు కార్మికులతో చర్చలు జరిపారు. కాంట్రాక్టర్‌ను పిలిపించి జీతాలు చెల్లించేలా చూస్తామని, విధులకు హాజరుకావాలని సూచించారు. ఆరోగ్యఅధికారిణి హామీతో కాంట్రాక్టు కార్మికులు విధుల్లోకి వెళ్ళారు.

## 21న టిడిపి జాతీయ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలు

**అమరావతి, డిసెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఈనెల21న సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్టు టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు ఆదివారం తెలిపారు. అదేరోజు ఉదయం గుణదల మేరీమాత చర్చిలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రార్థనల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు పార్టీ జాతీయ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకల్లో చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, పాస్టర్లు, బిషప్‌లు, క్రైస్తవ సోదరులు పాల్గొంటారని వెల్లడించారు.




ఆదివారం వారణాసిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# యువతకు చేయూత

>> నిబంధనల నుండి మినహాయింపును ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పారిశ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో,అదే దిశలో కార్మికుల సంక్షేమం,భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎంఎస్ఎంఈలను ఆదుకోవడంతో నిరుద్యోగం పెరుగుతుందన్నారు.అందుకే మనం వాటికి అండగా నిలవాలన్నారు.ఎంఎస్ఎంఈలకు రూ.1,110కోట్లు రీస్టార్ట్ ప్యాకేజీ ఇచ్చామన్నారు.రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని.ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రియల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రియల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించాయమన్నారు.. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు.కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు.వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు.కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కూడా నిబంధనలు అమలు చేయాల్సివుందన్నారు.ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్ష సమావేశ అనంతరం పురోగతి నివేదికలు రూపంలో ఉండాలన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.పరిశ్రమల్లో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు.ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా సేఫ్టీ పాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు.



ఆదివారం కన్యాకుమారిలో భారీ వర్షాలకు రోడ్లన్నీ నదులుగా కనిపిస్తున్న దృశ్యం

# అన్ని సీట్లలో వైఎస్సార్సీపీ గెలుపు

>> ఇలో సీఎం జగన్ చూపించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సీఎం జగన్ ఎంతో చొరవతో ఉర్దూను రాష్ట్రంలో రెండవ అధికార భాషగా చేసామన్నారు.హజ్‌యాత్రికులకు విజయవాడ నుంచి విమాన సౌకర్యం కల్పించామన్నారు. మైనార్టీ,మేజార్టీ వర్గాల సమన్వయంతో ముందుకు వెళ్తున్న ప్రభుత్వం వైఎస్ రాజశేఖరరెడ్డి,జగన్ లక్ష్యం అన్నారు.56 నెలల కింద రాష్ట్రంలో ప్రభుత్వ విధానంలో ఎన్నడులేని రీతిలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళలకు,అగ్రవర్ణ పేదలను నా అంటూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నారు.ప్రతి అక్కచెల్లెమ్మ 2.40లక్షల కోట్లు డిబీటీ ద్వారా అందించామన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ నందిగామలో కన్పిస్తున్న అభివృద్ది చూస్తే స్థానిక ఎంఎల్‌ఏ డాక్టర్ జగన్ పనితీరు అర్థమవుతుందన్నారు.మూడు దశాబ్దాల్లో ఇంతటి అభివృద్ది ఎప్పుడు జరుగలేదన్నారు. మంత్రి మెరుగ నాగార్జున మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీకి ఓటేసిన ప్రజల వల్లే సామాజిక సాధికారత సాధ్యమైందన్నారు.సామాజిక న్యాయం అంటే ఏంటో తెలిపిందన్నారు.అవినీతి రహితంగా,పారదర్శకంగా,సమర్థంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్ అందరికి ఆదర్శనీయులన్నారు. మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు,విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారు.సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక స్వావలంబన దిశలో నడిపిస్తున్నారన్నారు.చంద్రబాబు రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక పోతున్నాడన్నారు. జగనన్న పాలనలో ఈ వర్గాల వారికి ఇంతటా మంచి జరిగిందన్నారు. రాష్ట్రంలో 12శాతం ఉన్న పేదరికం దాదాపు సగం 6శాతానికి ఈ నాలున్నర ఏళ్లలో తగ్గిందంటే అది సీఎం జగనన్న పాలన గొప్పతనమన్నారు. ఈ దేశంలో రాజ్యాధికారంలో అవకాశాలు కల్పించాలనే ఉద్యమాలు అట్టడుగు వర్గాలు చేసాయన్నారు.సీఎం జగన్ మాత్రం స్వచ్ఛందంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,మహిళలకు అధికారంలో భాగస్వామ్యాన్ని కల్పించారన్నారు. రాష్ట్రంలో 32 లక్షలమంది పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దన్నారు. చంద్రబాబు తాను అధికారంలో ఉండగా పేద కోసం ఒక్క సెంటు స్థలమైనా ఇచ్చాడా ? అని ప్రశ్నించారు. ప్రజలు న్యాయం చేసే నాయకుడు జగన్ అన్నారు.ఏ రాష్ట్ర చరిత్రలో లేని విధంగా రూ.2.30లక్షల కోట్లు పేదలకు నేరుగా అందించారన్నారు. 3600పైచిగా ప్రొసీజర్లతో ఆరోగ్యశ్రీని అమలు చేస్తూ,రూ.వేల కోట్లును వ్యయం చేస్తూ పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారు.ఈ పథకం కింద సీఎం జగన్ రూ.25లక్షల వరకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారన్నారు..ఇప్పుడు ఎంత ప్రచారంచేసినా జబ్బు వచ్చినా జగనన్న నయం చేయిస్తాడన్న నమ్మకం ప్రజల్లో వచ్చిందన్నారు. వృద్దులకు వచ్చే జనవరి నుంచి రూ.3వేల పెన్షన్‌ను జగన్ అందిస్తున్నారు. నాడు,నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు.జనం మంచి కోసం జగన్ వైపు నిలిచివున్నారన్నారు.చంద్రబాబు ఎన్నడు పేదల గురించి ఆలోచించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,ఎంపీలు నందిగం సురేష్,ఎంఎల్‌ఏలు కైలే అనిల్‌కుమార్,కొలుసు పార్థసారధి,వెల్లంపల్లి శ్రీనివాస్,జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక,ఎంఎల్‌సీ మర్రిరాజశేఖర్.ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్ భేటీ

>>ఏపీలో టీడీపీ, జనసేన వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. 2014 ఎన్నికలకు ముందు పవన్ ఇంటికి చంద్రబాబు వెళ్లారు. దాదాపు పదేళ్ల తర్వాత మరోసారి ఆయన నివాసానికి వెళ్లి భేటీ అయ్యారు. టీడీపీ మహానాడులో సూపర్‌సిక్స్ పేరుతో ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు జనసేన పార్టీ మరి కొన్ని అంశాలు జోడించాలని ఇప్పటికే సూచించింది. మొత్తం 10 అంశాలతో రెండు పార్టీలు ఉమ్మడి కార్యాచరణతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లనున్నాయి. యువత, మహిళలు, రైతులు, ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన అంశాల్ని జనసేన సూచించినట్లు సమాచారం. రెండు పార్టీల పొత్తు నేపథ్యంలో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో ఇప్పటికే టీడీపీ చేపట్టిన కార్యక్రమం పేరులోనూ మార్పులు చేయనున్నట్లు సమాచారం. టీడీపీ అధినేత చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ల ఫోటోలు ముద్రించిన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చిలో ఏపీ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో సీట్ల సర్దుబాటుపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని సమాచారం. ఇదిలా ఉండగా వచ్చే ఎన్నికల్లో బీజెపితో కలిసి వెళ్లాలా? వద్దా? అనే అంశంపై ప్రత్యేకంగా చర్చించినట్లు సమాచారం.

# అప్పులకుప్పలా తెలంగాణ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. రాష్ట్రం ఏర్పడిన 2014 నుండి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం వరకూ ఆ సమయంలో ప్రధానంగా తెచ్చిన అప్పులు, వాటి వినియోగం అయిన తీరు తెన్నులు, రాష్ట్ర ఆదాయం, వ్యయానికి సంబంధించిన లెక్కలపైనే దృష్టిసారించింది. ఈ నెల 20 నుండి తిరిగి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో దీన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో ప్రధానంగా ఈ నేపధ్యంలోనే ఆర్థిక శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన కసరత్తు చేస్తున్నారు. ఆర్థిక శాఖ అధికారవర్గ సమాచారం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అప్పు ప్రస్తుతం రూ.5 లక్షల కోట్ల మార్క్ దాటింది. 2014 జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ.75,577 కోట్లుగా ఉంది. 2022 మార్చి నాటికి రాష్ట్ర రుణ భారం రూ.4.56 లక్షల కోట్లకు చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు నాటికి అది రూ.5 లక్షల కోట్ల మార్కును దాటింది. గత ఏడాది మార్చి నాటికి ప్రభుత్వం తీసుకున్న బడ్జెట్ అప్పులు 3,21,611 కోట్ల వరకూ ఉన్నాయి. వీటితో పాటు ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు ఇచ్చిన గ్యారంటీల అప్పు మరో రూ.1,35,283 కోట్లు. వెరసి రూ.4,56,894 కోట్లకు పెరిగింది. ఇక 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం మరో రూ.32,119 కోట్ల అప్పు తెచ్చింది. ఆ ఏడాది కార్పొరేషన్ల కోసం ఎటువంటి గ్యారంటీలూ ఇవ్వ లేదు. కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల నేపథ్యంలో రాష్ట్ర సర్కార్ బడ్జెట్ అప్పులకే పరిమితం అయింది. దీంతో ఈ ఏడాది మార్చి నాటికి అప్పు రూ.4,79,013 కోట్లకు చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.38,234 కోట్ల అప్పుచేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో రూ.2,000 కోట్లు, మేలో రూ.4,000 కోట్లు, జూన్‌లో రూ.6,000 కోట్లు, జూలైలో రూ.5.000 కోట్లు, అగస్టులో రూ.5,000 కోట్లు, సెప్టెంబరు మొదటి వారంలో రూ.2,500 కోట్లు కలిపి అప్పటి వరకూ రూ.24,500 కోట్లు అప్పు తెచ్చింది. దీంతో 2014 నుండి గత ప్రభుత్వం చేసిన అప్పు రూ.5,03,513 కోట్లకు భారీగా పెరిగింది. ఈ అప్పులకు 8 నుండి 16 శాతం వరకూ వడ్డీలు చెల్లిస్తోంది. ప్రతీ నెలా ఈ లెక్కన అసలు కింద సుమారు 213 కోట్ల రూపాయలు, వడ్డీ కింద దాదాపు 1,750 కోట్ల రూపాయలను చెల్లిస్తోంది. కాగా రాష్ట్ర ఆదాయం బాగానే ఉన్నప్పటికీ ఇందులో ఎక్కువ మొత్తం అప్పులు, కిస్తీలు, వడ్డీలు, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, రెగ్యులర్‌గా ప్రతీ నెలా ఇవ్వాల్సిన ఆసరా పెన్షన్‌లకే సరిపోతోంది. రాష్ట్రానికి ప్రతీ నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం సుమారు రూ.11 వేల కోట్ల వరకూ వస్తోంది. ఇక అప్పులు కూడా కలిపి ఇప్పటి వరకూ గత ప్రభుత్వం సగటున రూ.3వేలకోట్లు నుండి రూ.4 వేల కోట్ల తీసుకొచ్చింది. మొత్తంగా నెల ఆదాయం దాదాపు రూ.15 వేల కోట్లు అయితే అందులో ఆసరాకు దాదాపు రూ.1,000 కోట్లు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ.4 వేల కోట్లు, అప్పుల కిస్తీలకు రూ.4 వేలకోట్లు, వాటి వడ్డీలకు రూ.1,800 కోట్లు విధిగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధంగా ప్రభుత్వానికి వస్తే ఆదాయం కన్నా ఖర్చులు అధికం కావడంతో ఆదాయ, వ్యయాల మధ్య తీవ్ర వ్యత్యాసం ఏర్పడుతోంది. ఒక్క అక్టోబరు నెల ఆదాయ, వ్యయాలను పరిశీలిస్తే పన్నుల ఆదాయం, రిజిస్ట్రేషన్లు, జీఎస్టీ, వాహనాలు తదితర రాష్ట్ర స్వంత పన్నుల ద్వారా రూ.10,691.20 కోట్లతో పాటు, గ్రాంట్లు, రుణాల రికవరీ, భూముల అమ్మకం ద్వారా వచ్చిన పన్నేతర ఆదాయం కలిపితే నెలకు రూ.12,570.71 కోట్లు వచ్చాయి. ఇదే సమయంలో వ్యయాన్ని పరిగణలోకి తీసుకుంటే దాదాపు రూ.14,613.29 కోట్లుగా ఉంది. ఈ లెక్కన నెలకు సుమారు రూ.2 వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. నెలలో 15 రోజుల పాటు వస్తున్న రెవెన్యూను వేతనాలకు సర్దుబాటు చేస్తున్నారు.

# సీటు పోయింది.. ట్వీట్ మిగిలింది

## మంత్రి 'అంబటి'పై అయ్యన్న సెటైరికల్ ట్వీట్

**అమరావతి, డిసెంబరు 17, ప్రభవార్త ప్రతినిధి:** రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రిపై టీడీపీ సీనియర్ నేత సిహెచ్ అయ్యన్నపాత్రుడు ఆదివారం రాత్రి పొద్దు పోయాక ట్వీట్ చేశారు. 'సిట్ పోయింది...ట్వీట్ మిగిలింది.. అయ్యయ్యో 'అంబటి' అంటూ పేర్కొన్నారు.. రాష్ట్రంలో ఇల్లులేని వారు ఎవరి ఇంటికి వెళ్లినా.. చివరకు అక్కడే స్థిరపడ తారు..' అంటూ అయ్యన్నపాత్రుడు చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:17/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 254688
2nd Prize Rs.7000/- 92005
3rd Prize Rs.3500/-
06087 14577 21006 28135 41840
57597 72843 78093 78619 90902
4th Prize Rs.200/-
1732 2277 2597 2686 4061 4764 5565
6538 6651 8296
5th Prize Rs.100/-
0308 1076 1679 2249 5279 7306 7368
7749 7762 9747
6th Prize Rs.50/-
0089 1785 3195 4800 5816 7541 9047
0234 1827 3278 4812 5909 7643 9154
0402 1859 3294 4814 5927 7957 9336
0612 1933 3463 4964 5928 7987 9399
0838 1953 3571 4988 5977 8086 9685
0864 2394 3626 5212 6068 8174 9715
0980 2397 3640 5224 6133 8175 9889
0981 2593 3759 5232 6447 8216 9897
0990 2598 3806 5423 6631 8239 9900
1033 2692 3871 5445 6681 8332 9938
1180 2810 4139 5469 6816 8384
1209 3012 4140 5585 7055 8482
1241 3077 4337 5611 7302 8528
1417 3140 4512 5649 7394 8559
1630 3190 4611 5672 7473 8783

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 395229
2nd Prize Rs.7000/- 29508
3rd Prize Rs.3500/-
02624 10897 24762 67564 69480
71836 72283 75240 84106 93866
4th Prize Rs.200/-
0930 2242 3354 5332 6930 7231 7615
7818 8658 8757
5th Prize Rs.100/-
1187 2416 3426 3626 4141 6910 6996
7959 9270 9542
6th Prize Rs.50/-
0063 2398 3409 4947 6267 7517 8948
0303 2452 3623 5020 6578 7656 9048
0346 2559 3696 5057 6583 7707 9274
0502 2587 3900 5065 6667 7805 9486
0648 2683 3960 5158 6723 7874 9523
0841 2684 4014 5353 6939 8149 9529
0981 2873 4018 5489 7039 8223 9662
0999 2946 4045 5654 7067 8271 9745
1040 3071 4269 5684 7077 8367 9893
1157 3100 4444 5836 7178 8440 9963
1313 3115 4623 5855 7364 8534
1792 3143 4634 5868 7372 8580
1795 3207 4760 5922 7375 8762
1834 3264 4816 6048 7436 8763
2311 3352 4849 6260 7505 8935

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:17/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 858430
2nd Prize Rs.7000/- 56876
3rd Prize Rs.3500/-
00448 29921 38282 48546 67389
78722 83995 86223 93817 97386
4th Prize Rs.200/-
3980 4594 5826 5925 6028 7517 7998
8636 9576 9761
5th Prize Rs.100/-
0613 0985 2081 2181 2589 3097 5691
6045 8385 9701
6th Prize Rs.50/-
0021 1081 2641 3748 5520 7162 9126
0069 1131 2700 4106 5650 7501 9154
0094 1132 2719 4172 5719 7618 9283
0311 1197 2730 4286 5795 7650 9322
0376 1215 2744 4480 5805 7652 9453
0464 1484 3009 4500 5854 7689 9523
0491 1651 3025 4845 5869 8006 9553
0621 2170 3052 4980 6061 8155 9658
0642 2207 3198 5032 6203 8306 9763
0649 2280 3252 5112 6252 8524 9956
0655 2309 3321 5151 6270 8605
0661 2380 3338 5287 6529 8669
0837 2429 3403 5311 6986 8812
0966 2474 3418 5375 7100 8880
1049 2519 3655 5459 7148 9095

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 155305
2nd Prize Rs.7000/- 87304
3rd Prize Rs.3500/-
03494 05202 23262 38204 43176
47945 59805 66835 88456 97268
4th Prize Rs.200/-
0495 0673 1134 3047 3978 4312 4801
7212 8719 9599
5th Prize Rs.100/-
0211 1173 3443 3574 6486 6505 7544
9222 9316 9774
6th Prize Rs.50/-
0027 1551 2856 4247 5858 7054 8711
0056 1652 2922 4300 5886 7091 8878
0169 1686 2948 4389 6238 7119 8925
0185 1722 3065 4783 6468 7151 9041
0307 1797 3073 4896 6527 7162 9092
0351 2066 3115 4997 6609 7245 9179
0556 2190 3260 5009 6669 7809 9188
0608 2323 3324 5124 6716 7886 9214
0836 2327 3391 5142 6735 7903 9717
0906 2352 3495 5518 6775 7958 9982
1048 2547 3534 5562 6780 7997
1196 2577 3925 5619 6784 8104
1364 2663 4065 5687 6818 8173
1507 2734 4072 5717 6998 8273
1510 2813 4107 5764 7027 8313

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:17/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 517128
2nd Prize Rs.7000/- 03303
3rd Prize Rs.3500/-
09373 20745 30891 48125 56954
66660 66780 70920 89272 95331
4th Prize Rs.200/-
1193 2035 3290 3844 4998 6528 7781
8064 8928 9393
5th Prize Rs.100/-
0772 2202 2727 2739 4051 4805 5118
5687 7513 9720
6th Prize Rs.50/-
0024 1297 2813 4175 5291 6679 8323
0034 1307 2883 4241 5317 6742 8456
0075 1351 2898 4307 5321 6936 8560
0200 1416 2946 4371 5446 7106 8724
0278 1774 3024 4374 5538 7363 8748
0543 1895 3084 4491 5698 7532 8940
0597 2083 3088 4795 5772 7693 9273
0688 2227 3103 4887 5932 7748 9477
0699 2294 3262 5026 6026 7755 9482
0910 2488 3339 5111 6073 7875 9880
0932 2491 3354 5183 6216 7910
0952 2518 3688 5191 6225 8012
1016 2639 3893 5213 6490 8043
1026 2700 3927 5227 6587 8047
1121 2767 4047 5283 6648 8172

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 982830
2nd Prize Rs.7000/- 50073
3rd Prize Rs.3500/-
00377 01770 09845 14299 19455
55176 55462 62752 79029 86569
4th Prize Rs.200/-
0769 1173 1460 1499 1541 1558 1939
5338 5955 6886
5th Prize Rs.100/-
0129 1932 2006 2403 2967 5637 6614
7180 8722 9929
6th Prize Rs.50/-
0109 1555 2733 4632 5577 6935 8537
0252 1572 3137 4738 5593 6945 8974
0721 2003 3241 4770 5598 7170 9286
0728 2020 3379 4782 5658 7219 9359
0841 2024 3414 4882 5702 7288 9425
0988 2151 3512 5000 5874 7505 9443
1064 2210 3657 5011 5950 7544 9621
1196 2237 3694 5041 6180 7683 9675
1270 2315 4003 5095 6411 7791 9850
1274 2397 4122 5173 6472 7884 9978
1346 2554 4328 5369 6571 8133
1374 2645 4454 5386 6632 8145
1489 2675 4479 5400 6647 8265
1492 2697 4526 5414 6694 8316
1551 2718 4603 5420 6887 8357

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:17/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 441245
2nd Prize Rs.7000/- 57756
3rd Prize Rs.3500/-
10562 10729 12922 40334 57073
62743 63893 65163 79380 94044
4th Prize Rs.200/-
0001 1613 2273 6059 6484 6571 7614
7919 8079 8878
5th Prize Rs.100/-
0415 2195 4505 5981 6680 6745 7648
9227 9647 9792
6th Prize Rs.50/-
0107 1375 3000 4792 5959 7611 9150
0214 1506 3174 4836 6007 7728 9161
0251 1563 3361 4919 6091 7799 9442
0253 1594 3377 5096 6284 7982 9453
0303 1731 3423 5120 6304 8099 9479
0422 1843 3545 5214 6322 8329 9783
0423 1966 3723 5258 6495 8356 9784
0615 1983 3977 5276 6808 8439 9821
0876 2253 3984 5327 6969 8487 9837
0886 2323 4021 5410 6986 8492 9901
1025 2384 4046 5573 7116 8638
1042 2490 4370 5743 7301 8828
1055 2764 4562 5834 7384 8900
1334 2792 4675 5842 7574 8934
1371 2996 4678 5923 7598 8999

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 625841
2nd Prize Rs.7000/- 12701
3rd Prize Rs.3500/-
12082 26035 27085 30078 42457
44130 62229 67515 69425 71032
4th Prize Rs.200/-
0040 3795 4514 5697 7283 8012 8460
8594 9089 9311
5th Prize Rs.100/-
0057 0204 0345 0637 3292 3575 5808
6737 7464 9023
6th Prize Rs.50/-
0148 1298 2523 4146 5577 7098 8332
0151 1325 2853 4235 5658 7153 9236
0178 1335 2933 4247 5667 7168 9314
0231 1450 2956 4321 5904 7322 9332
0270 1455 3099 4483 6088 7508 9529
0451 1482 3366 4486 6172 7629 9637
0576 1513 3395 4625 6264 7655 9702
0680 1763 3539 4628 6545 7682 9714
0685 1782 3566 4661 6558 7722 9750
0772 1844 3828 4774 6582 7803 9785
0797 1912 3855 4830 6809 7848
0813 1937 4030 4868 6906 7857
0901 2046 4050 5218 6919 8022
1038 2391 4078 5293 6970 8271
1296 2505 4084 5463 7080 8280

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:17/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 454900
2nd Prize Rs.7000/- 37904
3rd Prize Rs.3500/-
02279 09242 15377 25479 37034
59119 74951 80427 86535 95230
4th Prize Rs.200/-
0062 3731 4587 7029 8995 9001 9347
9372 9510 9963
5th Prize Rs.100/-
0241 0829 0966 1117 3010 3175 5800
7126 7421 7552
6th Prize Rs.50/-
0067 1424 2827 4221 6194 7844 9180
0106 1446 2924 4594 6242 7847 9250
0188 1515 3047 4644 6256 7941 9348
0424 1729 3132 5083 6401 7955 9413
0621 1771 3244 5174 6764 8104 9414
0711 1876 3255 5371 6766 8150 9458
0847 1881 3300 5459 6833 8319 9535
0955 1973 3398 5549 6924 8378 9765
1030 2228 3405 5561 6933 8389 9797
1080 2392 3440 5633 7256 8433 9930
1160 2442 3523 5929 7367 8454
1186 2518 3750 5981 7388 8627
1216 2708 4044 6052 7584 8784
1259 2741 4110 6104 7635 8922
1421 2753 4214 6124 7749 9171

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 664101
2nd Prize Rs.7000/- 46421
3rd Prize Rs.3500/-
08183 11164 30355 46022 63502
76887 79330 88041 97905 99203
4th Prize Rs.200/-
0688 0951 1575 2114 4089 4843 7785
8524 8676 9332
5th Prize Rs.100/-
1243 2378 2636 3192 4143 4403 8429
8705 8853 9174
6th Prize Rs.50/-
0408 2120 3538 5131 7048 8045 9392
0578 2177 3660 5158 7365 8073 9406
0780 2454 3762 5175 7409 8080 9507
0884 2459 3809 5378 7439 8184 9533
0943 2593 3892 5495 7463 8197 9598
1179 2647 4049 5636 7482 8347 9663
1273 2791 4210 5753 7520 8464 9801
1309 2811 4364 6020 7612 8722 9867
1470 2871 4432 6039 7635 8753 9936
1644 2917 4476 6073 7685 8800 9957
1676 3058 4525 6169 7688 8848
1720 3107 4565 6272 7697 8874
1886 3179 4855 6521 7724 8896
1905 3225 4965 6585 7744 9069
2100 3415 5093 6759 7766 9255

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:17/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 948967
2nd Prize Rs.7000/- 61739
3rd Prize Rs.3500/-
15317 15925 26699 59696 61524
72479 72882 83580 94308 94889
4th Prize Rs.200/-
3784 4036 5454 6675 6687 8297 8534
9311 9507 9909
5th Prize Rs.100/-
1305 1442 2792 6603 6607 7173 7358
7926 9417 9547
6th Prize Rs.50/-
0048 1506 3649 4863 6129 7492 9040
0122 1936 3787 4970 6375 7542 9110
0158 1941 3815 4982 6471 7590 9175
0241 1974 3836 4988 6480 7597 9364
0383 2220 3959 5088 6499 7623 9406
0402 2498 3966 5390 6690 7709 9595
0490 2538 4039 5401 6886 7774 9619
0613 2739 4156 5405 6921 7847 9728
0721 2802 4214 5414 6932 8021 9796
0756 2905 4490 5475 6940 8094 9823
0828 2934 4536 5650 6974 8170
0855 3126 4603 5755 7157 8305
1115 3200 4637 5960 7176 8375
1224 3371 4706 6021 7285 8487
1237 3444 4738 6088 7368 8521

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 836602
2nd Prize Rs.7000/- 93516
3rd Prize Rs.3500/-
14211 25340 36745 47307 47544
58423 69618 69890 71768 82477
4th Prize Rs.200/-
0167 0433 2606 2814 6075 6665 6749
7304 8300 8412
5th Prize Rs.100/-
1216 4035 4486 4757 5587 7682 8843
9108 9305 9727
6th Prize Rs.50/-
0025 1442 3416 5492 6786 7989 9099
0170 1550 3498 5519 6838 7995 9113
0209 1564 3596 5573 6846 8027 9228
0268 1636 3601 5739 6849 8049 9266
0361 1835 3680 5964 7018 8102 9432
0557 1872 3719 5977 7101 8354 9503
0660 1973 3729 6080 7264 8362 9633
0834 2206 3818 6108 7286 8521 9635
0865 2391 4652 6166 7308 8548 9780
1038 2400 4674 6167 7352 8551 9966
1080 2555 5031 6240 7438 8808
1135 2897 5119 6337 7499 8820
1272 3000 5153 6346 7687 9052
1311 3207 5206 6587 7883 9075
1397 3264 5314 6734 7913 9092

# అదో టెంట్ హౌస్

>> కాకపోయినా తనకు అత్యంత ప్రాధాన్యతను జగన్ ఇస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు సీటు ఇచ్చినా,ఇవ్వకున్నా స్పందించేది లేదన్నారు.తాను పార్టీలో ఉంటానన్నారు. పార్టీ విజయానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో 11 నియోజకవర్గాలో అభ్యర్థులను మార్పు చేయడం సిఎం జగన్ ఆయా అసెంబ్లీ స్థానాల్లోని పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి తీసుకున్నారన్నారు. సిఎం జగన్ గత ఎన్నికల్లో వాగ్దానాలు చేసి,తరువాత మర్చిపోలేదన్నారు.గత నాలుగున్నర ఏళ్లలో వాటిలో 95శాతానికిపైగా నేరవేర్చారన్నారు.

# సిపిఎం రూటు ఎటు?

>>పాటు అనంతపురం అర్బన్, కర్నూలు సిటీ, విశాఖపట్నం పశ్చిమ, వియవాడ సెంట్రల్, మంగళగిరి, ఉండి, రంపచోడవరం తదితర శాసనభ స్థానాల్లో సిపిఎం వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని యోచిస్తోంది. భాగంగా కార్యకర్తలను, నాయకులను సమాయత్తం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు దగ్గర అయ్యేందుకు సిపిఎం ముందుకెళ్తోంది. అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్ స్థానం నుంచి సిపిఎం తరపున రాంభూపాల్ 2014 ఒంటరిగా పోటీ చేసి 5360 ఓట్లు తెచ్చుకున్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అదే స్థానంలో సిపిఐ, సిపిఎం అభ్యర్థులు వేరువేరుగా పోటీ చేయగా సిపిఐకి 2400 ఓట్లు రాగా, సిపిఎంకు 3900 ఓట్లు వచ్చినట్లు తెలియవచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కామ్రేడ్లు ఒంటరిగా పోటీ చేస్తే అనంతపురం, గుంతకల్లు, ఉరవకొండ, కదిరి, కళ్యాణ్ దుర్గం స్థలాల్లో పోటీ చేసే అవకాశం ఉంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికల్లో కామ్రేడ్‌లతో కలిసి వెళ్తారా లేక బిజెపితో కలిసి వెళ్తారా అన్నది సస్పెన్షన్‌గా ఉంది. నా రూటే సపరేటు అన్న రీతిలో ఇతర పార్టీలతో గుర్తు పెట్టుకోకుండా ఒంటరి పోరుకు వైసీపీ సిద్ధమవుతోంది. ఈ పరిస్థితుల్లో రానున్న రోజుల్లో బిజెపి, టిడిపి, జనసేన ఎలా వ్యవహరిస్తాయి..? కామ్రేడ్‌లో ఎలా స్పందిస్తారని చర్చనీయాంశంగా మారింది.

# కాపులకు అండగా ఉంటాం

>> ఈ విషయంపై యువనేత నారా లోకేష్ స్పందిస్తూ ,జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి మహిళలకు అనేక హామీలు ఇచ్చి మోసగించారని దుయ్యబట్టారు. మహిళలు దాచుకున్న 2500 కోట్ల అభయహస్తం డబ్బును గజదొంగ జగన్ దోచుకున్నారని ఆయన ఆరోపించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశ్యంతో డ్వాక్రా సంఘాలను చంద్రబాబు బలోపేతం చేశారన్నారు. టిడిపి అధికారంలో రాగానే డ్వాక్రా సంఘాలకు గత వైభవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అభయహస్తం పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. ఆ తర్వాత పరవాడ ఐటీసీ పెంట్రోల్ బంకు వద్ద కాపు సామాజిక వర్గాల ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు. టిడిపి పాలనలో పరవాడ కాలనీలో కాపు సామాజిక వర్గం భవనానికి 50 లక్షల రూపాయలు మంజూరు కాగా, ఇప్పటివరకు భవన నిర్మాణానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని కాపు ప్రతినిధులు లోకేష్‌తో చెప్పారు. సిఎం జగన్ కాపుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేశారని, మూడువేల కోట్ల బడ్జెట్ ఇస్తామని మోసం చేశారని లోకేష్ అన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరవాడతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిపోయిన కాపు సంక్షేమ భవనాలను పూర్తిచేశామని హామీ ఇచ్చారు. కాపు రిజర్వేషన్ల విషయంలో గతంలో అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కట్టుబడి ఉన్నామన్నారు. గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని నారా లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు. పెందుర్తి నియోజకవర్గానికి చెందిన గొర్లవానిపాలెం, బోనంగి, లెమర్తి, తాడి, తానం గ్రామాల నిరుద్యోగ యువత లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఫార్మాసిటీలో మా ప్రాంతానికి చెందిన నిర్వాసితులకు ఎలాంటి ఉద్యోగాలు కల్పించడం లేదని నిరుద్యోగులు ఇవ్వడం లేదని వాపోయారు. భూములు కోలో ్పయిన నిర్వాసితులకు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రభుత్వం కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఫార్మాసిటీ కారణంగా భూగర్భజలాలు కలుషితం కాకుండా ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. పరిసర గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు.

పంచ గ్రామాల ప్రజలు పడుతున్న బాధలు తెలుసునని నారా లోకేష్ అన్నారు. ఈ సమస్యపై పూర్తిగా అవగాహన ఉందన్నారు. పరవాడ సంతబయలు వద్ద పంచగ్రామాల ప్రజలతో ఆయన ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వేల ఎకరాలు, 18వేల ఇళ్లకు సంబంధించి సమస్యని అన్నారు. సుమారు లక్షమంది ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, వారి పిల్లలు వివాహాలు, చదువులు, వైద్యం , ఇతర అవసరాలకు కోసం ఆస్థులు అమ్ముకునే హక్కు లేకుండా పోయిందన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం భూములు రెగ్యులరైజ్ చేయడం కోసం చంద్రబాబు 578 జీఓను తీసుకువచ్చారన్నారు. జగన్ పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తానన్నారు. బిల్డప్ బాబాయ్ ఆదీప్ రాజ్ ఎమ్మెల్యే అయిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా కమిటీ పేరుతో కాలక్షేపం చేశారని, ఒక్క అడుగు ముందుకు వేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తామన్నారు. పంచగ్రామాల ప్రజలు అంతా ఒకే మాటకు కట్టుబడి ఉంటే సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఈ పాదయాత్రలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనువాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్యే గణబాబు, జనసేన రూరల్అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు తదితర్లు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.3.14, ధనిష్ఠ ఉ.7.43,
శతభిష ఉ.5.57, వ.ఉ.9.38-11.08,
దు.మ.12.26-1.10, 2) మ.2.39-3.23
శుభసమయం ఉ.6.00-6.30,మూల కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బాధ్యతలకు ప్రాధాన్యతనిచ్చి కుటుంబ అవసరాలపైన దృష్టిని సారిస్తారు.

**వృషభం :** వ్యవహారాలలో ప్రత్యక్ష పర్యావేక్షణ అవసరమవుతుంది. ఆదాయ వ్యవహారాలు బాగుంటాయి.

**మిథునం :** శత్రువర్గం నుండి పరోక్షంగా చికాకులను ఎదుర్కొంటారు. వాహనయోగం.

**కర్కాటకం :** దిశా,దశా లేకుండా ఆలోచనలు సాగిస్తారు. వ్యాపారం చేసేవారికి అనుకూలంగా ఉంది.

**సింహం :** సౌందర్య సాధక చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. సంతాన పురోగతి బాగుంటుంది.

**కన్య :** భూ,గృహ సంబంధితమైన విషయాలకు సంబంధించిన లావాదేవీలు సానకూల పడతాయి.

**తుల :** ఓర్పు సహనాలను కనబరచి పనులను చక్కదిద్దుకుంటారు. ఋణ యత్నాలు కలిసి వస్తాయి.

**వృశ్చికం :** తప్పుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్న విధంగా వ్యవహరిస్తారు. వాహనయోగం.

**ధనుస్సు :** అసూయా ద్వేషాలు కలిగిన వారితో వాదించకుండా దూరంగా ఉండండి. దైవదర్శనం.

**మకరం :** వృత్తి,రీత్యా కొన్ని రహస్యాలను తెలుసుకుంటారు. వేచి చూసే ధోరణిని కనబరుస్తారు.

**కుంభం :** మీలోని శాంత,గాంభీర్య గుణాలు ఉపకరిస్తాయి. రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి.

**మీనం :** ఓదార్పు కలిగే సంఘటనలు చోటు చేసుకుంటాయి. వినోద కార్యక్రమాలకు ప్రాముఖ్యతనిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'బిగ్‌బాస్' విజేత పల్లవి ప్రశాంత్




ఎంతో ఉత్కంఠ రేపిన తెలుగు బిగ్‌బాస్ సీజన్-7 విజేత ఆదివారం రాత్రి ముగింపు పలి కింది.. ఈ సీజన్ విజేతగా రైతుబిడ్డ, యూట్యూబర్ పల్లవి ప్రశాంత్ నిలిచారు.. ప్రేక్షకుల నుంచి అధికంగా ఓట్లు సంపాదించిన ఆయన బిగ్‌బాస్-7 టైటిల్‌ను సొంతం చేసుకున్నారని ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరించిన అక్కినేని నాగార్జున ప్రకటించారు.. కాగా చివరిదాకా నటుడు అమర్ దీప్, పల్లవి ప్రశాంత్ మధ్య ఒకింత తీవ్ర పోటీనెలకొంది. ఇదిలా ఉండగా 'ఉల్టా-పుల్టా' అంటూ ఈఏడాది సెప్టెంబర్ 3న ప్రారంభమైన బిగ్‌బాస్ సీజన్-7 ఇప్పటిదాకా 105 రోజులపాటు సాగింది. తొలిరోజున 14మంది, 35వ రోజున మరో అయిదుగురు హౌస్‌లోకి వెళ్లారు. తుదిగా టాప్-6లో ఫైనలిస్టులుగా అమర్‌దీప్, అర్జున్, ప్రశాంత్, ప్రియాంకం, శివాజీ, యావర్ నిలిచిన సంగతి విదితమే. అయితే టైటిల్‌ను పశాంత్ దక్కించుకున్నారు.

# 'మిస్టర్ బచ్చన్.. నామ్‌తో సునా హోగా'...

మాస్ మహారాజా రవితేజ, బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమాని.. హిందీలో అనర్గళంగా మాట్లాడగలరు. తన కొన్ని సినిమాల్లో బిగ్‌బిని అనుకరిస్తూ అలరించారు.. అసలు విషయానికొస్తే.. బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీష్‌శంకర్‌తో రవితేజ చేస్తున్న క్రేజీ ప్రాజెక్టు మిస్టర్ బచ్చన్ అనేపవర్‌ఫుల్ టైటిల్ ఖరారుచేశారు.. టైటిల్‌పోస్టర్‌లో రవితేజ అమితాబ్ బచ్చన్ ఫోజునుఅనుకరిస్తున్నట్టు అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.. రవితేజ పాతస్కూటర్‌పై షేడ్స్‌తో స్టైల్‌గా కూర్చుని కన్పిస్తున్నారు.. అతని వెనుక నటరాజ్ థియేటర్, అమితాబ్ బచ్చన్ ఇమేజ్ కన్పించింది..



అతను సినిమా లవరా? సినిమాలో అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమానా? బిగ్‌బి-నామ్‌తో సునా హోగా.. అనే పాపుల్ డైలాగ్ ఈ సినిమా ట్యాగ్‌లైన్‌గా ఉంది.. ఈ మ్యాజికల్ మాస్ కాంబోలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై



టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. పనోరమా స్టూడి యోస్, టి.సిరీస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని అందిసు న్నాయి... మిక్కీజె.మేయర్ సంగీతం అందిస్తు న్నారు. ఆదివారం యూనిట్ అతిథుల సమక్షంలో ఈచిత్రం గ్రాండ్ లాంచ్ అయ్యింది. హీరో రవితేజ, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచి భట్ల, రఘురామకృష్ణరాజు స్క్రిప్టును దర్శకుడు హరీష్ శంకర్‌కు అందించారు. తొలి సన్నివేశానికి కుమార్ మంగత్ పాఠక్ క్లాప్ ఇచ్చారు. కె.రఘు రామ కృష్ణ, టివి భరత్ కలిసి కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహిం చారు.. తొలిషాట్‌కు 'మిస్టర్ బచ్చన్.. నామ్‌తో సునా హోగా' డైలాగ్‌ను రవితేజ చెప్పారు.

# 'సర్కారు నౌకరి' లిరికల్ సాంగ్



ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'సర్కారు నౌకరి'... ఈచిత్రంలో భావన హీరోయిన్‌గా నటిస్తోంది.. సర్కారు నౌకరి చిత్రాన్ని ఆర్కే టెలిషో బ్యానర్‌పై దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు.. సర్కారు నౌక.. సినిమా న్యూఇయర్ సందర్భంగా వచ్చే జనవరి 1న థియేటర్లలో ఘనంగా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. తాజాగా ఈసినిమా నుంచి ' నీ పసుపు పాదాలే..' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.. 'నీ పసుపు పాదాలే' పాటకు శాండిల్య పీసపాటి బ్యూటిఫుల్ ట్యూన్ కంపోజ్ చేసి కీర్తనతో కలిసి పాడారు.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు.. 'నీ పసుపు పాదాలే తగిలి గడప పూసెనా.. నీ ఎరుపు సిగ్గులోన్ల ఎలిగి మెరిసినా.. కంచు మట్టె సప్పులోన్ల ఇళ్లే కళ్ల.. తెరిసి సూసినా..అంటూ నవ వధువు అత్తింట్లో అడుగుపెట్టిన సంతోషకరమైనప సందర్భంలో సాగుతుందిపాట.. కథలోభాగంగా ఈ పాటను పిక్చరైజ్ చేసినట్టు తెలుస్తోంది..

# భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్‌గా 'భగీర'

'ఉగ్రం' వంటి బ్లాక్‌బస్టర్ మూవీతో సెన్సేషన్ క్రియేట్ చేసిన రోరింగ్ స్టార్ శ్రీమురళి తాజా యాక్షన్ థ్రిల్లర్ 'భగీర'.. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలేఫిల్మ్స్ బ్యానర్‌పై డాక్టర్ సూరి దర్శకత్వంలో విజయ్ కిరగందూర్ ఈచిత్రాన్ని నిర్మించారు.. కెజిఎఫ్ ఫ్రాంచైజీ కాంతార్, సలార్ వంటి భారీ ఫ్రాంచైజీ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న హోంబలే ఫిలిమ్స్ సంస్థ భగీర చిత్రాన్ని



రూపొందిస్తోంది... భగీర టీజర్‌ను గమనిస్తే లోకంలో అన్యాయం పెరిగినపుడు న్యాయం జరిగినపుడు ఓ హీరో వస్తాడని చెప్పేలా ఉంది.. శ్రీమురళి పవర్‌ఫుల్ పాత్రలో మెప్పించబోతున్నారు.. ఎస్ఎస్ఇ ఫేమ్ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈమూవీలో వెర్సటైల్ ఆర్టిస్ట్ ప్రకాష్‌రాజ్ కీలకపాత్రలో కన్పించ నున్నారు.. యంగ్ మ్యూజికల్ సెన్సేషనల్ అజనీష్ లోకనాథ్ ఈసినిమాకు సంగీత సారథ్యం వహిస్తున్నారు.. పాన్‌ఇండియా రేంజ్‌లో భగీర చిత్రాన్ని వచ్చే ఏడాదిలో విడుదల చేయటానికి హోంబలే ఫిల్మ్స్ సన్నాహాలు చేస్తోంది.. శ్రీమురళి సినిమాను సరికొత్తగా ఆవిష్కరిస్తున్న ఈసినిమాపై టీజర్ అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లింది.. ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



లేటెస్ట్ ఫొటో షూట్: రకుల్‌ప్రీత్ సింగ్

# 'సోదరా' నుంచి 'పిల్ల పిల్ల' సాంగ్

సంపూర్ణేష్‌బాబు, సంజోష్, ప్రాచీ బంసాల్, ఆరతి గుప్తా హీరోహీరోయిన్లుగా మన్‌మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో వస్తున్న సినిమా సోదరా... క్యాన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, మాంక్ ఫిలిమ్స్ పై చంద్ర చగంలా నిర్మాతగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్ సాంగ్ అన్నంటే దోస్తీ సోదరా.. మంచి సక్సెస్ అందుకోగా, ఇపుడు ఈసినిమాకు సంబంధించిన సెకండ్ సింగిల్ 'పిల్లా.. పిల్లా' సాంగ్‌ను విడుదల చేశారు.. ఇంతకుముందు విడుదలైన 'అన్నంటే



దోస్తే సోదరా..' సాంగ్ అన్నదమ్ముల మధ్య అనుబంధాన్ని తెలిపితే,, ఇపుడు రిలీజ్ అయిన 'పిల్ల పిల్ల..' సాంగ్ ఒక ఫ్రెష్ ఫీల్‌తో మంచి లవ్ రొమాంటిక్ సాంగ్‌గా ఉంది... ఈ సాంగ్‌లో సంపూర్ణేష్‌బాబు లుక్స్ చాలా కొత్తగా ఉన్నాయి... నన్ను చూసి నావే పిల్ల నా కలలే నిజమయ్యేలా .అంటూ సాంగ్ సెకండ్ సింగిల్ చాలా బావుంది...

# 'హను-మాన్' ట్రైలర్ డేట్ ఫిక్స్

టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో , తేజ సజ్జ ప్రధానపాత్రలో నటించిన సూపర్ హీరో మూవీ 'హను-మాన్'.. ఈచిత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా వచ్చే ఏడాది జనవరి నెలలో విడుదల కానుంది.. ఈ చిత్రం నుంచి రిలీజైన ప్రచార చిత్రాలకు ఇప్పటికే ప్రేక్షకుల నుంచి సూపర్ స్పందన వచ్చింది. అయితే మేకర్స్ ఈసినిమా ట్రైలర్‌ను డిసెంబర్ 19న రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.. అయితే ఈ ట్రైలర్‌కు టైమ్ ఫిక్స్ చేశారు. డిసెంబర్ 19న ఉదయం 11.07 గంటలకు రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ మేరకు సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. అమృత అయ్యర్, వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# రొమాన్స్, స్నేహం, యాక్షన్ ఎలిమెంట్స్

కింగ్ నాగార్జున అక్కినేని మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'తో రానున్న సంక్రాంతి పండక్కి తెలుగు ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. ఫస్ట్-టైమర్ విజయ్ బిన్నీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమాలో యాక్షన్, రొమాన్స్‌తోపాటు ఫ్రెండ్‌షిప్ కోర్ ఎలిమెంట్.. ఈచిత్రానికి సంబందించిన ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.. ప్రధాన నటీనటులను పరిచయంచేసి, మొదటి సింగిల్‌ను విడుదలచేసిన తర్వాత, ఇపుడు మేజర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. ఇటీవల విడుదలైన గ్లింప్స్ నాగార్జున, అల్లరి నరేష్‌ల స్నేహాన్ని ఎలివేట్ చేయగా, టీజర్ సినిమాలోని అన్ని ఇతర లేయర్స్‌ను పరిచయం చేసింది..నాగార్జున గురించి ఆషికా రంగనాద్, అల్లరి నరేష్ మధ్య జరిగిన ఆసక్తికరమైన సంభాషణతో టీజర్ స్టార్ అయ్యింది.. కింగ్ నాగార్జున మామిడి తోట ఫైట్ యాక్షన్ సీక్వెన్స్‌తో పవర్‌ఫుల్ ఎంట్రీ ఇచ్చారు... నాగ్, ఆషికా పదేళ్లుగా



మాట్లాడుకోరు.. కానీ కళ్లతో కమ్యూనికేట్ చేసుకుంటారు. యంగ్ ఏజ్‌లో వీరిద్దరి ప్రేమ, నాగ్ తన స్నేహితులైన అల్లరి నరేష్, రాజ్‌తరణ్‌తో స్నేహం చాలా అద్భుతంగా టీజర్‌లోచూపించారు.. ముఖ్యం గా టీజర్ చివరి సగం మాస్ స్టఫ్ , యాక్షన్ సీక్వెన్‌న గూస్‌బంప్స్ తెచ్చింది. అన్ని కోణాలను అద్భుతంగా ప్రజెంట్ చేసిన టీజర్.. ఇది పర్ఫెక్ట్ సంక్రాంతి ట్రీట్‌ను ప్రామిస్ చేస్తోంది. ప్రతి సీక్వెన్స్‌ను విజయ్ బిన్నీ ఎక్స్ట్రార్డనరీగా తీర్చిదిద్దారు.. రొమాన్స్, స్నేహం, యాక్షన్ ఎలి మెంట్స్‌ను పర్ఫెక్ట్‌గా ప్రజెంట్ చేశారు. నాగార్జున తన అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్‌తో అలరిం చారు. నాగార్జున గోదావరి యాస చాలా బాగుంది.. ఆషికతో అతని కెమిస్ట్రీ అలరించింది.. నాగ్, నరేష్, రాజ్‌తరుణ్ స్నేహ మరొక ప్రధాన ఆకర్షణ. శ్రీనివాసా సిల్వర్ స్రీనకన్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# హృదయాన్ని ఆకట్టుకునే మూవీ కోసం రెడీ అవ్వండి

కింగ్‌ఖాన్ షారూక్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీ 'డంకీ'. డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు పీక్స్‌చేరుకున్నాయి.. ఇప్పటికీ డంకీ సినిమా నుంచి విడుదలైన సాంగ్స్, ట్రైలర్‌తో డైరెక్టర్ ప్రేక్షకులకు హృదయాలను హత్తుకునే ఓ కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయబోతున్నారని స్పష్టమైంది. సినిమాను ఎప్పుడెప్పుడు చూస్తామా? అని ఫ్యాన్స్ , ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం డంకీ అడ్వాన్స్డ్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి... దీంతో సినిమాపై తమకున్న అభిమానాన్ని ప్రేక్షకులు చూపిస్తున్నారు. మనదేశంలోనేకాదు, ఓవరసీస్‌లోనూ డంకీ అడ్వాన్డ్స్ బుకింగ్స్‌లో టికెట్స్ చకచకా బుక్ అవుతున్నాయి.. ఈ ఏడాది షారూక్ వర్సెస్ షారూక్ అనేలా తన రికార్డులను తనే తిరగరాసుకుంటున్నారు షారక్‌ఖాన్.. డంకీ చిత్రంలో టాలెంటెడ్



ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు.. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారని మేకర్స్ తెలిపారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్‌కుమార్ హిరాణి, గౌరీఖాన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్‌కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈచిత్రానికి రచయితలు.. ఈచిత్రం క్రిస్మస్ కానుకగా ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున డిసెంబర్ 21న రిలీజ్ కానుంది.

# బ్రేక్ ఈవెన్ సాధించిన 'హాయ్ నాన్న'

నాచులర్ స్టార్ నాని తన కెరీరలో మరో సాలిడ్ హిట్‌ను అందుకునానరు. శౌర్యున్ దర్శకత్వం లో తెరకెక్కిన ఫీల్‌గుడ్‌మూవీ హాయ్ నాన్న.. బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. ఈచిత్రం 10 రోజుల్లో బ్రేక్ ఈవెన్ సాధించినట్టు మేకర్స్ తెలిపారు. నాని




కెరీర్‌లో మరో హిట్ రావటం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. మృణాల్ ఠాకూర్ ఈచిత్రంలో లేడీ లీడ్‌రోల్‌లో నటించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రంలో బేబీ కియారా కీలకపాత్రలో నటించింది... యుఎస్‌లో కూడ మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది.. హృదయం మూవీ ఫేమ్ హేషమ్ అబ్దుల వహాబ్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.. లాంగ్ రన్‌లో మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు ఉన్నాయని మేకర్స్ తెలిపారు.

# సైనికీకరణ అంశాల్లో విప్లవాత్మక మార్పులు

## ఆకాశమే హద్దుగా యువఅధికారులు ఎదగాలి

## గ్రాడ్యుయేషన్ పెరేడ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపు



రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నుంచి స్వోర్డ్ ఆఫ్ ఆనర్‌ను అందుకుంటున్న ఫ్లయింగ్ ఆఫీసర్ అతుల్‌ప్రకాశ్

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 17, ప్రభాత వార్త:** వినూత్న ఆవిష్కరణలు సాంప్రదా యాల మధ్య సమతుల్యతను కాపాడుకుంటూనే దేశరక్షణ వ్యవస్థ బలోపేతానికి యువ అధికారులు కృతనిశ్చయంతో విధులు నిర్వహించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగర శివారు దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో జరిగిన గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. 213 మంది ఫ్లైట్ క్యాడెట్‌లు ఆరు నెలలు శిక్షణను పూర్తి చేసుకోగా వారిలో 25 మంది మహిళలు, భారతీయ నౌకా దళానికి చెందిన 8 మంది, కోస్ట్‌గార్డ్ నుంచి 9 మంది స్నేహపూర్వక దేశాలకు చెందిన ఇద్దరు ఉన్నారు. గ్రాడ్యుయేషన్ పెరేడ్‌లో పాల్గొన్న యువ అధికారులకు ముఖ్యఅతిధి వింగ్స్, స్కైప్‌ను ప్రదానం చేశారు. అంతకుముందు పెరేడ్‌ను రాజ్‌నాథ్‌సింగ్ పర్యవేక్షించారు. రక్షణ దళాల సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని యువ అధికారులను రాజ్‌నాథ్‌సింగ్ ప్రధాన ఉపన్యాసంలో కోరారు. సైనికీకరణకు సంబంధించి అంశాలులో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని తెలిపారు. నూతన ఆవిష్కరణలు ద్వారా సైనిక పరమైన సవాళ్లను అధికమించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. సాంప్రదాయం, ఆవిష్కరణలు మధ్య సమతు ల్యత అవసరమని పేర్కొన్నారు. వినూత్నమైన ఆలోచనలు ఆదర్శవాదాన్ని ఎన్నటికి కోల్పోవద్దని తెలిపారు. నిరంతరం శ్రమిస్తూనే నీలా కాశం అంతఎత్తుకు యువఅధికారులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. త్రివిధ దళాలు దేశ రక్షణ వ్యవస్థను పటిష్ట పరచడం కోసం చేసిన త్యాగాలు నేటి తరం యువతకు ఆదర్శంగా ఉన్నాయ న్నారు.

అంతకు ముందు రక్షణ మంత్రిని ఎయిర్ స్టాఫ్ ఆఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి పెరేడ్ ప్రాంగణం వద్ద స్వాగతం పలికారు. శిక్షణా కాలంలో విశేష ప్రతిభ కనపరిచిన గ్రాడ్యు యేట్‌లకు రక్షణ మంత్రి ట్రోఫీలు బహుమతులు అందించారు. ఫ్లయింగ్ బ్రాంచ్ నందు ఉత్తము డిగా నిలిచిన ఫ్లైయింగ్ ఆఫీసర్ అతుల్ ప్రకాశ్ రాష్ట్రపతి ఫలకం, స్వోర్డ్ ఆఫ్ హానర్, గ్రౌండ్ డ్యూటీ బ్రాంచ్‌కు అమరీందర్ జీత్ సింగ్ రాష్ట్ర పతి పతకాన్ని అందుకున్నారు.

**అలరించిన ఆకాశ విన్యాసాలు**

గ్రాడ్యుయేషన్ పెరేడ్ సందర్భంగా నిర్వహించిన ఆకాశ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భారతీయ వాయుసేనలో ప్రధాన యుద్ధ విమానంగా ఉన్న సుఖోయ్30 ఎంకెఐ, సూర్యకిరణ్ ఎయిరోబెటిక్ టీమ్, ఆకాంశ గంగ పారాట్రూపర్లు, ఎయిర్ వారియర్స్ డ్రిల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చేతక్, పిలాటిస్, హాక్, కిరణ్ హెలికాప్టర్, ట్రైనింగ్ విమానాలు వాయు విన్యాసాలులో పాలు పంచుకున్నాయి. పెరేడ్ ప్రారంభంలో ఆకాశ గంగ పారాట్రూపర్లు రెండు వేలు అడుగులు ఎత్తు నుంచి నిర్దేశిత ప్రదేశంలో కచ్చితత్వంతో ల్యాండ్ అవడం ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేసింది. ఎయిర్ వారియర్స్ డ్రిల్స్ ఆకట్టుకున్నాయి. ఇరవై మంది బృంద సభ్యులు నిర్వహించిన ప్రదర్శన వారి అకుంఠిత దీక్షా నైపుణ్యాలకు వేదికగా ఆకాడమి నిలించింది. సారంగ్ హెలికాప్టర్ బృందం నీలాకాశంలో చేసిన అద్భుతమైన విన్యాసాలు అబ్బుర పరిచాయి. ప్రపంచ ప్రఖ్యాత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ ఎయిరోబెట్ టీమ్ పరడ్‌కు ప్రత్యేకతను తెచ్చింది. ఆకాశంలో వివిధ ఆకృతులను ఆవిష్కరించడం ప్రమాద అంచులు వరకు వచ్చి రెప్పపాటులో తప్పించుకోవడం పైలట్‌ల శిక్షణకు మచ్చుతునకగా నిలుస్తుంది.

## 21న కలెక్టర్లతో సిఎం రేవంత్ కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** ఈ నెల 21న కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాన్ఫరెన్స్ నిర్వహిం చనున్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్య తలు తీసుకున్న తర్వాత జరుగుతున్న తొలి కాన్ఫరెన్స్ ఇదే. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టర్లంతా సిద్ధంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. భూ రికార్డుల్లో ముడిపడిన సమస్యలతోపాటు... కౌలు రైతుల గుర్తింపు వంటి అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అంతే కాకుండా కొత్త రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి వంటి పథకాల అమ లుపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## 30న జాతీయ లోక్‌అదాలత్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** వాయిదా పడిన జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 30న శనివారం నిర్వహించాలని నిర్ణయిం చారు. ఈ నెల 9న నిర్వహించాల్సి ఉండగా వాయిదా పడింది. పెండింగ్ కేసులు పరిష్కరిం చుకోదల్చిన వారు హైకోర్టు న్యాయసేవల సంస్థ కార్యాయాన్ని సంప్రదించాల్సి ఉంటుంది. తిరిగి 30న జరగనున్న లోక్ అదాలత్‌కు కార్మిక వివాదాలు, జరిమానా విధించదగ్గ క్రిమినల్ కేసు లు, వివాహవివాదాలు (విడాకులు తప్ప), భూసే కరణ కేసులు, సర్వీస్‌కు సంబంధించిన కేసు లను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలని హైకోర్టు లీగల్ సర్విసెస్ అథారిటి కార్యదర్శి సర్క్యులర్ జారీ చేశారు.

## యాసంగి పంటకు సాగునీరందేలా చర్యలు తీసుకోండి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా రైతంగానికి యాసంగి పంటకు నీళ్లు అందించాలని అందుకు అవసరమైన నీటిని మిడ్ మానేరు నుంచి రంగనాయక సాగర్‌కి నీటిని పంపుచేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. సిద్దిపేట జిల్లా రైతాంగ ప్రయోజ నాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెలుతున్నట్లు చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాగు భూములకు రంగనాయకసాగర్ ద్వారా సాగునీరు అందజేశామన్నారు. ఈ యేడు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో యాసంగి పంటకు సరిపోయే నీరు రిజర్వాయర్ లో లేక రైతాంగం ఆందోళనకు గురవుతన్నట్లు లేఖలో పేర్కొన్నారు. రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని వెంటనే మిడ్ మానేరు నుంచి 1.50 టిఎంసి నీటిని రంగనాయక సాగర్‌కు వచ్చేవిధంగా పంపింగ్ చేయాలని లేఖ ద్వారా మనవి చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత బస్సు ప్రయాణంతో నష్టపోతున్నాం

### ఆటోడ్రైవర్ల తెలంగాణ వ్యాప్త ఆందోళన

### జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆటో డ్రైవర్ల పాలిట శాపంగా మారింది. ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కారణంగా మహిళలు ఎవరూ గతంలో మాదిరిగా ఆటోలను ఆశ్రయించడం లేదు. దీంతో ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాట పట్టారు.

ఎన్నో ఏళ్లుగా ఆటోలనే నమ్ముకుని జీవిస్తున్న తాము జీవనోపాధి కోల్పోయామనీ, ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ఎక్కువగా ఆటో ఎక్కుతారనీ, ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంతో రోజుకు రూ.200 కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకానికి తాము ఎలాంటి వ్యతిరేకం కాదనీ, ఈ స్కీంతో నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రతీ ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.15 వేలు జీవన భృతి కల్పించాలన్నారు. అలాగే, ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు ఉచిత విద్యా విధానం అమలులోకి తీసుకు రావాలని కోరారు. ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలం నిర్మాణం కోసం అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించారు.

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుంచి రుణాలు తీసుకుని ఆటోలు కొనుగోలు చేశామనీ, ఇప్పుడు ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యంతో నెలవారీ లోన్లు ఎలా చెల్లించాలని ప్రశ్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకానికి తాము వ్యతిరేకం కాదనీ, ఆ పథకం కారణంగా నష్టపోతున్న తమను ఆదుకోవాలని మాత్రమే తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆటో డ్రైవర్లు స్పష్టం చేస్తున్నారు.

## మంథని ప్రజలకు రుణపడి ఉంటా

### కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికి న్యాయం

### టిఎస్ మంత్రి శ్రీధర్‌బాబుకు మంథనిలో ఘనస్వాగతం

**మంథని - ప్రభాతవార్త:** తనపైన తన కుటుంబంపైన నమ్మకంతో తనను 5వసారి ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గం ప్రజలను తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తాను ఎన్నికల సమయంలో ఇఛ్చిన హామిలన్నింటిని నెరవవేర్చే విధంగా పనిచేస్తానని మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా మంథని కి వచ్చిన సందర్భంగా ఆయనకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మంథని నియోజకవవర్గం ప్రారంభం గొల్లపల్లి నుండి మంథని వరకు కాంగ్రెస్ నాయకులు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా మంథని మండలంలోని అక్కెపల్లి నుండి కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్‌బాబును భారీ కాన్వాయి ద్వారా మోటర్‌సైకిళ్లతో ర్యాలీగా మంథనికి తీసుకువచ్చారు. మంథపట్టణంలోని పెట్రోల్‌బంక్ నుండి పట్టణంలోని గాంధీచౌక్ వరకు వేలాది మంది కార్యకర్తలు ఆయనకు భారీ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన అంబేడ్కర్ చౌరస్తాలో కార్యకర్తలు అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు.

మంథని నియోజకవర్గం ప్రజలకు తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని వారు తనపైన తన కుటుంబం పైన చూపిన అభిమానాన్ని మరువలేమన్నారు. తనకు మంథని నియోజకవర్గం ప్రజలకు సేవ చేసుకునే అవకాశం 5వ సారి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో అధికార పార్టీవారు చేసిన విధంగా కాం గ్రెస్ నాయకులు కార్యకర్తలు వ్యవహారించరని ప్రజల అభిమానాన్ని చూరగోనే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ఉంటాడన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి అధికారులు పూర్తిగా సహాకరించాలన్నారు. ఎన్నికల సమయంలో కాం గ్రెస్‌పార్టీ చెప్పిన ఆరుగ్యారెంటీ పథకాల్లో కా ం గ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు పథకాలను



మోటర్‌సైకిళ్లతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

అమలు చేసిందన్నారు. అదేవిధంగా కాం గ్రెస్ పార్టీ చెప్పిన విధంగా అన్ని పథకాలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో గతంలోలాగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో ఇందిరమ్మపాలన ఉంటుందన్నారు. ప్రజలు మెచ్చే విధంగా కాంగ్రెస్ పాలన ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో మంథని నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామిలను అన్నింటిని నెరవేరుస్తామన్నారు. రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గమునకు మంచి రోజులు వస్తాయని అయన అన్నారు. తన ఎన్నికకు సహాకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మండల అద్యక్షుడు అయిలి ప్రసాద్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఎఐఎస్‌ఎఫ్ ఇన్‌ఛార్జీగా అశోక్ స్టాలిన్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఇన్‌చార్జిగా తెలంగాణకు చెందిన నద్దునూరి అశోక్ స్టాలిన్‌ను నియమిస్తూ ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అశోక్‌స్టాలిన్ ప్రస్తుతం ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడుగా కొనసాగు తున్నారు. ఈ నెల 16, 17 తేదిల్లో ముంబైలోని భూపేష్‌గుప్తా భవన్‌లో జరిగిన సంఘం జాతీయ సమితి సమావేశాల్లో రెండు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు స్టాలిన్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఇన్‌ఛార్జీగా నియమించిన జాతీయ కౌన్సిల్‌కు సహకరించిన తెలంగాణ రాష్ట్ర సమితికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా మరిన్ని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించే విధంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర సమితులను పటిష్టంగా తయారు చేయడంతోపాటు దేశంలో ఏఐఎస్ఎఫ్‌ను బలమైన శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అశోక్ స్టాలిన్ నియామకం పట్ల ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ప్రధాని పివిపై హరీశ్‌రావు ప్రేమ ఆశ్చర్యకరం

### కాళేశ్వరం ప్రాజెక్టును టూరిస్ట్ స్పాట్ చేసింది బిఆర్ఎస్సే

### కెఎల్ఐపి అక్రమాలపై విచారణకు సిఎం రేవంత్ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహారావు కాంగ్రెస్ వాది అని అలాంటి వ్యక్తిపై మాజీమంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో ప్రేమ వలకపోసి మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి అన్నారు.

ఆదివారం హైదరాబాద్‌లో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ పివి సిఎంగా, పిఎంగా పనిచేశారని ఆయన ఏ పదవి చేపట్టిన ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. పివి అంతమయాత్ర హైదరాబాద్‌లో చేపట్టాలని కుటుంబ సభ్యులే కోరారని, అన్ని లాంఛనాలతో గౌరవ వందనాలతో చేశారని ఆయన తెలిపారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతల విమర్శలు చేయడం బాధకరమని అన్నారు. ఉద్యమ పార్టీ అని చెప్పుకేన బిఆర్ఎస్ నేతలు ఏపి అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా మౌనంగా వున్నారని జీవన్‌రెడ్డి విమర్శించారు. భద్రచలానికి చెందిన ఏడు మండలాలు కోల్పో యామని, స్వార్థ పూరిత రాజకీయాల కోసం ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ఈ విధంగా మాట్లాడు తున్నారని అన్నారు. సీలేరు పవర్ ప్రాజెక్టు కోల్పోవడానికి కెసిఆర్ నైతిక బాధ్యత వహిం చాలని డిమాండ్ చేశారు. ఎన్టీపిసి ద్వారా నాలుగువేల మెగావాట్లా విద్యుత్ పొందే హక్కు వుందని అన్నారు. 2600 మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయారని ఆరోపించారు. ఐటిఐఆర్ తేవడంలో విఫలమయ్యారు. విభజన చట్టం హక్కు లను సాధించడంలో ఫెయిలయ్యార న్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును టూరిస్ట్ స్పాట్‌గా చేసిందే బిఆర్ఎస్ అని, కాళేశ్వరం అవినీతి బయట పెడుతున్నామన్నారు. కాళేశ్వరం లిఫ్ ఇరిగేషన్ అక్రమాలపై విచారణ జరపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ఒక శుభ పరిణామం అని జీవన్‌రెడ్డి అన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకానికి 19వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్య ర్థులకు లబ్ధి చేకూర్చి ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జననన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సా హకం పథకం కింద లబ్ధి పొందేందుకు ఈ నెల 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఎస్ డిల్లీ రావు తెలిపారు ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి లక్షరూపాయలు, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.50 వేల నగదు ప్రోత్సాహకం అందించనున్నట్లు వివరించారు. 2023లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్థులకు లక్షరూపాయల నగదు ప్రోత్సాహకం అందించేందుకు పోర్టల్‌లో ఉన్న వెబ్ లింక్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక నిఘా : పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### ఆకస్మిక తనిఖీలు:భక్తులతో ముఖాముఖి



రశీదులను పరిశీలిస్తున్న ఇఓ కెయస్.రామారావు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయ ఇఓగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ఇఓ కె.యస్.రామారావుకు అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఆదివారం ఇఓ రామారావు సంస్క రణల కొరడా ఝుళిపించారు.ముఖ్యంగా ఆలయానికి విఐపిలు ఎవరు వస్తున్నారు? పారిశుద్ధ్యం పరిస్థితి ఏమిటి? ట్రాఫిక్ నియంత్రణ పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై దృష్టి సారించారు.అంతేకాక ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా భక్తులతో ముఖాముఖిగా ఆలయంలోని పరిస్థితిని సూచ నలేమిటి? అనే అంశాలను చర్చిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల దళారుల దందా పెచ్చుపెరిగిపోయి వ్యవస్థను సవాలుగా మారింది. దాంతో ఆదివారం కంచుగడప వద్ద ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసారు.గతంలో ఈ రిజిస్టర్ పిఆర్ఓ కార్యాలయం, అద్దాల మండపం వద్ద ఏర్పాటు చేసి ఎవరెవరు? వస్తున్నారన్న విషయాన్ని నమోదు చేసే వారు.కానీ సిబ్బంది దళారుల ధాటికి తట్టుకోలేక నమోదు చేయటం మానుకున్నారు. ఆదివారం ఇఓ రామారావు కంచుగడప వద్ద ఏర్పాటు చేసి ఎవరు విఐపిలు ఎవరు టిక్కెట్లు కొంటున్నారు? ఎవరు ఫ్రీగా దళారులు తీసుకెళుతున్నారన్నది గుర్తిస్తున్నారు. అయితే దళారులకు ఆలయంలోని సిబ్బందికి కూడా వాటాలు లేకపోలేదు.దళారులను కట్టడి చేస్తే లోపల పని చేసే సిబ్బంది,అర్చకుల ఆదాయాలకు కూడా గండి పడుతుంది. మరి ఇఓ నిర్ణయం ఎలా అమలు జరుగుతుందో వేచి చూడాలి.




వ్యక్తిగత చాంఫియన్ సూర్యచరిష్మకు పతకాన్ని అందిస్తున్న దృశ్యం

## అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నీ అగ్రస్థానంలో సూర్యచరిష్మ

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాత వార్త :**విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు ముగింపోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ నెల 12న ప్రారంభమైన టోర్నమెంటులో 25 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 325 మంది క్రీడాకారులు పాల్గొనగా వివిధ విభాగాల్లో విజేతలకు జిల్లా జాయింట్ కలెక్టర్ డా పి సంపత్ కుమార్, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ పి అంకమ్మ చౌదరి, ఏపి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి భానుమూర్తిరాజు, టోర్నమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ వి రవికాంత, పీబీ సిద్దర్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ వెంకటేశ్వర్లు, టోర్నమెంటు నేషనల్ అబ్జర్వర్ రాజురాణా తదితరులు పతకాలను ప్రదానం చేశారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. సిద్ధార్థ మహిళా కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న టి సూర్య చరిష్మ బాలికల వ్యక్తిగత విభాగంలో తొలిస్థానంలో నిలిచారు.క్రీడోత్సవ ముగింపు కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా ఎస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ విజయవాడ జాతియస్థాయిఅండర్-19 బ్యాడ్మింటన్ టోర్న మెంటుకు ఆతిధ్యమివ్వడం, టోర్నీ విజయవంతం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ పి అంకమ్మ చౌదరి మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగున్న అత్యుత్తమ ప్రతిభను వెలికితీసేందుకు వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీలు దోహదం చేస్తాయన్నారు.ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి భానుమూర్తిరాజు మాట్లాడుతూ టోర్నీని విజయవంతం చేయడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుతెలియజేస్తున్నట్లు తెలిపారు. టోర్నమెంటు కన్వీనర్ సి.శివ సత్యనారాయణరెడ్డి, ఏపీ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శికేవీ రాధాకృష్ణ తదితరులు టోర్నీ విజయవంతానికి కృషిచేశారన్నారు. విజయవాడలో అండర్-19 బ్యాడ్మిం టన్ టోర్నీ విజయవంతం కాగా త్వరలో కాకినాడలోఅండర్-19 టెన్నిస్ టోర్నమెంటు, రాజం పేటలో అండర్-14 బాలికల కబడ్డీ టోర్నీలు జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిఫరీ ఎస్.జిలానీ బాషీ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర ఎంపిటిసిల సంఘం ప్రతినిధులు

## నిధులు, విధులు అధికారం లేక ఇక్కట్లు

### మా సమస్యలు చెప్పుకునేందుకు సమయం ఇవ్వండి

### టిఎస్ మంత్రి సీతక్కకు రాష్ట్ర ఎంపిటిసి సంఘం వినతి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** అనేక సంవత్సరాలుగా నిధులు, విధులు, అధికారాలు లేక గ్రామాల్లో సమస్యలను ఎదుర్కొంటు న్నామని, తమ సమస్యలను చెప్పుకునేందుకు సమయమివ్వాలని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం కోరింది. ఆదివారం రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ నేతృత్వంలో ప్రతినిధి బృందం మంత్రిని కలిసి అభినందించింది. కుమార్‌గౌడ్ మాట్లా డుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీలకు ఎలాంటి నిధులు లేక గ్రామాల్లో తెలెత్తుకోలేని పరిస్థితి నెలకొంద న్నారు. అలాగే గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీటు కేటాయింపు, స్కూళ్లలో జెండా ఎగురవేసి అవకాశం ఎంపీటీసీలు కేటాయిం చాలన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ తప్పకుండా సభ్యులతో చర్చిస్తానని, సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్, ఉపాధ్యక్షుడు మాణిక్యరెడ్డి, కార్యవర్గసభ్యులు గడ్డ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎంతో చర్చించి న్యాయం జరిగేలా చూడండి

### టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్‌కు రివర్షన్ ఇంజినీర్లు వినతి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త :** టిఎస్ ట్రాన్స్‌కో, జెన్‌కోలో వెనక్కి తీసుకున్న ఇంజనీర్ల ప్రమోషన్లను పునరుద్దరించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి తమకు నా ్యయం జరిగేలా చూడాలని రాష్ట్ర విద్యుత్ శాఖ రివర్షన్ ఇంజనీర్ల జేఏసీ టిజెఎస్ అధ్యక్షులు కోదండరాంను కోరింది.ఈ మేరకు ఆదివారం కోదండరాం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అంద జేసింది.ఈ సందర్భంగా ఇంజనీర్లు తమ గోడును వినిపిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక,కొన్నాళ్లకు సంస్థలోని 166 మంది ఇంజనీర్లకు సిఇ,ఎస్ఈ,డిఈ,ఎడిఈలుగా పదోన్నతి కల్పించారన్నారు.6 నుంచి 8 నెలలు పాటు ఆ పదవుల్లో పని చేశాక ఇచ్చిన పదోన్నతులను వెనక్కి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ ఆంధోళనను గుర్తించిన గత సిఎండి ప్రభాకర్‌రావు గత సెప్టెంబరు నెల 30వ తేదీన తిరిగి ప్రమోషన్ ఇస్తామని అక్టోబరు 6వ తేదీ వరకు అమలు చేస్తామని ఒప్పుకోవటం జరిగిందన్నారు.అయితే ఇదే సమయంలో ఎలక్షన్ కోడ్ రావటంతో తమ పరిస్థితి మొదటికి వచి ్చందన్నారు. కావున తమ ఆవేదనను గుర్తించి తమకు తగిన నా ్యయం జరిగేలా చూడాలన్నారు.




# తొలివన్డేలో చెలరేగిన టీమిండియా

## 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలుపు



**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా బోణీ కొట్టింది. అసాధారణ బౌలింగ్‌కు మంచి బ్యాటింగ్ తోడుకావడంతో ఘనవిజయం సాధించింది. ఆదివారం జరిగిన తొలి వన్డేలో సమిష్టిగా రాణించిన భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 116 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ 37 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీస్తే ఆవేశ్‌ఖాన్ 27 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. సఫారీ బానయటర్లలో ఆండిలే పెహ్లుక్వాయో49 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 33, టోనీ డిజోర్జీ 22 బంతుల్లో రెండుఫోర్లు, రెండు సిక్స్‌లతో 28 పరుగులుచేసి టాప్ స్కోరర్లుగా నిలిచారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 16.4 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసి 200 బంతులు మిగిలి ఉండగానే గెలిచింది.రుతురాజ్‌గైక్వాడ్ ఐదు పరుగులతో విఫలంఅయినా అరంగేట్రప్లేయర్ సాయి సుదర్శన్ 43 బంతుల్లో 9 ఫోర్లతో 55 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ 45 బంతుల్లో ఆరుఫోర్లు, సిక్స్‌తో 52 పరుగులతో ఇద్దరూ అర్ధసెంచరీలుచేసారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్, ఆండిలో పెహ్లుక్వాయో తలో వికెట్‌తీసారు. ఐదు వికెట్లతో విజయంలో కీలకంగా నిలిచిన అర్ష్‌దీప్ సింగ్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలోనిలిచింది. ఇరుజట్లమధ్య రెండో వండే మంగళవారం జరుగుతుంది. స్వల్పలక్ష్యఛేదనకు దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ఐదు పరుగులతోముల్డర్ వికెట్లముందు బోల్తాకొట్టించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్,మ రో ఓపెనర్ సాయిసుదర్శన్‌తోకలిసి అప్రమత్తంగా ఆడాడు. భారత్ పవర్‌ప్లేలో వికెట్ నష్టానికి 61 పరుగులుచేసింది. ఇదేజోరును కొనసాగించిన ఈ ఇద్దరుజోడీ వేగంగాపరుగులు అందుకుంది. సాయిసుదర్శన్ 41 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేస్తే అయ్యర్ 44 బంతుల్లోఅర్ధసెంచరీచేసాడు. విజయానికి ఆరుపరుగుల దూరంలో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో శ్రేయస్ అయ్యర్ క్యాచౌట్ కాగా తిలక్‌వర్మ ఒకే ఒక్క పరుగుచేసి సాయిసుదర్శన్ విజయలాంఛనం పూరినతచేసాడు.



# నిన్న షమీ, నేడు ఇషాన్ టెస్టుసిరీస్‌కు దూరం!

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌ప్రారంభానికి ముందు భారత్ మరో కీలక ఆటగాడు దూరం అవుతున్నాడు. ఇషాన్‌కిషన్ కూడా రెండు టెస్టుల సిరీస్‌కు అందుబాటులో ఉండలేనని బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో ఆతడికివిశ్రాంతినిచ్చిన మేనేజ్‌మెంట్ తెలుగు కుర్రాడుకెఎస్‌భరత్‌కు ఛాన్స్ ఇచ్చింది. ఇషాన్‌స్థానంలో భరత్‌ను ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ముందురోజే షమీ ఫిట్‌నెస్ నిరూపించుకోలేకపోవడంతో టెస్టు సిరీస్‌కు దూరం అయ్యాడు. ఇషాన్‌కిషన్ దూరం కావడానికి కారణాలను బిసిసిఐ వెల్లడించలేదు. వ్యక్తిగత కారణాలవల్ల దూరం అవుతున్నట్లుమాత్రమే వివరణ ఇచ్చింది. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కోసం ఎంపికచేసిన టీమ్‌నుంచి విడుదలచేయాలని టీమిండియా యువ ఆటగాడు ఇషాన్‌కిషన్ బిసిసిఐకి రిక్వెస్టు పెట్టాడు. వ్యక్తిగత కారణాలతోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. దీనితో ఇషాన్‌ను టెస్టు టీమ్‌నుంచి తప్పించింది. ఆతడిస్థానంలో కెఎస్‌భరత్‌ఉ ఎంపికచేసాం. భరత్ త్వరలోనే జట్టుతో చేరతాడని బిసిసిఐ ప్రకటన జారీచేసింది. డిసెంబరు 26 నుంచి 30 వరకూ జనవరి మూడునుంచి ఏడో తేదీవరకూ టెస్టుమ్యాచ్‌లుంటాయి. ఇక టెస్టు సిరీస్‌కు రోహిత్‌శర్మ కెప్టెన్సీలో శుభ్‌మన్‌గిల్,యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, సిరాజ్,ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణ, కెఎ స్‌భరత్‌లు ఉంటారు.

# పెర్త్ తొలిటెస్టులో కుప్పకూలిన పాకిస్థాన్

## 360 పరుగుల తేడాతో ఆసీస్ విక్టరీ



**పెర్త్:** పాకిస్థాన్‌తోజరిగిన తొలిటెస్టు లో ఆస్ట్రేలియా 360 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే ఆధిక్యంతో నిలిచింది. ఆసీస్ గడ్డమీద పాకిస్థాన్‌కు ఇది వరుసగా 15వ టెస్టు ఓటమి కావడం గమనార్హం. పాక్‌చివరిసారిగా 1995లో సిడ్నీ వేదికగా జరిగిన టెస్టులో ఆసీస్‌ను ఓడించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 487 పరుగులకు ఆలౌట్ అయింది. కెరీర్‌లో చివరి టెస్టు సిరీస్ ఆడుతున్న డేవిడ్ వార్నర్ 164 పరుగులు భారీ శతకంచేయగా మిచెల్‌మార్ష్ 107 బంతుల్లో 90 పరుగులు, ఖవాజా 41, హెడ్ 40 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. టాప్ బానయటర్లు షఫీక్ 42, ఇమామ్ ఉల్ హక్ 62, మసూద్ 30 పరుగులతోరాణించారు. ఒకదశలో 133/3తో పర్వాలేదనిపించేలా కనిపించిన పాకిస్థాన్‌జట్టు తర్వాత వరుసగా వికెట్లు నష్టపోయింది. మాజీ కెప్టెన్ బాబర్ 54 బంతుల్లో 21 పరుగులుమాత్రమే చేసాడు. ఆఘా సల్మాన్ 76 బంతుల్లో 28 పరుగులుచేసి అజేయంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 216 పరుగులు ఆధిక్యం సంపాదించిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 233/5 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఖవాజా 90 పరుగులుచేయగా వార్నర్ డకౌట్ అయ్యాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కొద్దిలో సెంచరీ మిస్‌చేసిన మిచెల్‌మార్ష్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 68 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

450 పరుగులలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి వచ్చిన పాక్ 89 పరుగులకే కుప్పకూలింది. సౌద్‌షకీల్ చేసిన 24 పరుగులే ఆజట్టుకు అత్యధిక స్కోరు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్‌లు తలో మూడు వికెట్లు తీస్తే స్పిన్నర్ నాథన్‌లియాన్ రెండు వికెట్లు తీసాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఒక వికెట్ పడగొట్టాడు. మిచెల్‌మార్ష్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది. తొలి ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసారు. దీనితో నాలుగోరోజే మ్యాచ్‌ముగిసింది. ఈ టెస్టులో ఐదు వికెట్లు తీసిన నాథన్ లియాన్ టెస్టుల్లో 500 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన రెండో ఆఫ్‌స్పిన్నర్, ఓవరాల్‌గా ఎనిమిదవ బౌలర్ లియాన్‌కావడం విశేషం. మెల్‌బోర్న్ వేదికగా ఈనెల 26న పాక్ ఆసీస్ మధ్య బాక్సింగ్‌డే టెస్టు ప్రారంభం అవుతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.